*Issued on 11-9-'59*

Volume. IV

No. 1

9th March, 1959.
(Monday)

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

| | Pages |
|---|---|
| Business of the House .. | 1 |
| Budget for 1959-60—Voting of Demands for Grants | |
| Demand No. XXV—Other Miscellaneous Departments—Rs. 1,29,94,500 —Passed ... | 1—11 |
| Demand No. XXXV—Local Administration —Rs. 69,93,600 —Discussion not concluded ... | 11—83 |

NOTE: * at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

---

*Fortieth day of the Eighth session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Monday, the 9th March, 1958*

The House met at Half Past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

## QUESTIONS AND ANSWERS

(SEE PART I)

### BUSINESS OF THE HOUSE

*Mr. Speaker :* Sri D. Gopala Rao of the erstwhile Nationalist Party has now become a member of the Congress Legislature Party.

శ్రీగోపాలరావుగారినుండి నాకు యిది మొన్ననే వచ్చింది. దీనికి తమరు అంగీకరిస్తున్నారా ?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. సంజీవరెడ్డి) : అంగీకరిస్తున్నాము.

### BUDGET FOR 1959-60-VOTING OF DEMANDS FOR GRANTS

*DEMAND No. XX V—Other Miscellaneous Depart ments - Rs. 1,29,94,500*

స్థానికపరిపాలన కార్మికశాఖల మంత్రి (శ్రీ డి. సంజీవయ్య) : అధ్యక్షా, కార్మికశాఖ, యితర చిన్న చిన్న శాఖ లన్నింటికి సంబంధించిన డిమాండు పైని చర్చలో పదముగ్గురు గౌరవసభ్యులు పాల్గొన్నారు. వారనేక ఉపయోగ కరమైన సూచనలు చేశారు. ఈనాడు కార్మిక చట్టాలను సరిగా అమలుపరచుట లేదని, ఫ్యాక్టరీలో పనిచేసేవారికి సౌకర్యములు (ఫ్యాక్టరీఆక్టులో పేర్కొన బడినవి) కలుగజేయబడడం లేదని, ఫ్యాక్టరీలను తనిఖీ చేసే ఉద్యోగులు

తక్కువగా ఉండుటచే సరిపోయినన్ని తనిఖీలు చేయలేదని, అందువలన ప్రమాదాలు ఎక్కువ అయినవని చాలమంది గౌరవసభ్యులు చెప్పినారు. కాని చర్చ అయిన తరువాత నేను తెప్పించిన ఇన్‌ఫర్‌మేషన్‌ను బట్టి చూస్తే 1957 కంటె 1958 లో ఇన్‌స్పెక్షన్సు ఎక్కువ జరిగినట్లు ప్రమాదములు తక్కువ అయినట్లు తెలుస్తుంది.

దీనినిబట్టి factory లలో పనిచేసే chief inspectors గాని, regional inspectors గాని— inspectors గాని మూడుచోట్ల inspectors లేకపోయినా కూడ additional charge లో ఉండే ఇన్‌స్పెక్టరులుగాని చాలా జాగ్రత్తతో శ్రద్ధతో పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది. Factories లో accidents తగ్గినాయి. inspections పెరిగినాయి. Prosecutions కూడ ఎక్కువగా జరిగాయి. ఎవరైనా, ఎక్కడైనా ఫ్యాక్టరీచట్టాన్ని ఉల్లంఘించి, వ్యతిరేకంగా ప్రవర్తించి నట్లయితే, అటువంటివారిమీద కేసులుపెట్టడంలోకూడ అతిజాగ్రతతో వ్యవహరించారని మనవిచేస్తున్నాను.

ఇక, Shops and Establishments Act సరిగా అమలు జరగడంలేదని allegations తెచ్చారు. దీనికి సంబంధించికూడ నాదగ్గర వివరాలు ఉన్నాయి. 1957 వ సంవత్సరములో 3,48,001 inspections జరిగాయి. 1616 prosecutions చేశారు. 1958 సంవత్సరంలో 4,01,581 inspections జరిగాయి, 1837 prosecutions చేశారు దీనినిబట్టి ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటువారు, Assisstant Inspectors మున్నగు వారంతాకూడ Shops and Establishments Act ను చాలా సక్రమంగా అమలుచేస్తున్నారని బోధపడుతున్నదని తమ కందరకూ మనవి చేస్తున్నాను.

ఇక, కార్మికుల సంపాదన గురించి చెప్పారు. ఇతర రాష్ట్రాలకంటె మన రాష్ట్రంలో కార్మికులకు తక్కువ వేతనాలున్నాయన్నారు. ఈమాట వాస్తవమే. అయితే, తక్కువ ఉండడానికి కారణ మేమిటనేది తెలుసుకోకుండా 'తక్కువగా ఉన్నది కాబట్టి హెచ్చుచేయాలి' అనే సూచనలు చేసినంతమాత్రాన లాభంలేదు. మన ఆంధ్రదేశంలో వ్యవసాయం ప్రధానవృత్తిగా ఉన్నది. పరిశ్రమల విషయంలో మనం ఇంకా అంతముందుకు పోలేదు. బొంబాయి మున్నగు ఇతర రాష్ట్రాలలో పెద్ద ఫ్యాక్టరీలున్నాయి; అవి చాల అభివృద్ధి చెందినవికావడంవల్ల ఎక్కువ లాభాలుకూడ వస్తున్నాయి. మన రాష్ట్రంలోని పరిశ్రమల ఆర్థిక స్థోమత ఎంత, ఎంత ఆదాయం వస్తున్నది; కార్మికులకు ఎంతెంత జీతాలివ్వగలరు అనే విషయాలను పరిశీలించవలసి యున్నది. Paying capacity ని దృష్టిలో పెట్టుకోకుండా జీతాలు హెచ్చించడమనే పద్ధతి పెట్టుకుంటే ఇక ఆ పరిశ్రమల యజమానులు పరిశ్రమ

లను మూసి బైటకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పట్టణంలోనే జరిగిన ఒక సంగతిని గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను. తాజ్‌గ్లాస్ ఫ్యాక్టరీలో 7,800 మంది కార్మికులు పనిచేస్తుండేవారు. ఆ ఫ్యాక్టరీవారికి ఎక్కువ లాభాలు రాలేదు. కార్మికులు, ఎక్కువ జీతాలు, అలవెన్సులు కావాలని ఆందోళన చేయడంవల్లనే వారు ఆ ఫ్యాక్టరీని మూసి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందనుకుంటాను.

74 వ రూలు క్రిందను, adjournment motion గానూ నిన్ననూ, మొన్ననూ కూడ D. B. R. mills కు సంబంధించిన వ్యవహారం వచ్చింది. కాని, వారు ఆ ఫ్యాక్టరీని నడిపించేస్థితిలో లేరు. "హనుమంతరావు కమిటీ సిఫార్సులను ప్రభుత్వం అమలు చేస్తున్నది, ప్రయివేటు మేనేజమెంట్సు అమలు చేయడంలేదు" అని చాలమంది చెప్పారు. Private managements లో కూడ హనుమంతరావు కమిటీసిఫార్సులను అమలుచేయడానికి అంగీకరించమని వారిని కోరినసందర్భంలో "మేము వాటిని అంగీకరించినట్లయితే factories ను మూసి వేయవలసి వస్తుంది; ఆ తరువాత ఏర్పడే నిరుద్యోగసమస్య చాల తీవ్రంగా ఉంటుంది; అందువల్ల సాధ్యమైనంతవరకు అమలు చేస్తాము" అని వారు చెప్పారు. Paying capacity ని బట్టి ఆ సిఫార్సులను అమలుచేయడానికి ప్రయత్నం చేయాలి. ఆ కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఒప్పుకొని, అమలుచేయమని చెప్పినప్పటికికూడ ప్రయివేటు మేనేజిమెంటువారు అమలుచేయడంలేదు అని కార్మిక సంఘాలవారు Industrial Disputes Act క్రింద raise చేసినట్లయితే conciliation జరుగుతుంది. ఆ conciliation లో ఒప్పుకొని, అమలుచేసినట్లయితే బాగానే ఉంటుంది. లేకపోతే, Industrial Court కు పంపించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరమూ లేదని మనవిచేస్తున్నాను.

ఇక Minimum Wages గురించి చాలమంది సభ్యులు చాల విషయాలు చెప్పారు. Rice, Oil మొదలయిన ఫ్యాక్టరీలకు సంబంధించినంతవరకు అందులో పనిచేసే కార్మికులకు 1950—51 సంవత్సరంలోనే mimimum wages ఏర్పాటు చేశారు. అప్పటికంటె ఇప్పుడు అన్నివస్తువుల ధరలు పెరిగినాయి. ఆహారధాన్యాలు, ఇతర పదార్థాల ధరలు హెచ్చుకావడంవల్ల mimimum wages ను revise చేయవలసిన అవసరం ఉన్నది. Revise చేసే నిమిత్తం కమిటీలనుకూడ ఏర్పాటు చేశాము. ఈ కమిటీలలో అన్ని పార్టీలకు A. P. T. U. C; I. N. T. U. C. కి; మజ్దూర్ సంఘానికి కూడ representation ఇవ్వడంలేదు. Representation ఇవ్వవలసిన అగత్యంఉన్నదని చెప్పారు. చిన్నచిన్న కమిటీలను వేసినప్పుడు,అందరకీ representation ఇవ్వడం కష్టసాధ్య

మైన విషయం. అంతేకాకుండా, State Minimum Wages Advisory Board ఉన్నది; చిన్నచిన్న కమిటీలను ఏర్పాటుచేశాము. ఆకమిటీ సిఫార్సులు State Minmum Wages Advisory Board ముందుకు వస్తాయి; అందులో అన్ని పార్టీలవారికీ ప్రాతినిధ్యం ఉన్నదని నేను ఒకప్రశ్నకు సమాధానంగా చెప్పాను. వారి సలహాలనుబట్టి ప్రభుత్వంవారు wages నిర్ణయిస్తారని స్పష్టంచేశాను. ఏదో కొంతమందికి representationలేకపోయినంత మాత్రంచేత కార్మికులకుఅన్యాయం జరుగుతుందనే విషయం నిజంకాదు. కార్మికులకు న్యాయం కలుగజేయాలనే ఉద్దేశంతోనే minimum wages నిర్ణయిస్తున్నాము. Shops and establishments లో పనిచేసే కార్మికులకు, గుమస్తాలకుకూడ minimum wages వర్తింప చేయాలని కొందరు సభ్యులు అన్నారు. ఆ విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ విషయాన్ని Advisory Board ముందు కూడ పెడుతున్నాము. అందరిసలహాలు తీసుకొని నిర్ణయిస్తాము. Hotel workers కు, మిగతా పరిశ్రమలలో పనిచేసేవారికి కూడా minimum wages నిర్ణయించాలన్నారు. Minimum Wages Act 12, 13 పరిశ్రమలకు మాత్రమే పరిమితమై ఉన్నది. Minimum Wages Act లో amendment తెచ్చి, ఇంకొకటి రెండు పరిశ్రమలను అందులో చేర్చగలిగినట్లయితే, అప్పుడు ఆ నూతనంగా చేర్చబడిన పరిశ్రమలలో పనిచేసే కార్మికులకుకూడ యీ Minimum Wages Act ను వర్తింపచేయడానికి వీలుంటుంది. మళ్లా ఒకకమిటీనివేసి, వారిసలహాలు తీసుకొని ఎంత minimum wage ఉండాలో నిర్ణయం చేసుకోడానికి వీలుంటుంది. అటువంటి ప్రయత్నంకూడ చేస్తున్నాము. Hotel workers కు, వడ్రంగం మున్నగు పరిశ్రమలలో పనిచేసేవారికి Minimum Wages Act వర్తింపచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కాబట్టి త్వరలోనే ఇటువంటిసౌకర్యం కలుగుతుందని అనుకొంటున్నాను. అన్నింటికంటె ప్రధానమైన agricultural minimum wages గురించి చెప్పారు. దీనినిగురించి గతసంవత్సరం హామీ ఇచ్చిఉన్నారు. దీని ప్రకారం ఒకకమిటీని ఏర్పాటుచేయడం తటస్థించింది. ఆకమిటీవారు ప్రశ్నావళిని అందరకూ పంపించినారు. కార్మికసంఘాలు, మిగతాపెద్దలు అందరూ కూడ సమాధానాలు పంపించిన తరువాత ప్రభుత్వం తప్పకుండా నిర్ణయం తీసుకుంటుంది. ఇది ప్రభుత్వంయొక్క ఖచ్చితమైన అభిప్రాయమని చెబుతున్నాను. 1959 డిసెంబరునెలలోగానే యీనిర్ణయం జరుగుతుంది. ఇది రాష్ట్రవ్యాప్తంగా అమలు జరిపించడానికి నిర్ణయించబడింది. అంతేకాకుండా కేంద్రప్రభుత్వం లోనివారు "1948 వ సంవత్సరంలో pass అయిన చట్టాన్ని ప్రతి సంవత్సరంకూడ ఇదిగో చేస్తాము, అదిగో చేస్తామని; రెండుసంవత్సరాలు, ఒకసంవత్సరం పొడిగిస్తూ వస్తున్నాము; ఇక యిదిమాత్రం కడపటసారి;

కాబట్టి 1959 డిసెంబరు 31 లోగా తప్పకుండా, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అమలు చేయాలి," అని చెప్పారు. కాబట్టి యిది తప్పకుండా అమలు జరుగుతుందని తమకు నేను మనవిచేస్తున్నాను.

గౌరవసభ్యులు ఇంకా అనేక విషయాలు చెప్పారు. కార్మికులకు సమ పాయాలు, కావలసిన సౌకర్యాలు చేశారా అని ప్రశ్నించారు. ఈనాడు అనేకచోట్ల Labour Welfare Centres ప్రారంభించాము. వరంగల్, బెజవాడ, నిజామాబాద్, హైదరాబాద్- ఇంకా అనేకచోట్లలో ఈ సెంటర్స్ ఉన్నాయి. నేను ఈమధ్య వరంగల్ లోని Labour Welfare Centre కు వెళ్ళి చూచాను. అక్కడ ఆడవాళ్ళు కుట్టుపని నేర్చుకోడానికీ, చదువు సంధ్యలు నేర్చుకోడానికీ, చిన్న పిల్లలు ఆటలు పోటీలు నేర్చుకోటానికి అవకాశా లున్నాయి. కార్మికులకు వికాస, విజ్ఞాన, వినోదాలను చేకూర్చడానికి యీ labour welfare centres లో కార్యక్రమం బాగా సాగుతోంది. అంతేకాదు. labourers కు ప్రత్యేకంగా లైబ్రరీలు ఏర్పాటు చేస్తున్నాము. ఇప్పటికప్పుడే పది లైబ్రరీలను ఏర్పాటుచేశాము. 1959-60 సంవత్సరంలో మరొక 15 లైబ్రరీలను ఏర్పాటుచేసి వారికి ఎక్కువ విజ్ఞానాన్ని కల్పించాలని ఉన్నది. ఈనాడు కార్మికులలో చాలామందికి విద్య లేదు. వారు విద్యా విహీనులు కావడంవల్ల మనం చేసే చట్టాలవల్ల వారికి వచ్చే లాభాలను తెలుసుకో లేకుండా వున్నారు. అందువల్లనే కార్మికులకుసంబంధించి 'workers' education' అని ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాదులోనే ఒక సెంటరు పెడుతున్నారు. అది త్వరలోనే ప్రారంభం అవుతుంది. దాదాపు 40,50 మందిని ఒక batch గా తీసుకొని అందులో సరైన శిక్షణ ఇస్తారు. కార్మిక చట్టాలు అంటే ఏమిటి? కార్మిక శాసనాలు రావడానికి కారణాలు ఏమిటి? వాటివల్ల కార్మికులకు ఎటువంటి లాభాలు కలుగుతున్నాయి. వారికి ఎటువంటి హక్కులు కలుగజేయబడుతున్నాయి, వారి బాధ్యతలు ఎట్టివి. అనే విషయాలు తెలియపరచవలసిన అగత్యం ఉన్నది. ఈనాడు యావద్భారతదేశంలో కూడ కార్మిక సంఘాలకు నాయకు లుగా ఉండే వారిలో నూటికి 99 పాళ్ళు కార్మికులు కానేకారు. బయటివారు మాత్రమే కార్మిక సంఘాలకు నాయకులుగా, అధ్యక్షులుగా, కార్యదర్శు లుగా ఉండి పనిచేస్తున్నారు. అది అంత మంచిదికాదు. ఈ విషయం ఒక సభ్యులు చెప్పారు. ఇది నిజంగా మంచిదికాదని మాకు కూడా తెలుసు. కార్మిక సంఘాలకు నాయకుడుగా ఆ పదవి నలంకరించి కార్యక్రమాన్ని నడిపించే వ్యక్తికి రాజకీయంగా కొంత జోక్యం ఉన్నట్లయితే, తన పార్టీ

యొక్క సిద్ధాంతాలను కార్మికులపైన రుద్దడానికి ప్రయత్నం చేస్తారు. అది మంచిదికాదని మేము కూడ అనుకొంటున్నాము.

ఇటీవలనే I. L. O. నుంచి ఒక expert వస్తే ఆయనతో యీ సమస్యపై మాట్లాడినాము. అతను చెప్పినది చూస్తే నిన్నమొన్నటిదాకా, ఇంగ్లండు దేశములో outsiders యీ కార్మికసంఘాలకు నాయకులుగా వుంటూవచ్చారట. కాని యిప్పుడీపద్ధతి లేదని ఆయన తెలియజేశారు. నేటికి సుమారు 60 లేక 70 సంవత్సరములనుంచి outsiders యీ కార్మిక సంఘాలకు నాయకులుగా వుంటూవుండేవారనీ, కాని నేడు కార్మికులుగా వున్నవారు మాత్రమే office bearers గా వుండడానికి వీలుఅయ్యే పరిస్థితిని కల్పించుకున్నట్లు కూడ వారు చెప్పారు. కాని మన దేశములో యిప్పుడిప్పుడే యీ కార్మికసంఘాలు అధికముగా ఏర్పడుతున్నాయి. మన దేశములో కూడ outsiders office bearers గా వుండకూడదని వాదిస్తే అది ఆచరణసాధ్యము కాదు. కాని నేను వారికి ఒక్కటే విజ్ఞప్తి చేయదలచుకున్నాను. కార్మికులు కానటువంటివారు ఎక్కడయినా కార్మిక ఉద్యమాలకు సంఘాలకు నాయకులుగా వుంటే, వారు ఆ కార్మికులను సరియైనమార్గములో నడిపించాల్సివుంటుంది. అలాగకాకుండా కార్మికులను స్వప్రయోజనాలకొరకు, రాజకీయ ప్రయోజనాలకొరకు, పెడదారిని పట్టించితే అది ఏమాత్రము కూడ శ్రేయస్సుకాదని మనవిచేస్తున్నాను. మరికొంతమంది సభ్యులు మాట్లాడుతూ, అఖిలభారత స్థాయిలో నైనిటాల్ ఢిల్లీలలో జరిగిన కార్మికశాఖా మంత్రుల సమావేశములకు మంత్రులు హాజరై అక్కడ వారు రూపొందించిన తీర్మానాలను ఆమోదించి, తిరిగి స్వరాష్ట్రమునకు వచ్చిన తరువాత ఆ తీర్మానాలను విస్మరిస్తున్నామని విమర్శించారు వారికి నేను ఒకటే సమాధానము చెప్పదలచుకున్నాను. ఆ సమావేశాలలో ముఖ్యముగా 'Code of conduct and code of discıplaine' గురించి తీర్మానాలు చేసివున్నారు. ఈ code of discıplaine ను గూర్చి చేసిన తీర్మానాలను ఏ విధముగా యీ ప్రభుత్వం అమలుపరుచుటకు ప్రయత్నిస్తున్నదో ఒక చిన్న ఉదాహరణ చెప్పితే అధ్యక్షులవారికి గౌరవ శాసనసభ్యులకు తెలియగలదు. ఒక factory లోని Engineer ను ఒక నాడు సాయంత్రము 7 గంటలనుంచి 10½ గంటలదాకా అంటే 3½ గంటలసేపు బయటకు పోనివ్వకుండా కార్మికులంతా ఆయనను చుట్టుముట్టినారు. ఇది ఏ విధమైన code of discipline క్రిందకు వస్తుందో నాకర్థముకావడములేదు. ఇటువంటి సందర్భాలలో యజమానులు ఆ కార్మికులలో ఒకరిద్దరు ముఖ్యులను అఖిలభారతస్థాయిలో జరిగిన కార్మిక సమావేశ తీర్మానానికి అనుగుణముగా శిక్షిస్తే ప్రభుత్వము ఆ యజమానులచర్యను ఆమోదిస్తే, ప్రభుత్వము యజమానులపక్షము వహిస్తున్నదని,

కార్మికులకు ద్రోహము చేయబూనుకున్నదని విమర్శలుచేసేవారే అఖిలభారత కార్మికసమావేశములలోరూపొందించినతీర్మానాలనువిస్మరిస్తున్నట్లుగా కనుబడు తున్నది. విమర్శలు చేసేవారు, అన్నివిషయాలను సంగ్రహముగా తెలుసుకొని విమర్శలుచేస్తే మంచిదని నేను అనుకుంటున్నాను. కార్మికులక్షేమము కోసము మేము అనేకరకాల అభివృద్ధికరమైన పనులు చేస్తున్నాము. కొన్ని కార్మిక సంఘాలను register చేయడానికి నిరాకరిస్తున్నారనే ఆరోపణలు చేశారు. నాదగ్గర వున్న లెక్కలను పరిశీలిస్తే గత సంవత్సరంకంటె యీ సంవత్సరము ఎక్కువ సంఘాలు register చేయబడినట్లు తెలుస్తుంది 1957-58 వ సంవత్సరములో 133 సంఘాలు registration కోసము అర్జీలు పెట్టుకుంటె 73 సంఘాలు register చేయబడినాయి. కాని 1958-59 వ సంవత్సరములో 132 సంఘాలు registration కొరకు దరఖాస్తుల పెట్టు కుంటె 110 సంఘాలను register చేసినాము. ఇంత liberal గా register చేస్తుండగా, ప్రభుత్వము register చేయక చాలా యిబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపణలు చేయడము న్యాయము కాదేమోననుకుంటున్నాను అంతే కాకుండా మనరాష్ట్రములో కార్మికరంగము చాలా ప్రశాంతముగా వుంది. Strikes చాలా తక్కువగా జరిగినాయి. అంతేకాకుండా untoward happenings ఏమి లేవు. లాఠీచార్జిలుగాని, మిగతా రాష్ట్రములలోవలె కాల్పులుగాని మనరాష్ట్రములో జరుగలేదు. 1957 లో strikes 47. 1958 లో 47 అయినా 1957 సం. లో 18,124 మంది కార్మికులు, strikes లో పాల్గొంటె 1958 సం॥లో 15 వేలమంది మాత్రమే పాల్గొన్నారు. ఈ లెఖ్ఖలనుబట్టి, ఇక్కడ కార్మికరంగములో ప్రశాంతవాతావరణము నెల కొన్నది. ఈ సంవత్సరము దాదాపు నూటికి యాభైవంతులు conciliation సంప్రదింపులు జయప్రదమైనాయి. అందుచేత కార్మికులకు ఎక్కువ లాభకర మైన పనులనే చేస్తున్నామని నేను మనవిచేస్తున్నాను.

ఈ సందర్భములో అనేకులు అనేకసూచనలు చేశారు. ముఖ్యముగా Beggar problem ను గూర్చి అనేకసూచనలు చేశారు. ప్రస్తుతము హైదరా బాద్‌లో BeggarHome వున్నది. మిగతా చోట్లకూడ beggar homes start చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. విశాఖపట్టణంలో ఒకటి వున్నది. ఏలూరు, వరంగల్ పట్టణాలలోకూడ beggar homes ను నెలకొల్ప డానికి ఆలోచిస్తున్నాము. "It is also proposed to open 3 more beggar homes one each at Warrangal, Eluru and Tirupathi and to carry on certain improvements to the home at Hyderabad at a cost of 1·3 lakhs of Rupees. అంతేకాకుండా శ్రీ లక్ష్మణదాసుగారు మాట్లాడుతూ Chief Minister's Fund ఏర్పాటుచేస్తే బాగావుంటుందన్నారు. అసలు యీ

ఫండు collection ఉద్దేశ్యమేమిటో తెలుసుకోవాలి. ప్రస్తుతము మనకు Prime Minister's Relief Fund అని వుంది. దీని ఉద్దేశ్యమేమంటే అకస్మాత్తుగా తలవనితలంపుగా ఏమైనా calamities సంభవిస్తే అటువంటప్పుడు యీ fund ను మనము ఉపయోగించుకోవచ్చును. కాని ప్రస్తుతము అటువంటిదేమీ అవసర లేదనే నా అభిప్రాయం. నాకు ఇంకొక విషయం కూడా చెప్పారు. ఈ Beggars లో చాలామంది able bodied men వున్నారు. కాబట్టి అట్టివారందరిని Projects దగ్గరకు తరలించుకొని వెళ్ళి పనిచేయిస్తే బాగుంటుందని అన్నారు. ఈ విషయం నామిత్రులు శ్రీ భగవంతరావుగారు Religious Endowments Board తరఫునచేస్తే బాగావుంటుందని అనుకుంటున్నాము. జిల్లాకొక beggar home ను నెలకొల్పి యీ problem ను మనము easy గా solve చేసుకొనగల మనే నమ్మకం.

కొంతమంది మిత్రులు మాట్లాడుతూ నిరుద్యోగసమస్య గురించి మాట్లాడినారు. ఇది నానాటికి విషమిస్తున్నది అన్నారు. వారు ఏ basis మీద యిది చెప్పారో నాకు తెలియడంలేదు. నేను Employment Exchange నుంచి enquire తెప్పించినాను. వాటి ప్రకారము 1957 వ సంవత్సరములో 1,24,326 మంది ఉద్యోగముల కొరకు పేర్లు register చేసుకుంటే 10,306 మందికి, 1958 లో 1 లక్ష 41 వేల మంది ఉద్యోగాలు కోసము పేర్లు నమోదు చేసుకుంటే 14,495 మందికి ఉద్యోగాలు కల్పించబడినాయి. అంతే కాకుండా Scheduled Castes and Tribes కు సంబంధించిన లెక్కలుప్రత్యేకంగా తెప్పించినాను. 1957 సంవత్సరంలో 11,204 మంది యీ కులాలవారు register చేసుకొంటే 8,58 మందికి. 1958 సంవత్సరంలో 16.997 మందికి, 1,477 మందికి ఉద్యోగాలు యివ్వబడినవి, అంటే 1957 లో 8% మందికి ఉద్యోగాలు యిస్తే 1958 లో 10% వరకు ఉద్యోగాలు యివ్వబడినాయి. నిరుద్యోగుల సంఖ్య నిజముగా హెచ్చుగానే వుండవచ్చును. పెద్ద పెద్ద పరిశ్రమలు చిన్న కుటీర పరిశ్రమలు స్థాపించి క్రమేపీ యీ సమస్యను పరిష్కరించుకోవలసి వున్నది.

కొంతమంది మంత్రులువెళ్ళి rival unions ను encourage చేస్తున్నారని అన్నారు. నాకు తెలిసినంతవరకు ఎవ్వరూ చేయడంలేదు. Industrial Disputes Act ప్రకారము ఎవరైన ఏడుమందిసభ్యులు ఒకసంఘమును ఏర్పాటు చేసుకొంటే వారికి fundamental గా right వుంది. వారు సంఘముగా register చేసుకొనవచ్చు. అటువంటిసంఘాలు వున్నప్పుడు ఎవరో ఒకరు పిలుస్తారు. అయ్యా మాసంఘము తరఫున ఏదో function చేసుకొంటున్నామనో, anniversary చేసుకొంటున్నామనో, మా కార్మికులకు bonus యిచ్చినారనో, మేము

పెట్టిన dispute లో గెలిచాము, దానికిగాను విజయ గర్వంగాను, సంతోష దాయకముగాను ఈ కార్యక్రమాన్ని జరుపుకొంటున్నాము. అందుచే మీరు రావాలి అనో పిలుస్తారు. దానికి మంత్రులు వెళ్ళుట తప్పా అని అడుగుతున్నాను. అటువంటప్పుడు మంత్రి వెళ్ళాడు ఆ union కి encouragement ఇస్తున్నాడు అనడము సరియైనదికాదు అని మనవి చేస్తున్నాను. Industrial housing గురించి చాలమంది చెప్పారు చాలచోట్ల కట్టడముకూడ పూర్తిఅయినది. వరంగల్లులోను, ఖమ్మంలోను, సనత్‌నగర్‌లోను, బెజవాడలోను 300 ఇండ్లు ఆదోని, నంద్యాల, గుంటూరులలోను కార్యక్రమము జరుగుతోంది. పని చురుకుగా సాగుతోందని మనవిచేస్తున్నాను Provident Fund గురించి నేమయ్యగారు చెప్పారు. అక్కడి workers తమ Contribution ఇచ్చినా [illegible] management వారు యివ్వలేదని చెప్పారు. అటువంటి సందర్భాలలో Regional Provident Comminssioner కు తెలియపరచవచ్చును. అప్పుడు ఆయన Prosecution కూడ చేసివారికి రావలసిన Provident fund ఇప్పిస్తారు. నేను 2, 3 కేసులుకూడ చూశాను. నేనుకూడ వారికి వ్రాశాను, Implementation విషయములో చాల జాప్యము జరుగుతోందని అంటున్నారు. ఇదే విషయాన్ని అఖిలభారతస్థాయిలోకూడ చర్చించడము జరిగింది. Implementation of awards and agreements విషయములో ఇక్కడ చాలనునిశితమైన విమర్శలు వచ్చినవి. ఈ ఆలోచన చేసినతరువాత మేము తీసుకొనిన నిర్ణయము ఏమంటే State level లోను, local level లోను కొన్నిసంఘాలను ఏర్పాటు చేయాలి, ఆ సంఘాలే కాకుండా ఒక్కొక్క ఆఫీసరును రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయాలని నిర్ణయమే తీసుకొన్నాము. ఆ ప్రకారము ఒక officer ను ఏర్పాటు చేసినాము. ఆ officer తన పనిని ప్రారంభించి వుంటాడు. Local Committees ను ఇంకా ఏర్పాటు చేయలేదు. ఏర్పాటుచేసే సందర్భములో కొన్నిసలహాలు commissioner వద్దనుంచి తీసుకోవాలి. ఆ local గా వున్న కార్మికనాయకులు ఎవరు, మిగతా పెద్దలు ఎవ్వరు అనే విషయములు తెలుసుకొని కమిషనరునుంచి ఒక report వచ్చిన తరువాత లోకల్ కమిటీలను ఏర్పాటు చేస్తాము. నాకు కేంద్ర కార్మిక మంత్రినుంచి ఒక జాబు వచ్చింది. ఈ local committees ని ఏర్పాటుచేశారా లేదా అని వ్రాశారు. వీటిని ఏర్పాటుచేసే సందర్భములో ఈ విధముగా Labour Commissioner ని కొన్ని proposals అడిగాము. కొలది కాలములోనే ఏర్పాటుచేస్తాము అని కేంద్రమంత్రికి వ్రాసితిని. ఈ కమిటీలను ఏర్పాటుచేసి, special officer ను ఏర్పాటుచేసినపుడు తప్పకుండా ఈ awards and agreements ని అమలు జరుపడానికి వీలుగావుంటుంది అని మనవిచేస్తున్నాను. ఇంతకంటె విశేషముగా

చెప్పవలసిన అవసరములేదు. సభ్యులు చేసిన సూచనలను ఆచరణయోగ్యమైన వాటిని సాధ్యమయినంతవరకు అమలుజరుపడానికి ప్రయత్నముచేస్తాము. ప్రభుత్వానికి కార్మికులయందు పూర్తి సానుభూతి వుంది. ఒకవేళ పొరపాటున కార్మికులు ఏదయినా తప్పుచేసినా ప్రభుత్వము క్షమించడానికి సిద్ధముగావుంది. ఎందువలనంటే కార్మికులు చదువులేనివారు. చట్టాలు తెలియనివారు. విజ్ఞానవంతులైనవారు, చట్టాలు తెలిసినవారు రోజుకు 1000 రూ. లు ఇచ్చి ఒక పెద్ద lawyer ను engage చేసుకొనగలిగిన Management పొరపాటుచేస్తే క్షమించదు అంటే కార్మికులయందు పక్షపాతము చూపిస్తోందని కాదు. కార్మికులకు యజమానులు అన్యాయముచేస్తున్నారే ప్రభుత్వము యజమానుల తరఫున వుందని ఆరోపించడము సరియైనదికాదు. దాన్ని నేను refute చేస్తున్నాను. ఈ cut motions ను withdraw చేసుకొని ఏకగ్రీవముగా దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 1,29,94,500 for Other Miscellaneous Departments by Re. 1

To discuss the failure of the Government in enforcing its decision on Hanumantha Rao Committee recommendation in Private Industries as well as State owned or run by the State Industries or establishment.

The motion was negatived.

*Sri Pillalamarri Venkateswarulu (Nandigama) :* I demand a division, Sir,

The House divided

Ayes 25 - Noes 125

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 1,29,94,500 for Other Miscellaneous Departments by Re. 1

To discuss the failure of the Government to constitute minimum wages committee with proper representation to various State-wise trade union organisations in proportion to their strength.

To reduce the allotment of Rs. 1,29,94,500 for Other Miscellaneous Departments by Re. 1

To discuss the failure of the Government to make available to existing legal machinery for the settlement of labour disputes.

To reduce the allotment of Rs. 1,29,94,500 for Other Miscellaneous Departments by Re. 1

To discuss the failure of the Government to implement the various decisions of fifteenth and sixteenth Indian Tripartite Labour Conferences.

To reduce the allotment of Rs. 1,29,94,500 for Other Miscellaneous Departments by Rs. 100

1955 సం॥ లో అప్పర్ పెన్నారు ప్రాజెక్టులో పనిచేస్తూ అపాయమునకు గురిఅయిన షేఖు దస్తగిరి అనునతనికి ఎన్నోపిటిషన్లు పంపుకున్నప్పటికి కంట్రాక్టరువద్ద నష్టపరిహారంక్రింద డబ్బు వసూలుచేసి కూడా ప్రభుత్వం గాయపడినవానికి ఇంతవరకు చెల్లించనందులకు.

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 1,29,94,500 under Demand No. XXV - Other Miscellaneous Departments."

The motion was adopted.

*DEMAND No. XXXV—Local Administration - Rs.* 69,93,600

*Sri D. Sanjivayya :* On the recommendation of the Governor, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 69,93,600 under Demand No. XXXV - Local Administration."

*Mr. Speaker :* Motion moved.

శ్రీ డి. సంజీవయ్య : అధ్యక్షా, ఇది చాల చిన్న demand. ఒక కోటి రూపాయలుకూడ లేదు. ఇందులో పెద్ద కార్యక్రమము ఏమీలేదు. ఇందులో Municipalities కి, District Boards కి loans, grants ఇచ్చే కార్యక్రమము తప్ప ఇంకేమీలేదు. Local Administration Department కు సంబంధించిన demand కాబట్టి ఈ department ఎట్లానడుస్తున్నదీ, elections ఎప్పుడు పెడతారు అని చర్చించడానికి వీలువుంటుంది. నేను రెండువిషయాలుమాత్రముచెప్పి

గౌరవ సభ్యులకు ఎక్కువ అవకాశము యివ్వాలని భావిస్తున్నాను. ఆంధ్ర ప్రాంతములో నూటికి 99 పాళ్ళు పంచాయితీలు పెట్టబడివున్నవి. తెలంగాణా ప్రాంతములో ఈవిధముగా లేవు. అందుచేత తెలంగాణా ప్రాంతములో త్వరగా ఎన్నికలు జరిపించాలని ప్రభుత్వము నిర్ణయించింది. ఈ ఎన్నికలు ఏప్రిల్ మాసములో ప్రారంభమై జూన్ నెల నాటికి పూర్తిఅవుతవి. ఆంధ్ర ప్రాంతములో ఎన్నికలు జరిపి మూడు సంవత్సరాలు అయినది. అటువంటి పంచాయితీలకు ఎన్నికలు జరిపితే మంచిదని ప్రభుత్వము భావించినది. ఈ పంచాయితీలవారు extension కొరకు అడుగుతున్నారు. కాని ప్రభుత్వము నిరాకరించి ఎన్నికలు జరుపడానికి నిర్ణయించింది ఈ ఎన్నికలుకూడ సెప్టెంబరు నెలాఖరుకు పూర్తి అవుతవి. యావత్తు ఆంధ్రప్రదేశ్‌లోని 16 వేల పంచాయితీలకు ఎన్నికలు పూర్తిచేయబడతాయి. డిసెంబరు ఆఖరులోగా జిల్లా పరిషత్తులు ఏర్పడవలసిన అవసరం వుంటుందికదా! ఈ శాసన సభలో మనము ఒకబిల్లు Pass చేసినాము. జిల్లాబోర్డుల Special officer ల term డిసెంబరు ఆఖరువరకు పొడిగించితిమి. ఈలోగా జిల్లా పరిషత్తులు ఏర్పడతాయి. ఏర్పడకపోతే special officers ల term పొడిగించవలసివస్తుంది. అటువంటిది ఏమీ జరగదని హామీ యిస్తున్నాను.

*శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భోన్‌గిరి): తెలంగాణాలో కొన్ని పంచాయితీలకు ఎన్నికలు జరిగి 3 సం॥లు మించిపోయింది. అక్కడకూడా ఎన్నికలు జరుపుతారా?

శ్రీ డి. సంజీవయ్య: దాదాపు 120 పంచాయితీలకు మాత్రమే ఎన్నికలు జరిగినవి. వాటికి 3 సం॥లు పూర్తి అయినవి. వాటిని వీటికి కలపడము మంచిదికాదు. కొత్తగా constitute చేసే సందర్భములో చాల కష్టాలు వున్నవి. మనము చాల మహత్తర కార్యక్రమములు కొనసాగించడానికి పూనుకొన్నాము. మరల ఈ 1200 పంచాయితీలను ఇప్పుడే ఎన్నికలు జరపాలంటే staff సరిగాలేదు. 3,4 తాలూకాలకు ఒక పంచాయితీ Inspector వుంటున్నాడు. అట్లాకాకుండా క్రమపద్ధతిలో ఎన్నికలు జరిపించడానికి ఏర్పాటుచేశాము. పాత పంచాయితీలకు కూడ ఎన్నికలు పెట్టాలని నిర్ణయము జరిగింది. నూతనముగా ఎన్నుకొన్న పంచాయితీల ప్రెసిడెంటులే ఈ జిల్లా పరిషత్తులకు, పంచాయితీ సమితులకు పోతారు. పాత పంచాయితీల ప్రెసిడెంట్లు పోరని చెపుతున్నాను. అటువంటిసందేహము పెట్టుకోనక్కరలేదని హామీయిస్తున్నాను. వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని గూర్చి అనేకసార్లు ఇక్కడ చర్చించుకొన్నాము. దానినిగురించి విశేషముగా చెప్పవలసిన అవసరము లేదని అనుకొంటాను. ఈ బిల్లును జూన్, జూలై సెషన్సులో ప్యాసుచేసి

చట్టాన్ని అమలు జరపాలని అనుకొంటున్నాము. మన రాష్ట్రములోనే ముందుగా experiment చేస్తున్నాము. అన్నిపక్షాల పెద్దలం ఈ వికేంద్రీకరణను కొనసాగించడానికి ప్రయత్నము చేస్తేతప్ప యితర రాష్ట్రాలవారు ముందుకు రావడానికి వీలువుండదు. ఇది మన రాష్ట్రములో ఎట్లా అమలు జరుగుతుంది అని యితర రాష్ట్రాలవారు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అన్ని రాష్ట్రాలకంటె ముందుగా పోతోంది, వారు తమ కష్టాలను ఏవిధముగా ఎదుర్కొంటున్నారు అని అందరు చూస్తున్నారు. కాబట్టి అందరు దీనిని విజయముగా కొనసాగించడానికి సహకరిస్తారని ఆశిస్తున్నాను. పోయిన సంవత్సరము పంచాయితీల రోడ్లకొరకు, మార్కెట్టులకొరకు, చిన్నచిన్న షాపులు కట్టుకొనడానికి 4 లక్షలు బడ్జెటులో కేటాయిస్తే ఈ సంవత్సరము పంచాయితీలకు ఎక్కువ అధికారములు యివ్వబోతున్నామనే వుద్దేశ్యముతో ఆర్థికమంత్రిగారు 8 లక్షలు కేటాయించిరి. కొంత revenue లో నుంచికూడ డబ్బు యివ్వడానికి ఆలోచన చేస్తున్నామని ఆర్థికమంత్రిగారు తమ ఉపన్యాసములో చెప్పివున్నారు. ఇంతేకాకుండా పోరంబోకులు, fishing rights పంచాయితీలకే ఇస్తే బాగుంటుందని ప్రభుత్వముయొక్క ఆలోచనగావుంది. పంచాయితీలకు మున్ముందు ఉజ్వలమైన భవిష్యత్తువుంది అని భావిస్తున్నాను. అందుచేతనే వాటికి ఎక్కువ ఆర్థికసహాయము చేయడము తటస్థిస్తోంది. హైదరాబాద్-సికింద్రాబాద్ కార్పొరేషనులకు సంబంధించిన సమస్య చాల రోజులనుంచి వుంది. ఈ రెండు కార్పొరేషనులను ఏకము చేయాలని అనుకొంటున్నాము. సికింద్రాబాద్‌లో వున్న కొంతమంది మిత్రులు ఈ విలినీకరణకు వ్యతిరేకముగా వున్నారు. ఏమైనప్పటికి వారుకూడ విశాలమైనదృష్టిలో ఈ విలినీకరణకు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. ఇది మన ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని. పెద్దజనాభా కలిగిన పట్టణము. సికిందరాబాద్-హైదరాబాద్‌లలోని జనాభా మద్రాసుజనాభాకంటె తక్కువేమీలేదు. మొన్ననే మద్రాసు కార్పొరేషనుయొక్క బడ్జెటు వార్తాపత్రికలో చూశాను. మద్రాసుకు 3 కోట్ల 37 లక్షలు ఆదాయమువస్తుంది. హైదరాబాద్‌పట్టణానికి 1 కోటి 10 లక్షలు ఆదాయము, సికింద్రాబాద్‌కు 27 లక్షలు ఆదాయము వస్తుంది. బెజవాడపట్టణానికి వచ్చినంత ఆదాయము కూడ సికింద్రాబాద్‌కురాదు. అధ్యక్షా! బెజవాడకి 38 లక్షలు ఆదాయము వస్తుంది. అది అధ్యక్షులవారి స్వంతపట్టణమేకదా. అంతపెద్దపట్టణాన్ని కూడ corporation చేయలేదు. అధ్యక్షా! ఒకలక్ష 60 వేల జనాభా, 27 లక్షల ఆదాయము కలిగిన సికింద్రాబాద్ corporation గా వుంటే హాస్యాస్పదముగా వుంది. ఇటీవల హైదరాబాద్‌లో అఖిలభారతమేయర్ల సమావేశము జరిగింది. అప్పుడు ఒక్కొక్క మేయరును అయ్యా మీపట్టణముయొక్క వైశాల్యమెంత,

జనాభాఎంత, ఆదాయమెంత, అనిఅడిగితే సికింద్రాబాద్ మేయరుకు లేచిచెప్పడానికి సిగ్గుఅనిపించిందని నాతోచెప్పారు. అంతా 10 కోట్లు, 4 కోట్లు ఆదాయములని చెపుతూవుంటే వీరులేచి మాకార్పొరేషనుయొక్క ఆదాయము 27 లక్షలని చెప్పడానికి సిగ్గుఅనిపించిందని చెప్పారు. అందుచే ఈ రెంటిని ఏకముచేస్తే మంచిదనే భావమువుంది. అది త్వరలోనే ఫలించగలదని ఆశిస్తున్నాము. హైదరాబాద్ కార్పొరేషనుకు ప్రభుత్వము కొంత ధనసహాయము చేస్తోంది. 53-54 సం॥ మొదలుకొని 10 లక్షలు grant గా ఇస్తూవచ్చాము. 3 సంవత్సరాలవరకు ఇస్తామనే agreement వుంది. 55-56 సంవత్సరముతో అంతమయింది. 58-59 సంవత్సరమునకు కూడా యిచ్చింది. 59-60 సంవత్సరానికి ఇంకాgrant కావాలని వారుఅడుగుతున్నారు. 30లక్షల రూపాయలు మొన్ననే drainage scheme కి ఉచితముగా యిచ్చితిమి. ఆంధ్ర ప్రదేశ్‌కి రాజధాని అయినతరువాత జనాభా ఎక్కువయిందని, బాధ్యతలు ఎక్కువయినవని వారు చెపుతున్నారు. అందువలన వారు సహాయముచేయాలని కోరుతున్నారు. అప్పు రూపముగా ఇవ్వాలా grant రూపకముగా ఇవ్వాలా అనే ఆలోచన వుంది. వారు పది లక్షలు అడిగిన సందర్భములోనే వారికి తిరిగి వ్రాశాము. ఏమంటే 7 లక్షల 50 వేలు అప్పుగా యిస్తాము, తీసుకొంటారా? అని డిసెంబరులో వ్రాస్తే ఇంతవరకు సమాధానమురాలేదు. వారివద్దనుంచి త్వరలోనే జవాబు వస్తుందని ఆశిస్తున్నాను మన పట్టణానికి విదేశాలనుంచి పెద్ద పెద్దలు వస్తున్నారు. U. A. R. Ambassador గారు ఈ మధ్య ఈ పట్టణము వచ్చిన సందర్భములో తమరు తేనేటివిందు కూడ యిచ్చారుకదా అధ్యక్షా! అటువంటి వారు వచ్చినపుడు మన పట్టణాన్నిచూసి మంచి impression తో పోవాలి. ఇది చాల సుందరమైన పట్టణము అనే ధోరణిలో వారు పోవలసివుంటుంది. అందుచే ఈ పట్టణాన్ని అభివృద్ధిచేయవలసిన అగత్యము వుందని మనవి చేస్తున్నాను.

అందువల్ల ఈ పట్టణాన్ని చాలా అభివృద్ధిచేయాలని మనవిచేస్తున్నాను. ఇంకా అనేక సమస్యలు చర్చకు వస్తాయని ఆశిస్తూ, ఆ చర్చలో గౌరవ సభ్యులు చేసిన సూచనలకు, వారి సందేహాలను నివృత్తిచేయుటకు రేపు సమాధానము మనవి చేసుకొంటాను. అందుచేత దీనిపై చర్చ సాగించవలసినదిగా గౌరవ సభ్యులను మీద్వారా కోరుతున్నాను.

*Sri P. Narsing Rao (Huzurabad - General)* : Sir,. I move :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Re. 1

(To disapprove the Government's policy in postponing the local bodies elections in the State and to criticize its failure to provide sufficient percentage of State revenues to the local bodies.)

*Mr. Speaker :* Motion moved.

*Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli) :* Sir, I move:

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(ఆంధ్ర విశ్వ కళా పరిషత్తు ప్రాంగణాన్ని ప్రత్యేక పట్టణంగా యేర్పాటు చేయవలెనని ప్రభుత్వానికి నచ్చచెప్పుటకు)

*Mr. Speaker :* Motion moved.

*Sri S. Kasi Reddy (Podili) :* Sir, I move:

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(నెల్లూరు జిల్లా కనిగిరిలో నీటి ఎద్దడి, పొదిలి నీటిలో ఫ్లోరిన్ కన్‌టెంటు ఉన్నది. అందువలన కనిగిరి, పొదిలి కేంద్రాలలో మంచినీటి సప్లయి స్కీము చాల అవసరం కాని ఇంతవరకు మంజూరు చేయనందుకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(నెల్లూరు జిల్లా దర్శి తాలూకా మన్నేపల్లి పంచాయితీలో రెండు ప్రధాన గ్రామాలకు తగాదాను పరిష్కరించు విధంగా కాక తగాదాను పెంచు విధంగా వార్డులను చీల్చి యింతవరకు తగాదా పరిష్కారమయ్యే విధంగా ఆ పంచాయితీని పునర్నిర్మించనందుకు)

*Mr. Speaker :* Motions moved.

*Sri T. Hygrivachary (Dhamadagar) :* Sir, I move:

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

( 1. To discuss about the Government's policy in not taking up the drainage scheme in Warangal City which is a second biggest city in Telengana.

2. To discuss about the Government's policy in not allotting more funds to extend water works schemes in towns of Telengana region.)

*Mr. Speaker :* Motion moved.

*Sri B. Dharma Bhiksham (Nakrekal):* Sir, I move:

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(కార్పొరేషన్సు, మున్సిపాలిటీలు రిజాలపై భరించరానిపన్ను విధించుటగురించి చర్చించుటకుగాను.)

*Mr. Speaker :* Motion moved.

*Smt. A. Kamala Devi (Aler) :* Sir, I move :

To reduce the allotment of Rs. 69,93.600 for Local Administration by Rs. 100

(నల్లగొండజిల్లాలోని తాలూకా కేంద్రాల్లో త్రాగునీరు సప్లయికొరకు నీటిపైపు ఏర్పాట్లు చేయుటలో విఫలత జెందినందులకు చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(తెలంగాణాజిల్లాలో, పట్టణ మున్సిపలు కమిటీలు మున్సిపాలిటీలు, విద్యార్థులకు, యువకులకు, క్రీడాస్థలాలు ఏర్పాటుచేయక పోవటంగురించి చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(మున్సిపల్, జిల్లాబోర్డు కార్మికులజీతాలు నేటికరువు పరిస్థితులకు, పెరిగిన ధరల దామాషాలలో, పెంచుటలో విఫలత జెందినందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పంచాయతి కమిటీలకు, రెవిన్యూ 'ల్యాండు' 15 శాతము చెల్లించుటలో విఫలతజెంది కొన్నిటికిమాత్రమే చెల్లించుపద్ధతిపై చర్చించుటకుగాను.

పంచాయతీ కమిటీలకు 50 శాతము రెవెన్యూ 'ఆఫ్ ది విలేజి' చెల్లించక పోవటంవల్ల గ్రామప్రజలపై పన్నులభారం పెరుగుతున్నందులకు)

*Mr. Speaker :* Motions moved.

*Sri S. Kasi Reddy :* I move :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరుజిల్లా కనగాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అక్రమచర్యలను గురించి పంచాయితీవారు పంపుకున్న పిటిషను శాసనసభ్యుడు 28-6-58 న నెం. 30-58 లెటరును జతపరచి ప్రభుత్వానికి పంపుకున్నా యింతవరకు ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుపై తగుచర్యలు తీసుకోనందులకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరుజిల్లా పొన్నెకల్లు పంచాయితీ వార్డులు విభజన సీట్ల కేటాయింపును సక్రమంగా పునర్విభజన చేయవలసినదిగా కోరుతూ పంచాయితీ వారున్నూ శాసనసభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి 11-8-58 తేదీలో నెం. 39-58 వ లెటరును వ్రాసి ప్రభుత్వానికి పంపుకున్నా ఇంతవరకు తగుచర్యలు తీసుకోనందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా నడికూడె పంచాయితీ ఆఫీసు భవనం గ్రంథాలయభవనం నిర్మించుటకుగాను అర్ధగ్రాంటును మంజూరు చేయవలసినదిగా కోరుతూ పంచాయితీవారున్నూ శాసనసభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి 25-11-58 తేదీలో నెం 50-58 లెటరు వ్రాసి ప్రభుత్వానికి పంపుకున్నా అర్ధగ్రాంటును మంజూరుచేస్తూ ఆర్డర్లు పంపనందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా శంకరాపురం పంచాయితీ అదనపు మెంబరుసీటుకు తప్పుగా కేటాయించగా ఆగ్రామప్రజలు పిటిషన్లు పంపుకున్నా యింతవరకు సవరించుటకు ప్రభుత్వం పూనుకోనందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా గుడవల్లి పంచాయితీ గుమాస్తా యొక్క అక్రమాలను గురించి పంచాయితీవారు ఎన్నో తీర్మానాలు చేసి పిటిషన్లు పంపుకున్నా ప్రభుత్వం తగుచర్యలు తీసుకోనందుకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా గూడవల్లి పంచాయితీలోకి అదనపు మెంబరు సీటును కేటాయించుటలో లోగడ తప్పుగా నిర్ణయించినందున

సవరింపవలసినదిగా కోరినప్పటికి యింతవరకు సవరించుటకు ప్రభుత్వం పూనుకోనందులకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా పమిడిపాడు గ్రామ పంచాయితీ వార్డులను సీట్ల కేటాయింపును పంచాయితీ అభీష్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వ పక్షానికి చెందినవారి పలుకుబడికి ప్రభుత్వం పక్షపాతంగాను అక్రమంగా పునర్విభజన చేయుటకు ప్రభుత్వం పూనుకుంటున్నందులకు).

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరుజిల్లా, ఒంగోలుతాలూకా పోతవరం, పమిడిపాడు పంచాయితీల వార్డులను సీట్లకు ప్రజల, పంచాయితీల అభీష్టానికి వ్యతిరేకంగా పునర్విభజన చేయుచున్నందులకు).

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(జిల్లాబోర్డులను రద్దుచేసి వాటి స్థానే జిల్లాకలక్టరు అధ్యక్షతను జిల్లా పరిషత్తుల నిర్మించ పూనుకొన్న ప్రభుత్వ విధానము ను చర్చించుటకు).

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(తెలంగాణా - ఆంధ్రప్రాంతాలకు సంబంధించిన రెండు పంచాయితీ చట్టాలను సమన్వయపర్చి ఒకే చట్టాన్ని తేనందులకు).

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పంచాయితీల ఆర్థికస్తోమతు పెంచేందుకుగాను ల్యాండు రెవిన్యూలో 4 వ వంతు కేటాయించనందులకు).

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(విజయవాడ మున్సిపాలిటీ 1959-60 సం. తాలూకా అంచనా బడ్జెటును యింతవరకు మున్సిపల్ కౌన్సిలు ఎదుట కమీషనరు పెట్టనందులకు).

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(తిరుపతి మున్సిపాలిటీని రద్దుచేసినందులకు).

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పంచాయితీలకు యితోధిక అధికారాలను యిచ్చుటకు ప్రభుత్వం పూనకోనందులకు).

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పంచాయితీలు రోడ్లు, కల్వర్టులు, ఆఫీసు భవనములు, గ్రంథాలయ, రేడియో భవనములు, మంచినీటి బావులు తదితర ప్రజావసరములు చేయుటకు గాను అర్థగ్రాంట్లు మంజూరు చేయుటకు ఇన్‌స్పెక్టరు జనరల్ వివరంగా కేటాయించిన మొత్తములు చాలా స్వల్పమైనందులకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri J. Anand Rao :* Sir, I move :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

( కరీంనగరం జిల్లాలో పంచాయితీలు వున్న గ్రామాలలో పంచాయితీ ఆఫీసర్లు వెళ్ళుతూ సక్రమంగా చెక్ ఆఫ్ చేయటం లేని కారణాన అనేక అవకతవకలు అక్రమ వసూళ్ళు జరుగటం గురించి చర్చించటానికి గాను.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పంచాయితీ అధ్యక్షులు లంచాలు, దౌర్జన్యాలు నిరోధించటానికి చర్యలు తీసికోనందుకు నిరసనగా)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(త్వరగా పంచాయితీ ఎన్నికలు జరపనందుకున్నూ ఇంకా పొడిగిస్తూ ఉన్నందుకు నిరసనగా)

*Mr. Speaker :* Motions moved.

*Sri K. Ramachandra Reddy* : Sir, I move :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Re. 1

(తెలంగాణాలో పంచాయితీ చట్టమును అనుసరించి పంచాయితీ బోర్డులకు ఆ గ్రామంలో వసూలు అయ్యే రెవెన్యూనుండి 15 శాతం యివ్వాలని వుంది. కాని ప్రభుత్వం న్యాయంగా పంచాయితీబోర్డులకు రావలసిన 15 శాతం గూడ అమలు పెట్టనందుకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(నల్లగొండ జిల్లాలో వివిధ తాలూకాలలో పంచాయితీ కమిటీలో ఖాళీ స్థానాలకు తిరిగి వెంటనే ఎన్నికలు జరుపక నెలలు, సంవత్సరం కాలము గడుపుతున్నందుకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పంచాయితీబోర్డుల కాలపరిమితి అనగా మూడు సం. లు దాటినప్పటికి నేటి వరకు ఎన్నికలు జరుపక కాలము గడుపుతున్నందున)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(నల్లగొండ జిల్లాలో మున్సిపాలిటీలు, టౌనుకమిటీల కాల పరిమితి దరిదాదాపు 5 సం. లు దాటినను ఎన్నికలు జరపకుండా ప్రభుత్వము ఆలస్యము చేయుచున్నందున)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 10

(నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూకాలో వేములకొండ గ్రామంలో పంచాయితీ ఎన్నికలు జరిగి సుమారు 7, 8 మాసాలు కావస్తున్నప్పటికి అధ్యక్షుని ఎన్నిక జరపనందులకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(తెలంగాణా జిల్లాలలో ఒకే రాజకీయ పార్టీవారలతో నామినేటు చేసిన జిల్లాబోర్డుతోనే పనులు నిర్వహించుచున్నారు. వాటికి ప్రజాతంత్రయుతంగా ఎన్నికలు జరుప నిరాకరించుచున్న విషయాన్ని చర్చించుటకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పరోక్ష ఎన్నికలద్వారా జిల్లా పరిషత్తులను ఏర్పాటుచేసే ప్రజాతంత్ర వ్యతిరేక పాలసీ చేపట్టిన ప్రభుత్వపాలసీని చర్చించుటకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(జిల్లా పరిషత్తులకు బదులు, ఎన్నికలద్వారా జిల్లాబోర్డులు ఏర్పడేలోపు ప్రస్తుత నామినేషను బోర్డులలోకి శాసనసభాసభ్యులను, కౌన్సిల్ సభ్యులను, యం. పి. లను కోఆప్టు చేసుకోకపోనందును చర్చించుటకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(తెలంగాణాలో ఏప్రిల్ లో జరుపుతామన్న గ్రామ పంచాయితీ ఎన్నికలను జూన్ వరకు, మళ్లీ జులై, ఆగస్టుల వరకు అంటూ తేదీలు వాయిదా వేసే పాలసీ తీసుకుంటున్న విషయాన్ని చర్చించుటకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(జిల్లాబోర్డు నిధులనుండి కనీసం రహదారుల స్కీములక్రింద వాగులు, దిగబాటులు, నీటి ప్రదేశాలలో రోడ్డుదారులు, కల్వర్ట్సు లాంటి ముఖ్యమైన నిర్ణీత ప్రదేశాలలో నిర్మాణం చేయించక పోవడంను గురించి)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(హుజూరునగరు తాలూకాలో నీటి ఎద్దడిగా వుండే కృష్ణా ప్రాంతం గ్రామాలలో మంచినీళ్ళ బావులు తక్షణ కర్తవ్యంగా తీసుకొని ప్రభుత్వం పూనుకోనందుకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(సాంఘిక సంక్షేమశాఖ, జిల్లాబోర్డు మంజూరీలు చివరి నెలలో ప్రారంభించి పూర్తి చేయమని ఆదరాబాదరాగా అనుసరించే పద్ధతిని గురించి)

*Mr. Speaker :* Motion moved.

*Sri N. Peddanna :* Sir, I move :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(ఖమ్మం మునిసిపలు కార్మికులు 7 గురిని 1953 లో పనినుండి తొలగించినందుకు వారు ప్రభుత్వానికి అనేకసార్లు తమకు పెన్షన్ ఇవ్వవలసిందని మొరపెట్టుకొన్నను వారియొక్క మొరను ప్రభుత్వము సంవత్సరముల తరబడి చిన్నచూపు చూచుచున్నందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(ఖమ్మం మునిసిపాలిటీకి ప్రజలు ఏదేని విషయమై దరఖాస్తు పెట్టుకొన వలసినచో అట్టి దరఖాస్తుపై 0-1-0 విలువగల స్టాంపులు అంటించవలసి ఉండెను. అట్టి ఒక అణా విలువను ఇప్పుడు 1 3 0 లు పెంచి ప్రజలకు ఇబ్బందులు కలుగజేసినందులకు చర్చ.)

*Mr. Speaker:* Motions moved.

ఇప్పుడు ప్రతిపక్షంనుంచి, హయగ్రీవాచారిగారు మాట్లాడుతారు. ఆఖరున పూర్తిచేస్తూ నాగిరెడ్డిగారు మాట్లాడుతారు. శ్రీ హయగ్రీవాచారిగారికి 20 నిముషాలు యిస్తున్నాను.

*శ్రీ టి. హయగ్రీవాచారి (ధర్మసాగర్): అధ్యక్షా, స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రిగారు యిప్పుడే చాలా చక్కని సలహాలు పంచాయితీలకు, మ్యునిసిపాలిటీలకు, కార్పొరేషన్‌లకు యిచ్చారు. అవి బాగా పనిచేస్తున్నవని, సక్రమంగా నిర్వహింపబడుతున్నవని వారు చెప్పినపుడు విన్నాము. ఆ విషయాలు వారు చెప్పడం వరకేనా లేక ఎంతవరకు అమలు జరుగుతున్నది అన్న విషయంకూడ మనం చూడవలసియున్నది. ఈ పంచాయితీల, Town Committee ల కార్పొరేషన్ పరిపాలనలో ప్రభుత్వ సభ్యులయొక్క, మంత్రుల యొక్క జోక్యము ఎంతవరకు సాగుతున్నది తెలుసుకోకుండా ఈ డిమాండ్ల మీద చర్చ పూర్తిచేయుట అంతగా బాగుండదు దేశంలో ప్రజాస్వామికం అభివృద్ధి కావాలంటే పంచాయితీలకు ప్రాముఖ్యం యివ్వాలని, అందుచేతనే దేశం అంతట పంచాయితీ ఎన్నికలు త్వరలో జరిపించాలని మనమందరం అంటున్నాము. ఆ ఎన్నికలు ఇంతవరకు జరగలేదు. పైగా ప్రభుత్వం ఆంధ్ర, తెలంగాణా చట్టాలను రెండింటిని మేళవించిన తరువాత, ఎన్నికలు జరిపినట్లయితే బాగుంటుందని ఒక సాకుతో ఇంతవరకు జరపకుండా వచ్చింది. కాని ఈ రోజున పంచాయితీలకు తెలంగాణాలో ఎన్నికలు జరుపుటకు పూనుకున్నారంటే పాత చట్టం ప్రకారమే ఆ ప్రయత్నాలు జరుగుతున్నాయి గాని క్రొత్త చట్టం ప్రకారం కాదు. అదేవిధంగా మ్యునిసిపల్ కమిటీలకుకూడ ఎన్నికలు జరపమని అడుగుతుంటే, "ఆంధ్ర తెలంగాణ చట్టాల సమన్వయం జరిగిన తరువాత, ఎన్నికలు జరుపుతా"మని ప్రభుత్వం అంటోంది. ఇది కేవలం సాకుగానే కనపడుతోంది ఈ రోజున ఆంధ్రలోగాని, తెలంగాణాలోగాని మ్యునిసిపాలిటీలకు ఎన్నికలు జరిపినట్లయితే ప్రభుత్వపక్షానికి ఆ ఎన్నికల ఫలితాలు అంత అనుకూలంగా ఉండవని తెలుసు. ఆంధ్రలో కొన్నిచోట్ల ఎన్నికలు జరుపుతే, ప్రభుత్వానికి అనుకూలంగా లేవు. అదేవిధంగా తెలం

గాణాలో కూడ జరుగుతుందనే భయంతో, ఎన్నికలు జరుపుట మానివేశారు ఇందులో ఏమాత్రం సందేహం లేదు. తెలంగాణాలోని మ్యునిసిపల్ కమిటీలకు ఎన్నికలు జరపాలని జిల్లా కాంగ్రెస్ కమిటీలు, జిల్లా రాజకీయ మహాసభలు ఎన్నో తీర్మానాలు చేసి పంపినవి. ఎన్నోసార్లు దీనినిగురించి represent చేయడం జరిగింది. కాని ఎన్నికలు జరిపించాలనే సదుద్దేశం ప్రభుత్వానికి ఉన్నట్లు కనపడుటలేదు. పంచాయితీలు బాగా నిర్వహింపబడుతేనే దేశం బాగుపడుతుంది. అందుచేతనే రెవిన్యూలో 15% పంచాయితీలకు యివ్వాలని తెలంగాణా చట్టంలో చెప్పబడింది. అలా చట్టంలో ఉన్నప్పటికికూడ 6% కంటె ఎక్కువ యివ్వడం ఎప్పుడూ జరగలేదు. ఆ 6% అయిన మార్చి నెల 4, 5 రోజులలో ఆఖరు అయిపోతుంది అనగా యివ్వడం జరుగుతున్నది. అందుచేత దీనిని సక్రమంగా పంపకం చేయుట జరుగుటలేదు ప్రభుత్వానికి అనుకూలమైన పంచాయితీలకు ఒకవిధమైన పంపకం జరుగుతున్నది. మిగతా వాటికి యింకో విధంగా పంపకం జరుగుతున్నది. 15% భాగం యిస్తామని వాగ్దానంచేసి, 6% యిచ్చినట్లయితే పంచాయితీలు ఎట్లా అభివృద్ధిచెందుతాయి? పంచాయితీలకు మొదటి దశలో ప్రభుత్వంయొక్క సహాయం చాల అవుసరం. అలా చేసినప్పుడే అవి అభివృద్ధి పొందుతవి. ఈ పంచాయితీలు అభివృద్ధి పొందాలనుకుంటే తప్పకుండా వాటికి ప్రభుత్వాదాయములో 15% ఇవ్వాలని మరొకమారు మనవి చేస్తున్నాను. డిసెంట్రలైజేషన్ పరిపాలనలో జరిగి, పరిపాలనా యంత్రాంగం గ్రామప్రజల పరంగా ఉండాలంటే పంచాయితీలకు తప్పకుండా ప్రభుత్వ రెవిన్యూలో భాగం యిచ్చితీరాలి. పంచాయితీల స్తోమతు పెంచి, అందులో పార్టీ రాజకీయాలకు తావులేకుండా చూడాలి. అలా చేసినప్పుడే ప్రజాస్వామ్యం పెంపొందుతుంది. ఈ రోజున పంచాయితీలు 4, 5 వందల రూపాయలతో ఒక రోడ్డు గాని, కల్వర్టుగాని కట్టుకోవాలంటే సంవత్సరం వరకు దానికి మంజూరీ లభించదు. ఏదో పైరవీ చేసుకొని శాంక్షన్ తెచ్చుకొన్నా వాటికి టెక్నికల్ అసిస్టెన్సు లభించదు. జిల్లాబోర్డుల క్రింద పనిచేసే టెక్నికల్ స్టాఫ్ యొక్క సహాయం యీ పంచాయతీలకు కూడ లభించాలి. ఒక వేళ జిల్లాబోర్డుల క్రింద పనిచేసే ఏ సూపర్‌వైజరు చేతనో, ఒక ఎస్టిమేట్ వేయించుకొంటే, సంవత్సరాలకొద్ది అలా పడి ఉంటుంది. దీనివైపు చూచేవారు ఎవరూ ఉండరు. ఈ రోజున లోకలు అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంటు, దానిక్రింద పనిచేసే ఇంజనీరింగు శాఖ చాలా అధ్వాన్నంగా ఉన్నవి. ఈరోజున ఒక మ్యునిసిపాలిటీనుంచి, ఏదైన ఒక ఎస్టిమేటు పంపినట్లయితే, సంవత్సరాల కొలది పడి ఉంటోంది. ఈ ఎస్టిమేటుకొరకు ఎవరైన పైరవి చేయుట మొదలు పెట్టినట్లయితే ఒకటి రెండుసార్లు ఆ ఆఫీసర్లు చూస్తున్నాంఅంటారు. మూకవ

సారి దీనికి ప్రారంభించిన ఫైలు కాగితాలే కనబడుటలేదని చెప్పిన సందర్భాలు ఉన్నాయి. అందుచేత సరియైనటువంటి టెక్నికల్ అసిస్టెన్సు, టెక్నికల్ స్టాఫ్ ఔను కమిటీలకు, పంచాయితీలకు కావాలి. ఈ పంచాయితీ సమితులలో బ్లాకులు ఏర్పాటు చేస్తున్నామని చెబుతున్నప్పుడు తప్పకుండా వానికి Technical Staff యిచ్చితీరాలి. లేకపోతే ఈ కార్యక్రమమంతా వట్టిబోగసు అయిపోతుంది. తరవాత ఈ స్థానికసంస్థలలో ప్రభుత్వంయొక్క జోక్యం ఎంత తక్కువగా ఉంటే, అవి అంత బాగా పనిచేస్తాయి. ప్రతిస్థానిక సంస్థలోను ప్రభుత్వంయొక్క ఇంటర్ ఫియరెన్సు ఎక్కువ అయిపోతున్నది. అదేవిధంగా సూపర్ సిషన్ ఎక్కువ అయిపోతున్నది. తెలంగాణాలో ఉన్న మ్యునిసిపాలిటీలను కూడ సూపర్ సీడ్ చేయడానికి కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వానికి అధికారులకు అనుకూలంగా ఉండేటట్లు తీర్మానాలు ప్యాసు చేయించుకొనుటకు, ఆవిధంగా చేస్తున్నారు. వరంగల్లులో ఉన్న మ్యునిసిపల్ ప్రెసిడెంటుపై, తమకు ఉన్న అధికారాలలో కొన్నిటిని వైస్ ప్రెసిడెంటుకు deligate చేయమని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగారు ఒత్తిడి చేస్తున్నారు. ఆ విధంగా ప్రెసిడెంటు తమ అధికారాలలో కొన్నిటిని delegate చేయకుండా ఉన్నట్లయితే ఆ మునిసిపాలిటీ రేపో మాపో సూపర్ సీడ్ అయిపోయే పరిస్థితి వస్తుంది. వైజాగ్ మ్యునిసిపాలిటీలో కూడ అదే జరిగినది. రెండు సార్లు విశ్వాసరాహిత్య తీర్మానం తీసుకొనివచ్చి ఇక అది ఆమోదించే పరిస్థితి వచ్చినప్పటికి, దానిని సూపర్ సీడ్ చేశారు, భానోజీరావుగారు నేనే సూపర్ సీడ్ చేయించాను, ఈ మ్యునిసిపాలిటీ నా చేతులలో ఉన్నది. అని స్వయంగా బహిరంగసభలో చెప్పారు.

అదే విధముగా తెనాలి పరిస్థితి ఉన్నది. తెనాలి విషయం హైకోర్టులో ఉన్నది కనుక దానిని గురించి ఎక్కువగా చెప్పలేను. అయితే నరసరావుపేట శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి స్వస్థలం. మునిసిపల్ కమిటీ ప్రెసిడెంటుగారిని పెట్టే బాధలు ఇంతా అంతా కావు. మాటిమాటికి నో-కాన్ ఫిడెన్సు మోషన్ పెట్టాలని ప్రయత్నం జరుగుతున్నది. ఏదైనా వర్కు తీసుకోవాలని శాంక్షన్ కు పంపిస్తే శాంక్షన్ రాదు. గ్రాంట్సురావు. ఎంతకాలం నువ్వు పరిపాలిస్తావో చూస్తాములే అంటారు మంత్రిగారు. అధికారులపై ఒత్తిడి తీసుకొస్తూ ఉంటారు. ఇటువంటి పరిస్థితులు ఎలా చక్కబడతాయో చెప్పజాలను.

ఇక ఎప్పాయింట్ మెంట్సు విషయంలో చాలా విచిత్రంగా ఉంటున్నది. యీ మధ్య తెలంగాణాలో డిప్యూటీ పంచాయత్ ఇన్ స్పెక్టర్సును అనుకుంటాను, నూరుమందిని నియమించారు. ఆఫీసులలో గుమాస్తాలుగా ఉంటున్న వారిని యీ విధముగా వేశారు. వారికి వరంగల్ లో, నిజామాబాదులో,

హైదరాబాదులో ట్రైనింగ్ ఇచ్చి లక్షల రూపాయలు ఖర్చుపెట్టారు. ఈ ట్రైనింగు అయిన తరువాత వారు వారి డ్యూటీలకు వెళ్ళిపోతారు. ఎలెక్షన్స్‌లో వారు 3 నెలలు కష్టపడి పనిచేస్తారు. అటువంటివారికి ఇపుడు నోటీసులు సర్వు అవుతున్నాయి— మీరు పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ పరీక్షకు ఎప్పియర్ కావాలి, పాస్ కావాలిసి ఉంటుంది అని అంటే అది చాలా విచిత్రంగా ఉంటోంది. వారికి 6 మాసాలు ట్రైనింగు ఇచ్చి లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన తరువాత ఈ విధంగా నోటీసెస్ పంపించడం బుద్ధిపూర్వకంగా చేస్తున్నారా? ఎంతో అరాచకంగా ఉన్నది. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పగలరా?

జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసర్లు యొక్క టరమ్ 3, 4 నెలలలో అయి పోతుంది. పంచాయితీలకు ఎన్నికలు జరగాలి. బ్లాక్ సమితులు, జిల్లాపరిషత్‌లు ఏర్పాటు కావాలి. స్పెషల్ ఆఫీసర్లు ఉండరాదని, ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రతినిధులు ఈ సమితులలో ఉండాలని చాలామంది సభ్యులు చెప్పారు. కాని ఏమాత్రము వినిపించుకోకుండా స్పెషల్ ఆఫీసర్లు యొక్క టరంను ఎక్స్‌టెండ్ చేశారు. కేవలం గ్రూప్ పాలిటిక్సు కొరకే ఆ విధంగా చేయబడుతున్నది కాని వేరే ఉద్దేశంతో కాదు తమ అనుయాయులకు సహాయం చేయడమే తప్ప వేరు కారణం కాదని చెబుతున్నాను. జిల్లాబోర్డులు తీర్మానాలు చేసి పంపినా వాటిని ఆమోదించడానికి సంవత్సరాలు పడుతున్నాయి. ఇంతకు ముందు 10 వేల రూపాయలవరకు శాంక్షన్ చేయడానికి కలెక్టర్లకు అధికారా లుండాలి. కాని ఇపుడు బేలన్సు ఆఫ్ ది ఎమౌంట్ నుంచి 100 రూపాయలు కూడా శాంక్షన్ చేయలేదు. ఐ. జి వరకు రావాలి. క్రిందనుంచి పైవరకు పైరవీ చేస్తేనేకాని శాంక్షన్ రాదు కలెక్టర్ చాలా పెద్ద అధికారి. కనీసం 10 వేల రూపాయలవరకు మంజూరుచేసే అధికారం అయనకు ఇస్తే పనులు చాలా తొందరగా జరుగుతాయి. అలా ఎందుకు చేయడం లేదని నేను అడుగు తున్నాను.

వర్క్సు మంజూరుకావడానికి కాలయాపన జరుగుతున్నది. రెడ్-టేపిజమ్ నానాటికి పెరిగిపోతోంది స్థానికంగా ఉండే ఇంజనీర్లు, డివిజనల్ యింజనీర్లు టెండర్ అప్రూవ్ చేయుటలేదు. రు. 5,000 ల ఖర్చు మించనవే చాలా పనులుంటాయి. యీ వర్క్సుకు ఎస్టిమేట్సు తయారుచేసి పై ఆఫీసులకు పంపవలసి ఉంటుంది క్రిందనుంచి పైవరకు పైరవిచేస్తేనేకాని శాంక్షన్ కావడం, టెండర్లు పిలవడం జరుగుటలేదు. టెండర్లుఅప్రూవ్ అయేసరికి సాలు ఆఖరైతే డబ్బు లాప్స్ కావడంకూడ సంభవిస్తున్నది. వరంగల్‌కు సంబంధించి నంతవరకు రు. 40 వేల పనికి వర్క్సు ఆర్డర్ వచ్చేసరికి లాప్స్ కావడం జరిగింది. స్థానికంగా ఉండే ఇంజనీరులకు కాల్ ఉంటుంది. హోదావుంటుంది. ఇతర

హంగులన్నీ ఉంటాయి. అయితే రు. 1,500 లకు మించిన పనులు ఆయన మంజూరు చేయలేడు. డివిజనల్ ఇంజనీర్ రూ. 500 ల పనులను మించి మంజూర్ చేయలేడు. లోకల్ ఇంజనీర్ యొక్క స్టాటస్ ఇంకా పెంచి, డివిజనల్ ఇంజనీరుకు మూడు, నాలుగు జిల్లాలలోని చిన్న పనులను మంజూరు చేసే అధికారం లేకపోయినట్లయితే ఆ అధికారులు ఉండడం అనవసరం. పనులు కానపుడు యీ ఉద్యోగులను ఉంచడం డబ్బు దండుగే. ఇప్పుడున్న పద్ధతి మార్చకపోయినట్లయితే చాలావరకు గ్రాంట్సు లాప్స్ కాకతప్పదు

తెలంగాణాలోని మునిసిపల్ కమిటీలు ప్రభుత్వానికి పన్నెండున్నర శాతం కంట్రిబ్యూషన్ యీయవలసి ఉంది. మిగతా డబ్బునుంచే ప్రజలకు కావలసిన సదుపాయాలు చేయాలి. వరంగల్ మునిసిపాలిటీకి పది లక్షల రూపాయల ఆదాయం ఉంటే దాదాపు సిబ్బందిని పంపుతున్నారు కనుక యీ కంట్రిబ్యూషన్ ఇవ్వాలంటున్నారు. ప్రభుత్వంపంపే సిబ్బందికిగాను రు. 50,000 లకు మించి ఖర్చు కాదు. తక్కిన రు. 70, 80 వేల రూపాయలు ప్రభుత్వానికి మిగులుతున్నాయి. యీ మునిసిపాలిటీలకు గ్రాంటులు ఇచ్చే బదులు యీ విధంగా తీసుకోవడం ఏమి న్యాయం. యీ విధంగా కంట్రిబ్యూషన్ తీసుకోవడంవల్ల ప్రజలకు మునిసిపాలిటీలు ఎమినిటీసును ప్రొవైడ్ చేయలేక పోతున్నాయి. ప్లాన్ ప్రకారం పనులు జరగడం లేదు. మంత్రులు వచ్చినప్పుడు వారికి అనేక విషయాలు చెప్పినప్పటికి శ్రద్ధతీసుకోవడం లేదు. పూర్వం అడ్వయిజరీ బోర్డ్సు ఉండేవి, కార్పొరేషన్‌ల అధ్యక్షులు మునిసిపల్ అధ్యక్షులు, కొంత మంది అనుభవజ్ఞులు వాటిలో ఉండేవారు. ఆ కమిటీ రెండు మాసములకొక సారి సమావేశమై మునిసిపాలిటీలలో ఏ ఫెసిలిటీస్ ఇవ్వాలో చర్చించి ఆ పనులు చేయడం జరిగేది. ఇపుడు అటువంటిదేదీ జరగడంలేదు. పన్నెండున్నర శాతం కంట్రిబ్యూషన్ తీసివేసి మునిసిపాలిటీలకు మరింత గ్రాంటు ఇస్తేనే అవి సక్రమంగా పనిచేయడానికి వీలవుతుంది. వాటర్ వర్క్సు, పబ్లిక్ హెల్త్‌కు సంబంధించిన విషయమైనప్పటికి టవున్సులో మంచినీటి సదుపాయములు స్థానికసంస్థలు ఏర్పాటు చేయవలసి ఉన్నది కనుక దానినిగురించి తెలియజేస్తాను. వాటర్ వర్క్సుకు సంబంధించి ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఉన్నారు. ఆయన ఒక పనికూడా చేయడంలేదు. అది అందరకు తెలుసు. ఆ ఉద్యోగికి ఇంకా పనులు ఇస్తే మంచిది. నాలుగు సంవత్సరములైనది ఖాజీపేట వాటర్ వర్క్సు మంజూరు అయి. యీ స్కీముకు అమలు చేయుటకు టెండర్ కావాలంటే ఎవరూ రావడంలేదు అంటారు. దేశమంతటా రిజర్వాయర్లు కట్టబడుతున్నాయి. వరంగల్‌లో మూడు సంవత్సరములలోపల 4,5 రిజర్వాయర్లు కట్టబడినాయి. రైల్వేవారు కడుతున్నారు. ఇతర కంట్రాక్టర్లు కడు

తున్నారు. కాని ఖాజీపేట వాటర్ వర్క్స్ పనికాదు. ఆ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీరు సక్రమంగా పనిచేయడంలేదు రెండు, మూడు సంవత్సరములుగా స్వయంగా విజ్ఞాపనలు చేస్తున్నాము. ఇందుకు సంబంధించిన ఉద్యోగులతో మాట్లాడినాను. అసెంబ్లీలో చెప్పాను. 4 సంవత్సరములుగా ఒక పనికి టెండర్లు పిలిచి పనిచేయించే శక్తి లేకపోయినదంటే చాలా ఆశ్చర్యముగా ఉన్నది. వరంగల్ మునిసిపాలిటీగురించి శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్‌గారు ప్రశ్న వేస్తే లోకల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు ఇందుకుగాను 25 లక్షల రూపా యలు ప్లాన్‌లో ప్రొవైడ్ చేశామని చెప్పారు. అయితే రూ 10 వేలు మాత్రమే మంజూరు చేశారు. దీనివల్ల పైప్‌లైన్సు ఇవ్వడం జరుగుతుంది. వరంగల్ వాటర్ వర్క్సును పెద్దదిగా చేయవలెనంటే రెండు ఫిల్టర్ బెడ్స్ కావాలి. ధర్మసాగరం చెరువునుంచి ఒకలైన్ కావాలి. ఇందుకు ఇప్పుడే టెండర్‌లు పిలచినా 5 సంవత్సరాలు పడుతుంది. యీ ప్లాన్ పీరియడ్ అయిపోవునప్పటికైనా యీ పని పూర్తికాదు. మూడవప్లాన్ కాలంలో కూడా వరంగల్ వాటర్ వర్క్స్ పూర్తి అవుతుందనే నమ్మకం కలగడంలేదు. అదేవిధంగా ములుగ్ ఉన్నది. ములుగ్ డెవలప్‌మెంటుకు పోయిన ప్రభుత్వము గాని యీప్రభుత్వముగాని యింతవరకు రు 50 లక్షలు ఖర్చుపెట్టారు. ములుగ్ తాలూకా హెడ్ క్వార్టర్సు. అనేక ఆఫీసులు ఉన్నవి. మంచినీటి సప్లైకి రు 1,20,000 లు ప్లానులో provide చేయమని చెప్పాము. బ్రహ్మానందరెడ్డి గారు లోకల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టరుగా ఉన్నప్పుడు చెప్పాము. మల్టి పర్పస్ బ్లాకుకు రు 20 లక్షలు ఖర్చుపెడుతున్నారు. కాని త్రాగడానికి నీరులేకపోతే ఎట్లా ఆఫీసులు పెట్టుకుంటారని అడిగితే చూస్తాము- అన్నారు. మాటలవరకే మిగిలిపోయింది. ఆప్రయత్నం అక్కడ ఏమీ జరుగుటలేదు.

తెలంగాణాలో టౌన్ కమిటీలు అని చాలా ఉన్నవి: వీటిని ఆంధ్రలో మేజర్ పంచాయితీలు అంటారు. టౌన్ కమిటీలలో అక్కడ ఒక క్లార్కు పని చేస్తూంటాడు. డబ్బు వసూలుచేయడం, ఆర్డర్సు ఇష్యూచేయడం, బిల్డింగ్సుకు పర్మిట్సు ఇష్యూచేయడం, ఇతరత్రాపనులు చేయడం- వీటన్నిటికి ఒక్కరిమీదనే బాధ్యత పెట్టడం మంచిదికాదు. ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును- శానిటరీ ఇన్స్ పెక్టరుగ్రేడు వారిని నియామకంచేస్తే బాగుంటుందని చెప్పాము. అవిషయంలో ప్రభుత్వవైఖరి తాబేలునడక మాదిరి ఉన్నది. ఒక్క క్లార్కే వ్యవహారములన్నీ చూస్తుంటాడు. Defaulcation, fraud జరుగుతోంది. వారిని suspend చేయ డమో, dismiss చేయడమో జరుగుతోంది. అక్కడ ఉన్న స్థానిక కక్షలవల్ల ప్రెసిడెంటుకూడ involve కావడం జరుగుతోంది, అనేక అవకతవకలు జరుగు తున్నాయి. వాటి పరిస్థితులను improve చేయలేకపోతే టౌన్ కమిటీల

status ను తీసివేయండి. పంచాయితీలను ఉంచండి. 6% డబ్బు వస్తుంది. ఇప్పుడేమీ వచ్చుటలేదు. వారిని ఎటూకాని పరిస్థితిలో పెడితే బాగుండదు. అవి సక్రమంగా నడిచేటట్లు చూడాలి.

వరంగల్‌లో నేను మునిసిపల్ ప్రెసిడెంటుగా ఉన్నప్పటినుంచి వరంగల్‌లో ఆక్ట్రాయి డ్యూటీ వేయాలని తీర్మానం పాస్ చేశాము. ఈ డ్యూటీవల్ల హైదరాబాదుకు, సికిందరాబాదుకు ఆదాయం వచ్చినట్లు వరంగల్‌కు ఇంకా అయిదారు లక్షలు ఆదాయం వస్తుంది. Sanitation, Water supply- యిటువంటి స్కీములకు లోను అవసరం లేకుండా, అక్కడనే తగినంత ఆదాయం వస్తుందని అడిగాము. దానికొరకు ఇక్కడ ఆఫీసులచుట్టూ తిరిగితే రూల్సు తయారుకాలేదని, గవర్నరువద్దకు పోలేదని అంటారు. ఈవిధంగా మ్యునిసిపాలిటీల ఇన్‌కమ్ పెంచే ఉద్దేశం లేకపోతే ఎట్లా? ఏదో ఈసంస్థలు పాకెట్ సంస్థలుగా ఉంటాయి. పొలిటికల్ వ్యవహారాలకు అక్కరకు వస్తాయి అని అంటే అట్లాగే ఉంటాయి. ఇన్‌కమ్ (income) సమకూర్చుకు నేందుకు Octro duty వేసుకుంటామని కోరితే దానివల్ల ప్రభుత్వమునకు ఏమి నష్టము? అపోజిషన్‌వారు కొత్తపన్నులు వేయకూడదని అంటున్నారు. ఈడ్యూటీ మాత్రం ఎందుకని అంటారేమో. కాని నాకు ఇదివరకు ఏమిభావములున్నవో అవే వున్నవిగాని, నేను యిప్పుడేమీ మార్చుకోలేదు. మ్యునిసిపాలిటీయొక్క ఆర్థికస్తోమత పెరగాలంటే, శానిటేషన్ మొదలైన వసతులు కావాలంటే ఆదాయం పెరగాలి. Octroi duty అన్ని రాష్ట్రాలలోను ఉన్నది. ఒక్క మద్రాసులో లేకపోవచ్చును గాని మైసూరు, బొంబాయి, యు. పి., సి పి, మొదలైన రాష్ట్రాలలో ఉన్నది. హైదరాబాదు, సికిందరాబాదులలో కూడ ఉన్నది. వరంగల్‌లోకూడ వసూలు చేసేందుకు అనుమతించాలని కోరుతున్నాను.

గవర్నమెంటునుంచి వచ్చే ఆర్డర్సు ఒకదానికొకటి సంబంధంలేకుండ ఉన్నవి. తెలంగాణాప్రాంతంలో toll tax ఉన్నది. వరంగల్‌లో సంవత్సరానికి 73 వేలు వచ్చింది. బండ్లపైన, లారీలు మొదలైనవాటిపైన గేట్సు వద్ద fees collect చేస్తారు. ఈ మధ్యన ఒక ఆర్డరు issue చేశారు. లారీలపైన గవర్నమెంటువారే tax తీసుకొంటున్నారు. కనుక మ్యునిసిపాలిటీ వారు కలెక్టుచేయవద్దు అని న్యూస్ పేపర్సులో 'వస్తుంది. దానివల్ల' అక్కడ మ్యునిసిపాలిటీసుకు ఎవరూ టోల్‌టాక్సు చెల్లించరు. కంట్రాక్టర్సు మ్యునిసిపాలిటీసును వత్తిడి చేస్తారు. మ్యునిసిపాలిటీల నుంచి నష్టపరిహారం తీసుకొంటారు. వరంగల్ మ్యునిసిపాలిటీకి రు. 15 లు నష్టంవచ్చింది. ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఇక్కడ Inspector General of Local Administra-

tion తో మాట్లాడితే, రెండు మూడు మాసములయిన తరువాత దానిని సవరించారు. ఈ విధంగా ఆలోచించకుండ ఆర్డర్సు ఇష్యూ చేస్తే చాలా నష్టం వస్తోంది. Administration లో co-ordination లేకుండ నడుస్తుంటే మ్యునిసిపాలిటీలకు దెబ్బగా ఉన్నది.

ఇప్పుడున్న బ్లాక్సు పంచాయితీలు కాబోతున్నాయి. ఇంతవరకు అక్కడ మంచి పరిణామాలు రాలేదు. తెలంగాణాలో ఈ బ్లాకులలో మెజారిటీ ప్రాంతాలలో నామినేట్ చేయబడిన గ్రామాలనుంచి అయిదారువరకు పంచాయితీ కమిటీలు ఉండవచ్చును. నామినేషన్సు కూడ ఒక గ్రూపువారినే నామినేట్ చేస్తారు. ఈ పంచాయితీ ప్రెసిడెంట్సే బ్లాకు సమితులలో వస్తారు. ఈ పంచాయితీ సమితులలోకూడ వ్యవహారాలు అట్లాగే ఉంటాయని ప్రజలలో అసంతృప్తి కలుగుతోంది. Decentralisation లో ముందుకు పోయామని ఎస్. కె. డే. గారిచేత స్తుతింపజేసుకోవడం జరిగింది. వారికి ఇక్కడి పరిస్థితులు తెలియకపోవచ్చును. ఈ decentralisation గ్రూపు తత్త్వంతో చేయుటకు జరుగుతోందిగాని వేరుకాదు. అక్కడవున్న ప్రెసిడెంట్సుయొక్క అసమర్థత వల్ల అనేక అవకతవకలు జరుగుతున్నాయి. Administration సరిగా లేదు. Teachers వ్యవహారములో interference ప్రతివిషయంలో ప్రతినిత్యం జోక్యం చేసుకొనుటవల్ల అడ్మినిస్ట్రేషను పూర్తిగా దెబ్బతిన్నది. interference తగ్గించకపోతే అక్కడ administration ఏ. మాత్రం నడవదని చెబుతూ విరమిస్తున్నాను.

**Sri Gopal Rao Ekbote (High Court) :* Mr. Speaker, Sir, before I take up the points which I want to discuss in relation to Local Administration, I want to invite the attention of the Government to a request which was made last year to separate the Demand and the Major Head in the budget of the Local Administration. This year, I find, Demands Nos. 34 and 35 have been clubbed together under Major Head 57. In fact, the Local Administration Demand consists only of four items, and particularly the third item, 'Miscellaneous and Unforeseen charges' also includes some of the items which could have been separately shown in the Local Administration. Because of this inter-mixing, these two Demands had to be clubbed under one Major Head, but the result of such clubbing naturally is that the importance of Local Administration is not allowed to be sustained, as it ought to be. We all know that Local Administration is one of the major social services

and has a very important place of honour as far as social services are concerned. It is, therefore, natural that we should allot not only a separate Major Head, but a separate Demand, in order to bring out the total requirements of Local Administration in our social life. I would, therefore, request the Government to consider this request and try completely to separate this Local Administration, so that we will have an over-all picture of this subject and the various suggestions in the course of discussion could be effectively and profitably made.

Now, Sir, the first point which I would like to make is this. In the first Five-year Plan, the Local Administration or Local Bodies were very much neglected and then lot of criticism and suggestions followed that, being an important organization of the Government, it should be given a proper place, not only in drafting or preparing the blue-print of the Second Five-year Plan, but also for effectively participating in its implementation. In view of that demand, I find that in the Second Five-Year Plan, some of the schemes were drafted in which the Local Bodies were given some shares for its implementation, but even then, if we view the Second Five-year Plan as a whole, we cannot but come to the conclusion that the place of honour which ought to have been given to these Local Bodies as far as the preparation and implementation of the Second Five-year Plan was concerned was not to a very great extent satisfactory. As we are now in the wake of the Third Five-year Plan, we should emphasise again that a proper place should be given to the Local Bodies.

I would also invite the attention of the House to the fact that during the preparation of the Second Five-year Plan, all the Local Bodies were asked to submit their proposals as far as the urban areas were concerned. It is a fact, Sir, that in comparison with the rural area, urban area was to some extent neglected as far as the First and Second Five-year plans were concerned. This aspect of our economy has got to be emphasised as far as the Third Plan is concerned. In the case of Second Five-year Plan, various materials were collected from these Local Bodies in order to find out what their felt needs were and it is only on the basis of that that

the States had prepared their blue-print for inclusion in the Second Five-year Plan,§but unfortunately, as I said earlier, even in the Second Five-year Plan, all their felt needs or, a majority of them, could not be included for obvious reasons. This is, therefore, time when we should ask all the Local Bodies again to revise the proposals which they had sent for inclusion in the Second Five-year Plan and, after having collected this material, opportunity should be given to the Presidents of various Local Bodies to come together, discuss and draw out or prepare a blueprint of their own to be included in the Third Plan, because if we fail to emphasise this aspect much in advance, our case as far as Local Bodies are concerned, is likely to go by default.

The second point which I would like to place before the House for its consideration is that we find that in our State some of the Local Bodies were elected as far back as 1951 or 1952. It is more than 6 or 7 years that these bodies have been in office and are not asked to go to polls again in order to find out whether the voters still continue to have confidence in them. Now, Sir, for effectively running the democracy, it is absolutely necessary that these Local Bodies go to poll at every fixed periods in order to see that these bodies are kept active and energised, because their activity or energy practically reflects in the activity and energy of this august body. I would, therefore, suggest that in order to give firmer roots as far as Local Bodies are concerned, election should be held, so that not only the areas concerned will get new blood, new energy and new vigour, but it would also naturally be reflected as far as democratic bodies in the form of Parliaments and Assemblies are concerned. With reference to this, I would like to invite the attention of the House to a resolution very recently passed by the Congress Committee in Andhra wherein they have decided'not to participate as a political party in the coming elections to the village panchayts.' We all remember that Panditji has been insistently telling that if we want to build up democracy, it is wrong to think of building it up from the top, and that it must be built up from below, and that in order to effectively do it, it is very dangerous to allow the political parties to actively participate in the elections, particularly in village panchayts. I may

mention that as early as in 1954, it was decided, not only by the Local Bodies Conference, but also by the Local Bodies Ministers' Conference to issue a joint appeal in the name of the nation and request those who are concerned with village panchayat elections not to organise elections in village panchayats on the basis of parties. I was glad to find that PSP had readily responded to that request and had also come out with an open statement saying that as far as that political party was concerned they would not participate as a political party in elections of village panchayats. It is, therefore, time again as we are going to have shortly elections in village panchayats to reiterate our faith in this basic principle that, as far as village panchayats are concerned or village politics are concerned, it should be completely kept aloof from party strifes It has its own evil consequences on the over-all social, political and economic life of the villages, and if we want democracy to be developed properly, it is very much advisable to see that no political party participates on the basis of party as far as village panchayats are concerned.

The next point which I would like to place before the House for its consideration is with regard to the Corporations of Hyderabad and Secunderabad. You know, Sir, that during the course of last few years, Hyderabad Corporation has been getting over Rs. 10 lakhs as grant. This year, that grant has not been included in the Budget. After the formation of Vishala Andhra, the cities of Hyderabad and Secunderabad have assumed greater importance. With the formation of Hyderabed as the capital, these two Corporations are naturally faced with varied and complex problems, and it is for the State Government to go to their succour and help and see that those difficulties are removed. The Hyderabad and Secunderabad Corporations had to bring some new undeveloped areas within the ambit of their operation which naturally means that they have to give various types of civic amenities to these areas. Apart from that, various new localities within the area of the Corporation of Hyderabad and Secunderabad are also newly developing because of the inflow of population. Therefore, it is necessary to continue these grants for the coming few years in order to see that our capital develops on proper lines.

I am glad to find that the Master Plan for the city of Hyderabad has been prepared and it was inaugurated a few months before by our Governor, but I have been emphasising the necessity of merging these two Corporations in order to form a Greater Hyderabad and the Master Plan ought to have been prepared keeping in view the growing needs of the enlarged areas. It is only when we prepare a Master Plan for Greater Hyderabad, the scientific growth of the two cities, which are, in fact, part and parcel of one city, will have been properly ensured. Under Section 181 of the Corporations Act, it is obligatory on these two Corporations to place on the table of the House annually their audit reports and annual reports. In every April, the Commissioners of the two Corporations are expected under the Statute to prepare their audit report and through the Secretariat place them on the table of the House. This provision was included in the Corporation Act with a view to having some kind of check or control by this august body over the working of the Corporation. It provides us an opportunity to consider how the administration of these two very important Corporations in our State is being carried on. I would, therefore, request the Government to place these audit reports on the table of the House in order to provide us an opportunity to go through them, find out what progress these two Corporotians have made, examine their felt needs and provide them greater amenities so that their growth is assured.

The third point which I would like to place before the House is with regard to certain items so far as local bodies are concerned. The local bodies in our State have been functioning under different classfications. There are two enactments so far as these two areas are concerned. I was told last year that the question of integration of these two legislative measures is under the active consideration of the Government. I do not know how far the process of integration of these two enactments has gone ahead; but I would certainly wish that the question of integration of these two laws should not stand in the way of periodically holding the elections in both the areas in order to keep those bodies running on strong democratic foundations.

The other suggestion which I would like to place before the House so far as local administration is concerned, is that at the moment I find the Ministry of Local Administration has been shorn off of various items which essentially form part of Local Administration Ministry. If we trace the history of local administration, we find that orginally it had started with health and local administration. Subsequently, it was bifurcated and local administration was clubbed with housing, drainage, water works and several other schemes which naturally form part of local administration. But here, the Ministry of Local Administration has been shorn off of various other items which naturally form part of Local Administration Ministry. It is therefore worth while to consider the question of bringing back those itmes which have been removed from the purview of Local Administration Ministry so that we can get a very useful, profitable and overall ministry which will in an integrated manner look to the several needs of the people.

The last point which I would like to bring to the notice of the House is the necessity of bestowing more attention to certain schemes which form part of local administration, and those schemes are the removal of slums in the two cities of Hyderabad and Secunderabad. So far as Hyderabad is concerned, I might invite your attention, Sir, that there are more than 32 slums, and the schemes have been continuously and persistently sent to the Government of India to be included in the Plan. We are now in the second Five-Year Plan. Government has allowed about 20 crores for the removal of these slums in bigger cities. After the formation of this City as the Capital of the State, the condition of these slums has got worsened. It is therefore necessary that Government should give early and careful consideration for the removal of these slums in certain areas of the Hyderabad City. I was told that some schemes have been sent by the Government of Andhra Pradesh to the Central Government. I do not know what has become of them If the schemes have not been included, it must be impressed upon the Government of India that these slums in the city of Hyderabad particularly, have got to be removed. Similarly the question of supplying water and of drainage schemes to the newly

developed areas of Hyderabad should also receive consideration, because it is no good to have two kinds of discriminatory treatment. I would therefore request the Local Government Minister to go to the assistance of the Corporations of Hyderabad and Secunderabad and see that waterworks, electricity, drainage and other schemes are extended to the newly developed areas where those schemes have not been extended so far.

Thank you, Sir.

*శ్రీ వి. కూర్మయ్య (గుడివాడ - రిజర్వుడు) అధ్యక్షా, Local administration demand ను బలపరుస్తూ కొన్ని suggestions ప్రభుత్వానికి చేయదలచుకున్నాను దేశంలో democracy ని గ్రామ పంచాయితీల ద్వారా తీసుకు రావలసిన బాధ్యత మన ప్రభుత్వంపైన మన జాతీయనాయకులపైన ఉన్నది. గ్రామాలలో democracy ని అమలుపరచాలంటే పంచాయితీల పేరుతో కాకుండా మహాత్మాగాంధిగారి ఉద్దేశ్యం ప్రకారం ప్రతి గ్రామాన్ని village republic గా చేయాలి. ఈ మధ్య మనరాష్ట్ర శాసనసభలో పంచాయితీ సమితులకు జిల్లాపరిషత్తులకు సంబంధించిన బిల్లును గురించి మాట్లాడుకున్నాం. దానిని యిప్పుడు Select Committee కి పంపించారు. గాంధీగారు కలలు కన్నటువంటి గ్రామ పంచాయితీలకు మొన్న మనం disscuss చేసిన పంచాయితీ సమితులకు చాల వ్యత్యాసం ఉన్నదని నేను తలుస్తున్నాను. గ్రామాన్ని ఒక unit చేయాలి. మన భారతదేశం గ్రామాలతో కూడినటువంటి దేశం. దాదాపు 7½ లక్షల గ్రామాలు మనదేశంలో ఉన్నాయని తెలుస్తున్నది. గ్రామాన్ని పునాదిగా తీసుకున్నప్పుడు ఆ గ్రామం అంతాకూడ ఒకే unit గా తీసుకోవలసిన బాధ్యత, తీసుకోకపోయినట్లయితే తీసుకునేటట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. పంచాయితీల యొక్క ఎన్నికలు దాని composition అదంతా చూచినట్లయితే గ్రామాన్ని unit గా తీసుకోవలెననే విధంగా పంచాయితీ Act లో provisions ఏర్పాటు చేయబడలేదు. ఎన్నికల విషయంలో మన government యొక్క policy ఎలా వున్నదో ఒకసారి తమద్వారా సభ్యుల దృష్టికి తీసుకువస్తాను. ఇదివరకటి పంచాయితీ Act లో plural member constituencies పెట్టారు. Reserved seat ఉన్నచోట రెండు సీట్లు ఉండడానికి అవకాశం ఉన్నది. కాని ఒక గ్రామంలో రెండు వార్డులుగా చేస్తున్నారు. 7, 8 సీట్లు ఉన్నప్పటికి కూడ ఒక్కొక్క ward లో 4, 5 స్థానాలు కూడ ఉండేటటువంటి ఏర్పాట్లు పంచాయితీ చట్టంలో చేయబడి ఉన్నాయి. ఎందుకు చేయబడ్డాయో ఆ కారణాలలోకి

నేను వెళ్ళదలచుకోలేదు. అప్పుడు నేనుకూడ మంత్రిగానే ఉన్నాను. ఒక పంచాయితీలో reserved seat ఉన్నచోటతప్ప మిగిలినవార్డులలో plural member constituency ఉండవలసిన అవసరం లేదని చెప్పినప్పటికీ కూడ అప్పటి ప్రభుత్వం 3 సీట్లు 4 సీట్లు ఉండేటట్లు చేశారు. ఎన్నికలలో adult franchise వచ్చినది. మాలమాదిగలు labour అందరుకూడ ఏకమైపోతే ఆ చట్టం ప్రకారం president ఏకగ్రీవంగా ప్రజలందరిచేత ఎన్నుకోబడి ఉండాలి. అట్లా చేస్తే పంచాయితీబోర్డు Presidentలుగా advanced communities కాకుండా, minority communities మాలమాదిగలు వస్తారనే భావంతో అట్లా రాకుండా ఉండేందుకు ఒక్కొక్క ward లో 3, 4 seat లు ఉండేటట్లుగా ఆ పంచాయితీ చట్టంలో పెట్టారు. అదంతా examine చేసి అటువంటి injustice ఏమైన ఉన్నట్లయితే, కొన్ని కులాలవారే రావాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసినటువంటి provisions ను సవరించాలని తమ ద్వారా మంత్రివర్గానికి, శాసనసభకు మనవిచేసుకుంటున్నాను. 5% ఉన్నట్లయితే హరిజనులకు పంచాయితీలలో reserved స్థానం యివ్వాలని చట్టంలో ఉన్నది. 5% కాదుగదా 15% ఉన్న గ్రామాలలోకూడ హరిజనులకు స్థానాలు reserve చేయని గ్రామాలు నా దృష్టికి చాల వచ్చినాయి. మా జిల్లాలో బందరు తాలూకాలో కప్పలదొడ్డి అనే గ్రామం ఉన్నది. ఒక వార్డులో దాదాపు 70, 80మంది voters ఉన్నారు. అక్కడ హరిజనులకు పంచాయితీ seat reserve చేయలేదని, చేయకపోవడం చాల అన్యాయమని చెప్పుకొన్నప్పటికి వినలేదని వారందరు నాకు చెప్పారు. నేను కూడ ఒకసారి మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. ఎన్నికలు అయిపోయినాయి. ఇప్పుడు చేయడానికి సావకాశంలేదు. ఆ representation వచ్చే ఎన్నికలలో చేయమన్నారు. చట్టంలో reservation provision ఉన్నప్పటికి Local Officers reservation లేకుండా చేశారు. ఆ తప్పులన్నింటిని సవరించి, యికముందు యిటువంటి సవరణలు తీసుకొచ్చి ప్రజలకు న్యాయం కలుగజేయమని తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

ఉదయమే మన మంత్రిగారు Labour Demand మీద సమాధానం చెపుతూ Hyderabad, Secunderabad పట్టణాలను beautify చేయాలని అన్నారు. ఎవరైన పెద్దపెద్దవాళ్ళు, Commissoners, విదేశస్థులు వచ్చినప్పుడు పట్టణం అంతా మురికిపేటలతో ఉంటే మనకే చాల అవమానంగా ఉంటుంది. బాగుండదు. Capital కాబట్టి హైదరాబాద్, సికింధరాబాద్ పట్టణాలను బాగుచేయాలని చెప్పారు. చాల సంతోషం. ఒక్కసారి మంత్రులు గాని M.L.A. లు గాని హైదరాబాద్, సికిందరాబాద్ పట్టణాలకు దూరంగా ఉన్నటువంటి Labour quarters ను చూడండి. అక్కడ వాళ్ళకు electricity లేదు.

మంచినీటి సదుపాయాలు లేవు. ఆరోగ్యకరమైన పరిస్థితులు కూడ లేవు. అదే విధంగా గ్రామాలకు దూరంగా ఉండేటటువంటి స్కూలు శాలలకు రోడ్లు లేవు. Electricity లేదు. అక్కడ మంచినీళ్ళు కూడ లేవు. గ్రామాలను బాగుచేయా లనుకున్నప్పుడు, గ్రామాలు సౌఖ్యవంతంగా ఉండాలనుకున్నప్పుడు ఆ గ్రామం లో ఉండే హరిజనుల యిళ్ళను, Labour quarters ను చూసి, అక్కడ వారికి మంచి వసతులు, ఆరోగ్యకరమైన పరిస్థితులు కల్పించవలెనని పంచాయితీలకు instructions యివ్వమని ఒకవేళ వాళ్ళు ఆ instructions ను పాటించరని తెలిస్తే చట్టంలోనే అవి ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి తమ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

తరువాత లోకల్ సెల్ఫ్ గవర్నమెంటు చాలా ముఖ్యమైనదని చెబు తున్నాము. ఎప్పుడో రిప్పన్ కాలమునుండి ప్రజలకు ప్రభుత్వ పరిపాలన ఏ విధ ముగా ఉండాలో తరిఫీదు చేయడానికి వీలుగా వుండే సంస్థ యిది అని మేము అనుకున్నాము. అయితే హిందూదేశములోనుండి కులతత్వమును తీసివేయ లేము. హిందూదేశం caste-ridden country. అందుచేత కులతత్వం పోవా లంటే—నామటుకు నేను హరిజనుడిగా కోరేదేమంటే ప్రతీదానిలో నా భాగం నాకు రావలయునని కోరుతున్నాను. దానికి కారణం కులతత్వం వుండాలని కాదు. హరిజనులను ఉద్ధరించడానికే. హరిజనులను ఉద్ధరించడానికి ఈ ప్రభుత్వం పూనుకున్నది. చాలావరకు ఉద్ధరించింది కూడ. హరిజనులయొక్క రిప్రజెంటే షన్ సర్వీసెస్‌లో కావాలని కోరడంలో తప్పు లేదని నేను మనస్ఫూర్తిగా మొదటినుండి నమ్ముతున్నాను. లోకల్ సెల్ఫ్ గవర్నమెంటులో ఉద్యోగాలు ఏ విధముగా వస్తున్నాయి? పంచాయితీ ఆఫీసర్ల ఉద్యోగాలు గాని, ఎక్జి క్యూటివ్ ఆఫీసర్ల ఉద్యోగాలు గాని ఏ విధంగా వస్తున్నావో గమనించ వలసిందిగా కోరుతున్నాను. పబ్లిక్ సర్వీసెస్ కమీషన్ రూల్సు ఎందుకు దీనిలో అమలుపరచకూడదని అడుగుతున్నాను. ఒక జిల్లాబోర్డు టీచర్లనుగాని, గుమాస్తా లనుగాని ఎక్కడయినా సరే — హరిజనులు నూటికి ఒకరిద్దరుకంటె ఎక్కువ మంది లేరు సర్వీసెస్ కమీషన్ రూల్సును ఈ లోకల్ అడ్మినిస్ట్రేషన్‌కు కూడా వర్తింప జేయవలసినదిగా ప్రభుత్వాన్ని తమద్వారా కోరుతున్నాను ఎందు కంటె హరిజను లెంతోమంది పైకి వస్తున్నప్పటికి — ఆయా ఉద్యోగాలకు కావలసిన క్వాలిఫికేషన్సును పెంచుతున్నారు. ఒకప్పుడు యస్. యస్. యల్. సి. చాలు అన్నారు. తరువాత ఇంటర్‌మీడియెట్ అన్నారు. ఆ తరువాత బి. ఏ. అన్నారు. క్వాలిఫికేషన్ కావలసినదే. నిరుద్యోగ సమస్య వున్నప్పుడు యస్. యస్. యల్. సి.; బి. ఏ. కాండిడేట్సు యిద్దరూ వచ్చినప్పుడు బి. ఏ. కాండిడేటుకు ఉద్యోగము యివ్వవలసినదే. కాని, కొంతకాలమువరకు పూర్వపు

రూల్సు ప్రకారము హరిజనులకు రావలసినంత రిప్రజెంటేషన్ యిప్పించుటకు ప్రయత్నించవలసినదిగా ప్రభుత్వమును కోరుతున్నాను.

లోకల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటుకు, పంచాయితీబోర్డులకు లాభము చేకూర్చే నిమిత్తము యీ మధ్య ఒక జి. ఒ. ప్యాసు చేయబడింది. గత జి. ఒ. ప్రకారం 10, 12 ఏళ్ళనుండి ఫిషరీరైట్సు కోపరేటివ్ సొసైటీలకు యివ్వబడుతుండేవి ఆ యా గ్రామాలలోని పంచాయితీబోర్డులకు తగు ఆదాయం రావడంలేదనే సాకుతో వ్యవసాయశాఖా మంత్రిగారు (స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రిగారు కాదు) దానిని మార్పు చేయవలెనని ప్రయత్నించి యీ కొత్త జి. ఒ. ను తీసుకవచ్చారు. ఒకవేళ అంతగా అవసరమైతే లోకల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు ప్రయత్నించవలసింది పోయి, వ్యవసాయ శాఖా మంత్రిగారు యీ పనికి ఎందుకు పూనుకోనవలసివచ్చింది ? అయితే రైతులు చాలామంది అన్నారు. చేపలను పట్టుకునేహక్కు వీళ్ళకు యస్తే మీకు మేము ఓట్లు యివ్వం' అని. ఇదివరకు కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా వారు చేపలను పట్టుకొని అనుభవిస్తూ వుండేవారు. మీరు ఓట్లు యిచ్చినా, యివ్వకపోయినా యిది మా ధర్మం, మా కాంగ్రెసుపార్టీ ధర్మం. ముఖ్యంగా మనం వెల్‌ఫేర్ స్టేటు స్థాపనకు కోరుతున్నాము గనుక దీనికి నేను ఒప్పుకోను అన్నాను. నేను మంత్రివర్గమునకు మనవిచేసేదేమంటే - ఆ జి. ఓ. ను తిరిగి పరిశీలించండి. పూర్వం ఉన్న జి. ఒ. ను తిరిగి అమలులోకి తెచ్చేందుకు పయత్నించండి. ఒకవేళ యిప్పుడు ప్రభుత్వం పంచాయితీబోర్డుకు లీజుకు యిస్తే - పంచాయితీబోర్డు దానిని సబ్ - లీజుకు యిచ్చి అమ్ముకుంటుందా, లేదా ? అని అడుగుతున్నాను. సబ్-లీజుకు యివ్వకపోతే పంచాయితీబోర్డు ప్రెసిడెంటు చేపలుపడతాడా ? లేక మెంబర్లు చేపలు పడతారా ? అని కూడా అడుగుతున్నాను. దేశంలో 900 సొసైటీలున్నప్పటికి ఒక్క తాడేపల్లిగూడెం పంచాయితీబోర్డు కోరిందని జి. ఒ. ను, మార్చారంటే - ప్రజలయందు ప్రభుత్వమునకు ఎంత అభిమానముండో ప్రజలే గ్రహిస్తారని చెబుతున్నాను. ఆ జి. ఒ. ను మార్చాలి.

1920-30 ఆ ప్రాంతంలో అనుకుంటాను. విశాఖపట్నంలో, శ్రీభానోజీ రావుగారి యింట్లో డిప్యూటీ లేబర్ ఆఫీసర్ శ్రీ చెన్నా ధర్మారావుగారికి పాకీ పనివారల తరఫున మేమొక మెమోరాండమును సమర్పించాము. పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్లుచేత, మునిసిపాలిటీ ఛైర్మన్లచేత, జిల్లాబోర్డు ప్రెసిడెంట్లచేత ఒక రోజున స్కావెంజింగ్ చేయిస్తే బాగుంటుందని అందులో కోరాము. కాంగ్రెసు సిద్ధాంతముప్రకారం వారిచే ఒకరోజు ఆపనిని చేయించాలి. అందుకు నేను ఒప్పుకుంటున్నానని మహాత్మా గాంధీగారు అన్నారు. ఈ ఫిషరీరైట్సు

యిప్పుడు కావాలంటున్నారే మంత్రులు, యితరులు, మెంబర్సు—వీరందరితో ఒకరోజున పంచాయితీబోర్డు ఆధీనములలోని పాకీ దొడ్లను, రోడ్లను కడిపించే ట్లుగా యీ చట్టములో ప్రొవిజన్ ఎందుకు పెట్టకూడదు ? ఒకే కమ్యూనిటీ ఎల్లకాలము, శాశ్వతముగా పాకీ పనిని చేయాలనడం మంచిదికాదు ఈ విష యాన్ని గాంధీగారే చెప్పారు. మంత్రిపని చేయడం ఎంత సుఖమో, పాకీపని చేయడంకూడ అంతే సుఖమని అన్నారాయన. 'నేను పాకీపని యిస్తే పాకీపని చేయండి, మంత్రి పదవి యిస్తే మంత్రిపదవి నిర్వహించండి' అనికూడా అన్నా రాయన— 'The father of the nation'. ఆయన చెప్పిన సిద్ధాంతాలను మనం అమలు జరపాలి. డీసెంట్రలైజేషన్ పద్ధతి ప్రకారము పంచాయితీ సమితులను పెడుతున్నారు. పంచాయితీ సమితులకు మెంబర్లుగా ఎవరు వస్తు న్నారు ? పంచాయితీబోర్డు ప్రెసిడెంటు మెంబరు కావడానికి అవకాశముంది. హరిజనులకు రిప్రజెంటేషన్ పోయి, కో-ఆప్ట్ చేసుకుంటామంటున్నారు. కో-ఆప్ట్ చేసుకుంటారట. ఇది ఎంత వరకు న్యాయమో యోచించవలసినదిగా తమ ద్వారా మంత్రి వర్గాన్ని కోరుతున్నాను. ఒకవేళ ప్రభుత్వం nomination పద్ధతివద్దు అనుకుంటే— జస్టిసుపార్టీ వున్నప్పటినుండి nomination పద్ధతిని ప్రభుత్వం ఎదిరిస్తూనేవున్నది. హరిజనులకు హరిజనాభా నిష్పత్తిని బట్టి సమితులలో సభ్యత్వముండవలెను. కనుక దాని ప్రకారం వారికి indirect elections ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

ఇక-పంచాయితీ బోర్డులలోగాని, మునిసిపాలిటీలలోగాని వార్డులప్రకారం విభజిస్తున్నారు. ఒక్కొక్క వార్డులో 400 ఓట్లు వుంటాయి. ఒక్కొక్క వార్డులో, 70, 80 ఓట్లే వుంటాయి. హరిజనులు, యితర labour class వున్న వార్డులలో 400 ఓట్లు పెడుతున్నారు. Advanced Communities వున్న చోట 70, 80 ఓట్లు పెడుతున్నారు. ఈ విధంగా ఎందుకు జరుగుతున్నది ? వీరికి సీట్లు ఎక్కువ వస్తాయేమోననే భయంవల్లనే గదా యీవిధంగా జరుగు తున్నది ? ఓట్లను equal గా distribute చేయాలని నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎక్బోటేగారు ఒకవిషయంచెప్పారు. Sanitation కు సంబంధించిన department Local Administration లో కలిపివుంటే బాగుంటుందేమో ఆలోచించాలి. హరిజన చేరీల ప్రాంతాలలో ఎక్కువగా నక్కలు, పీతలు మొదలైనవి వుంటున్నాయి. వాటివలన ఆప్రాంతములలో రోగాలు ప్రారం భించి అవి గ్రామాలలోకి వ్యాపిస్తున్నాయి. పర్యవసానం గ్రామాలలో కలరా, మశూచికం ప్రవేశిస్తున్నవి. Public health, Local administration లో కలిపివుంటే ఈ విషయాలన్నీ త్వరగా సాధించుకొనడానికి వీలవుతుంది. ఎక్క

డయితే main గ్రామంలో రోడ్లువుండి ఆ మాలపల్లిలో లేవో, గ్రామంలో బావులువుండి మాలపల్లిలో వుండవో, గ్రామంలో పాఠశాలలుండి మాలపల్లిలో వుండవో అటువంటి గ్రామాల పంచాయితీబోర్డులను Supersede చేయడానికి పూనుకుంటే—ప్రజలు సంతోషిస్తారు. పంచాయితీబోర్డులు ప్రజలకు సక్రమంగా సేవచేస్తున్నదీ లేనిదీ ప్రభుత్వము ఎప్పటికప్పుడు గమనించాలి. పంచాయితీబోర్డు ఎన్నికలు అయినదగ్గరనుండి వారు ఎంతడబ్బు ఖర్చుపెట్టినదీ చూడాలి. కొన్ని రోడ్లను మొదలుపెట్టి ఆపివేస్తారు. కాని ఎప్పటికప్పుడు వేలరూపాయలు ప్రభుత్వంనుండి draw చేస్తూవుంటారు. ఇదంతా ఏవిధముగా ఖర్చుపెడుతున్నారు? ఈ విషయాలు రహస్యంగా వుండవలసిన అవసరంలేదు.

చేపలు, చెట్లు మున్నగునవి వేలంవేస్తారు ఆ డబ్బు P. W. D. లో ఆఫీసరులకు tea party లివ్వడానికీ, లంచాలు ఇవ్వడానికీ సరిపోతున్నది. గడ్డి వేలంవేసినా, చేపలు వేలంవేసినా, చెట్లు వేలంవేసినా హరిజనులకు ఒక దమ్మిడీ కూడా రావడంలేదు. ఏ గ్రామంలో చూచినాసరే, గ్రామ మొత్తం జనాభాలో 1/5 వంతు కంటె ఎక్కువమంది హరిజనులున్నారు. 1/5 వంతు జనాభా బాధలు పడుతూఉంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం మంచిదికాదు. మనది గాంధీగారిరాజ్యం. వారి శక్తివల్లనే మనకు రాజ్యం వచ్చింది. గాంధీగారి రాజ్యంలో పండిత జవహర్లాల్ నెహ్రూగారి ప్రధానమంత్రిత్వంలో మన ప్రజలు తిండికి, బట్టకు బాధపడవలసిన అగత్యం లేదు. పంచాయితీబోర్డు మంచినీళ్ళు ఇచ్చినా చాలునని, ఇవ్వమనీ నేను అడుగుతున్నాను. బెనారస్ హిందూ యూనివర్శిటీకి ఛాన్సలరుగా ఒక మహారాజుగారుండేవారు. అక్కడ convocation address ఇవ్వడానికి గాంధిగారు వెళ్ళినప్పుడు table మీద ఒక మంచినీళ్ళగ్లాసు ఉన్నది. అప్పుడు గాంధిగారు "పల్లెటూళ్ళలో ఇటువంటి మంచినీళ్ళు ఉన్న ప్రదేశాలులేవు: ఇక్కడ ఉన్నటువంటి ఛాన్సలరులు, ప్రో ఛాన్సలరులు మహారాజులు రత్నాలతో కిరీటాలు ధరించుకొని కూర్చున్నారంటే ఇవి పల్లెటూళ్ళలోని రైతుల రక్తపుబొట్లతో తయారైన ఆభరణాలే; పల్లెటూళ్ళలో ప్రజలకు త్రాగడానికి గ్లాసుడు మంచినీళ్ళుకూడ దొరకడంలేదు" అన్నారు. ఇక ఆ మహారాజాగారు మాట్లాడలేదు. ఆ యూనివర్శిటీకి వారు డబ్బు ఇస్తారుకాని, "ఆడబ్బుతో, ఆ మహారాజులతో నాకు పనిలేదు. నాకు కావలసినది నా దేశం, నా గ్రామాలు, నా ప్రజలు" అని చెప్పారు. గాంధిగారి శిష్యులమైన మనం గ్రామాలను సౌభాగ్యవంతమైనవిగా చేయాలి. ఈ సందర్భంలో చట్టాలలో ఏమైన లోట్లువుంటే సవరించి, సక్రమంగా అమలు చేయించాలని తమద్వారా మంత్రివర్గానికి మనవిచేస్తున్నాను. నేను ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ డి. నరసయ్య (ఎల్లందు - రిజర్వుడు) : అధ్యక్షా, ఈనాడు స్థానిక సంస్థలకు సంబంధించిన సమస్యమీద మంత్రిగారిచ్చిన ఉపన్యాసమును విన్నాను. ఈనాడు తెలంగాణాలోని చాలా గ్రామాలలో పంచాయతీల ఎన్నికలు జరుగబోతున్నాయని మంత్రిగారు చెప్పారు. దానితో పాటు ఇంతకుపూర్వం అక్కడ ఉన్న పంచాయతీలకు కూడ ఎన్నికలు జరుపుతామని చెప్పారు. 'ఎన్నికలు జరుపుతాము' అని అన్నందుకు ఒకరకంగా సంతోషంగానే ఉన్నది. కాని యీ సందర్భంలో ప్రజలకు అనేక అనుమానాలున్నాయి. ఈనాడు తెలంగాణాలోని పంచాయతీ ఎన్నికలను గురించి పరిశీలించేముందు జిల్లాబోర్డుల విషయం పరిశీలించవలసియున్నది తెలంగాణాలో nominated District Boards ఉన్నాయి. ఈనాడు ప్రభుత్వానికి ఏ సలహాఇవ్వవలసివచ్చినా ప్రజలకు ఏపని కావలసివచ్చినా ఆ జిల్లాబోర్డుల మీదనే ఆధారపడడం జరుగుతున్నది. పంచాయతీలకు ఎన్నికలు జరపడానికి ప్రయత్నంచేస్తామన్నారు. వాటిని groups గా విభజించారు. గ్రూపులుగా విభజించే సందర్భంలో గాని, వార్డులుగా విభజించే సందర్భంలో గాని ఆ proceedings చూచినట్లయితే ప్రజావ్యతిరేక పద్ధతిలోనే యీ వ్యవహారం జరిగిందని స్పష్టంగా తెలుస్తుంది. అసెంబ్లీకి గాని, పార్లమెంటుకు గాని delimitation చేసే సందర్భంలో అన్ని రాజకీయపార్టీలతో సంప్రదించడం, ఇతరుల అభిప్రాయాలను దృష్టిలోకి తీసుకోవడం అనేది మనదేశంలో సాంప్రదాయంగా ఉన్నది. కానీ పంచాయతీలకు సంబంధించి delimitation చేసే సందర్భంలో రాజకీయ పార్టీల సలహాలు తీసుకోకపోగా "మేము సలహాలు ఇస్తాము" అంటే కూడ నిరాకరించిన ఘటనలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాను delimit చేస్తున్నారు యీ సందర్భంలో అన్యాయాలుజరిగే అవకాశాలున్నాయి; కాబట్టి మా సలహాకూడ తీసుకోండి" అని నల్లగొండజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిఅయిన శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావుగారు కలక్టరుగారిని కోరినారు వారు పార్లమెంటు సభ్యులుగాకూడా ఉన్నారు. వారు వ్యక్తిగతంగా కలక్టరుగారికి letter వ్రాస్తే "మీకు అట్లాంటిఅవకాశం ఏమీ లేదు" అని జవాబుఇచ్చారు హుజూర్ నగర్ నియోజకవర్గ శాసనసభ్యుడి హోదాలో, అక్కడ తయారైన చిత్తు (draft) ను నేనుచూచి, దానిని సవరించమని వ్రాతపూర్వకంగా కొన్నిసలహాలు పంపించినాను. "మీతో సంప్రదించవలసిన అవసరంలేదు, ఇందులో మీకేమీ అవకాశంలేదు" అని శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావుగారికి వ్రాసిన ప్రత్యుత్తరమును నాకు forward చేశారు. దీనినిబట్టి nominated పంచాయతీబోర్డులో ఒక పార్టీకిచెందిన సభ్యులంతా కూర్చొని ఆలోచించడానికి అవకాశంఉన్నదికాని, ఇతర రాజకీయ పార్టీలు అందులోపాల్గొని సలహానివ్వడానికి అవకాశంలేదని తెలుస్తోంది. ఇందువల్లకలిగిన దుష్ఫలితాలను గురించి చెబుతాను. గ్రామాలను గ్రూపు

చేసేటప్పుడు ఆశ్చర్యకరమైన అక్రమాలు జరిగినాయి. వాటినిమార్చడంకోసం ఎంతప్రయత్నంచేసినా వీలులేకుండాచేశారు. ఈ సందర్భంలో నేను ఒకటి, రెండు ఉదాహరణలు మాత్రమే చెబుతాను. మిరియాలగూడెం తాలూకాలోని తడకమళ్ళ గ్రామంలో 1100 లేక 1200 ఓటర్లు ఉంటారు. అది చాలా పెద్ద ఊరు. దానికి మూడు, నాలుగు మైళ్ళదూరంలో 300 మంది ఓటర్లుఉండే ఒక చిన్నగ్రామం ఉన్నది. ఈ చిన్నవూరిని Village Centre గా చేశారు. దీనికి తడకమళ్ళ గ్రామమును కలిపినారు. ఈ విధంగా నల్లగొండ జిల్లాలో అనేకచోట్ల చేయడంవల్ల చాల యిబ్బందులు కలిగాయి. 1950 సంవత్సరంలో తెలంగాణాలో సాయుధ పోరాటం సాగుతున్న సందర్భములో అడవులలోని చిన్న చిన్న గ్రామాలలో నివసించే చెంచు జనులు మున్నగు వారిని లేవగొట్టి concentration camps ఏర్పాటు చేశారు. అదివరకు ప్రజలు నివాసం ఉండే చిన్న చిన్న గ్రామాలూ ప్రభుత్వదృష్టిలోకూడ లేకుండ చేశారు.' 1952 వ సంవత్సరములో శాంతియుత పరిస్థితు లేర్పడినాయి, ఎన్నికలు జరిగాయి. concentrations camps లోని ప్రజలు యథాప్రకారంగా తమతమ గ్రామాలకుపోయి, నివసిస్తున్నారు. ఈనాడు గ్రామాలకు గ్రూపులుచేసే సందర్భంలో వాటిని లెక్కలోకి తీసుకోలేదు ప్రభుత్వం. అక్కడ గ్రామాలు లేవనే చెబుతున్నది. అప్పుడు ఏర్పడిన concentration camps లో యిప్పుడు గుడిసెలు లేవు, ప్రజలులేరు. ప్రభుత్వంవారు మాత్రం వాటిని centres గా చేసి ఎన్నికలు జరుపుతున్నారు. తడక మళ్ళను గురించి కలెక్టరుగారి దృష్టికికూడ తెచ్చాము. అధికారులతో సంప్రదించాము. "ఇది ఏమిటి ఇంత అన్యాయం చేశారు?" అని వారిని అడిగితే "అంతా అయిపోయింది, ఇప్పుడు ఏమిచేయడానికీ అవకాశం లేదు" అని వారు చెప్పారు. గ్రూపులు చేయడంలోనే కాదు, వార్డులను విభజించే సందర్భంలోకూడ అనేక అక్రమాలు జరుగుతున్నాయి. ఏదో, ప్రభుత్వంవారు, ఆ జిల్లాబోర్డువారు సంప్రదించుకోడం, ప్రకటించడం తప్ప కనీసం "ఇది సరిగా లేదు, ఈ విధంగాచేస్తే బాగుంటుంది" అని సలహాలు చెప్పడానికికూడ ఇతర పార్టీలకు అవకాశంలేదు. పంచాయతీ బోర్డులలో యీవిధంగా జరిగే అక్రమానికి ప్రభుత్వమునకు కూడ బాధ్యత ఉన్నది. ఇటువంటి విషయాలు ఇక్కడ చర్చించడానికి వీలులేదు, మేము నిష్పక్షపాతంగానే ఉంటున్నామని అనేకసార్లు చెబుతూ ఉంటారు. ఇట్లాంటి అన్యాయాలు, అక్రమాలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. 'ఎందుకు వచ్చిన తలకాయనొప్పి?' అనుకుంటే ప్రయోజనంలేదు. ఇది కేవలం ruling party interests లో జరుగుతున్న పని తప్ప, ప్రజాస్వామికాన్ని మంటకలిపే పద్ధతితప్ప మరొకటి కాదని మేము దృఢమైన అభిప్రాయాన్ని కలిగియున్నాము. మా సలహా లన్నింటినీ అంగీకరించవలసిన అవసరంలేదు;

కనీసం స్వీకరించండిఅని వ్రాతమూలకంగా చెప్పినా కూడ వినకపోతే తరువాత జరిగే అక్రమాలకు బాధ్యత ప్రభుత్వానిదేతప్ప మరొకరిదికాదు. Wards విభజించే విషయంగురించి యింతకుముందు మామిత్రులు ఒకరు చెప్పారు. wards విభజించడంలో reserved seats కోసం double member constituency లు ఏర్పాటు చేయడమనేది ఒక పద్ధతిగాఉన్నది. ఓటర్ల సంఖ్యను బట్టి wards ను విభజించవలెనని 250 అని ఒక సంఖ్యను నిర్ణయించారు. Double Member Constituency ఉన్నచోట, Single Member Constituency ఉన్నచోటకూడ 250 మంది ప్రజలు ఓటుచేసి ప్రతినిధులను ఎన్నుకోవలసిన పరిస్థితి ఉన్నది.

ఇదిఒక్కటే బండ సూత్రము పెట్టారు. దీనిప్రకారము reserved seatకు reserved voters మాత్రమే ఎన్నుకోవాలిగాని ఆచరణలో మాత్రము reserved seat కోసము కేటాయించిన వార్డులను యితర general వార్డులతో కలుపుచున్నారు. ఇక general wards ను reserved seat కు కేటాయించారు. ఈ రకమయిన అక్రమాలు జరుగుతున్నాయి. వీటన్నింటిని సరిదిద్ది యిటువంటివి లేకుండా చేయాలని మంత్రిగారిని నేను కోరుచున్నాను. పంచాయితీచట్టము వచ్చినతరువాత ఇంతవరకు ఎన్నికలు జరుపలేదు. పంచాయితీ ఎన్నికలకు 10 రూపాయలు nomination రుసుమువుండెను. దానిని యిప్పుడు 20 రూపాయలకు పెంచినారు. దీనిని సవరించి ఎప్పటివలె 10 రూపాయల రుసుము వుంచాలని కోరుచున్నాను. Rules లో ఇంకొక విషయము చెప్పారు. Reserved seat కు నిలబడే అభ్యర్థులు Magistrate వద్ద declaration తీసుకొని రావలసివుందని నిబంధనఒకటి చెప్పారు. కోయప్రజలకు, హరిజనులకు ఇది సాధ్యము అవుతుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించుచున్నాను. ఓటరు లిస్టులో అతనిపేరున మోదు అయివుండగా మళ్ళీ Magistrate దగ్గరకువెళ్ళి declaration యివ్వాలని అనడము సబబుకాదు.

మరొక విషయ మేమంటే ప్రతిసంవత్సరం బడ్జెటులో మా నల్గొండ జిల్లాలోనిభువనగిరి మ్యునిసిపాలిటీ నీటిసౌకర్యముకొరకు కొంతడబ్బు కేటాయించడమేగాని 3 సంవత్సరములు ఆ డబ్బు ఖర్చుకాకుండా lapse అయిపోతున్నది. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి అనేకసార్లు తెచ్చాము. విజ్ఞప్తులు పంపించుకుంటున్నారు. గాని యీ scheme మాత్రం అమలు జరుగ లేదు. ఈనాడు మ్యునిసిపాల్టీలు గ్రామపంచాయితీలస్థితి చూస్తే మనకు చాలా విచారకరమయిన పరిస్థితులు అగుపడతాయి. మాజిల్లాలో పంచాయితీ బోర్డులకు ఎన్నికలు జరిగాయి, అవి జరిగి కొన్ని నెలలు అయినప్పటికి కొన్ని పంచాయితీలకు ప్రెసిడెంట్ల ఎన్నిక జరిపించకుండా వున్నారు. అట్లాగే ఎక్కడయినా

ప్రసిడెంట్లు ఎన్నిక జరిగి కొత్తవారు ఎన్నుకొనబడితే, పాత ప్రెసిడెంట్లు కొత్తగా ఎన్నుకొన బడినవారికి రికార్డు అంగజేయక చాలా అవస్థలు పెట్టుతున్నారు. ఈతగాదాల పరిష్కారానికి మంత్రులు వరకు వెళ్ళుతున్నారు అట్టి అక్రమచర్యలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకొనడానికి వీలులేకుండా యిప్పటి administration నడుస్తున్నది. ఉదాహరణకు Khammammet పంచాయితీలో ప్రెసిడెంటు ఎన్నిక మంత్రుల వరకు వచ్చింది. ఇప్పుడు మళ్ళీ ఎన్నికలు జరుపబోతున్నారు ఇలా ఎందుకు జరుపవలసివస్తుందో నాకు చాలా అనుమానముగా వుంది. మంత్రిగారు చెప్పిన సమాధానము నాకు సంతృప్తికరముగా లేదు. అసలు యీ పంచాయితీ ఎన్నికలు జరుపుతారా అనే అనుమానము ప్రజలలో కలుగుతున్నది. అందుచేత మంత్రిగారు ఈవిషయాన్ని clear చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. అసలు ఎన్నికల తేదీలు చాలా పొడిగించి, దీనికి Assembly యే కారణమని చెప్పుతున్నారు. యీ ఎన్నికల సందర్భంలో యితర పార్టీలవారు బహిరంగసభలు పెట్టుకోనివ్వకుండా ruling party వారు కర్రలు మొదలగునవి తీసుకొని గ్రామాలలో చాలా అవినీతికరముగావ్యవహరిస్తున్నారు. ఒకప్రక్క మహాత్మాగాంధీకి జై, అహింస, అంటూనే రెండవప్రక్క యీవిధముగా ప్రవర్తిస్తున్నారు మొన్ననే శ్రీరావి నారాయణ రెడ్డిగారు మీటింగులో రాళ్ళు విసరినారు. పోలీసులు అక్కడ ఉన్నప్పటికి దానిని నిరాకరించలేదు. పోలీసు సబ్ యిన్స్పెక్టరు కూడ అక్కడ హాజరులో వున్నాకూడా ఎచర్య వారిపై తీసికొనలేదు. ఆరాళ్ళు తీసుకొనివెళ్ళి I. G. P. గారికి చూపెట్టి యీరకముగా జరుగుతున్నదని ఉదాహరణలు కూడ యిచ్చినప్పటికీ కూడ ఎట్టి చర్యలు తీసుకొనబడకపోవుటచేత బహిరంగసభలు జరుపుకొనడానికి అవకాశము లేకుండావుంది. రాబోతున్న పంచాయితీ ఎన్నికలలో ఇటువంటి అక్రమచర్యలు ruling party వారు చేయకుండా ప్రభుత్వము శాంతి భద్రతలను కాపాడాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వడమలపేట్): అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండు స్థానికస్వపరిపాలనకుసంబంధించినది. పూర్వకాలములో పరిపాలితులకు పరిపాలకులకు సంబంధం లేనప్పుడు ఆ ప్రభుత్వము వేరు. స్థానికపరిపాలన వేరు. ఇప్పుడు ప్రభుత్వము గ్రామాదులలో వున్నది. గ్రామాలను మినహాయించితే అసలు ప్రభుత్వమే లేదు. మనదేశానికి సంబంధించినంతవరకు ఇది నిజము. మనకు స్వతంత్రము వచ్చి పది సంవత్సరము అయింది. మన ప్రభుత్వము అని మనము అనుకున్నప్పుడు గ్రామాదులలో యీ ప్రభుత్వము ఏ విధముగా వ్యవహరిస్తున్నదో అనే వాంఛ మనకందరకు వున్నది. మా జిల్లాకు సంబంధించినంతవరకు 1947 వ సం. లో **Firka Develop-**

ment Scheme అని ప్రప్రథమముగా ... శే. ప్రకాశంగారు ... ప్రారంభము పెట్టినారు. అందులో మా జిల్లాలో ... నారి ఫిర్కా యీ development scheme క్రింద తీసుకున్నారు. అప్పటినుంచి యిప్పటికి సుమారు 12 సంవత్సరము లయింది. యీ 12 సంవత్సరములలోను అవిరళకృషి జరిగింది. నే నెందుకు యీ విధముగా అన్నానంటే, ఆ ఫిర్కానుంచి వచ్చినవాళ్ళు తమకు బావులు లేవని, రోడ్లు లేవని, చెరువులు లేవని ఫిర్యాదులు చేస్తున్నారు అంటే యీ 12 ఏళ్ళనుండి కొత్త కొత్త పనులు ఎన్నో ప్రారంభించబడినా ఆ ప్రాంతములో లక్షల రూపాయలు ఖర్చుచేశారు ... గా అభివృద్ధి అంతా విస్మరించి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడుతున్నారు. కాబట్టి యీ స్థానిక స్వపరిపాలనా శాఖకు స్థానిక స్వపరిపాలన అన్న పేరు తీసివేసి గ్రామ పంచాయతీల అని గాని లేక మరే పేరయినా సరిపోయేది పెట్టవచ్చునేమో ఆలోచించవలసినదని నా అభిప్రాయము ఇటువంటి అతృప్తిని పోగొట్టడానికి గ్రామాలలో ఏవిధమయిన మార్పులు తీసుకొనిరావాలి అన్నది ఒక ముఖ్యమయిన విషయము ప్రభుత్వమువారు యీ సందర్భములో తీవ్రముగా ఆలోచన చేస్తున్నట్లుంది. నాకు తెలిసినంతవరకు దీనికి ఒక్కటే మార్గము కలదు. ఇప్పుడు రాబోతున్న గ్రామపంచాయితీ సమితులు, జిల్లాపరిషత్తులు బిల్లు అమలులోనికి రాగానే, ప్రజలు తమంతట తామే, ప్రభుత్వము ప్రజల యోగక్షేమాలకై పని చేస్తున్నదని తెలుసుకొనగలరు ఇట్టి సదభిప్రాయము ప్రజలలో కలగాలంటే యీ బిల్లులు ఎంత త్వరలో మన ఎదుటకు శాసనమయి వచ్చి ఆచరణయోగ్యమవుతవో అంత మంచిదని నా విశ్వాసము ఆ బిల్లు తొలిసారిగా ప్రతిపాదించినటువంటి మంత్రిగారు యిప్పుడా పదవిలో లేరు. ఆ సెలెక్టుకమిటీ చేసిన పని కూడా సగమువరకే అయినది అందుచేత యీ కమిటీ సమావేశము త్వరలోనే జరిపి బిల్లును final రూపములో శాసనసభలో త్వరితగతిని ప్రవేశపెట్టవలసినదిగా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ బిల్లును మనము శాసనముచేసి అమలుపరిస్తే ప్రస్తుతము గ్రామాలలో వుండే అభిప్రాయము మారి ప్రభుత్వము తమద్వారానే నడుపబడుతున్నదని గ్రామాలలోని ప్రజలు సదభిప్రాయము కలిగి వుంటారని, యిందుకు ప్రభుత్వము ప్రయత్నము చేయాలని కోరుతున్నాను.

ఎందుకంటే ఎంత సామర్థ్యం ఉన్నప్పటికీ హైద్రాబాదులో కేంద్రమైన స్థానంలో ఒకమంత్రి కూర్చొని ఈ 20 జిల్లాలలోఉండే గ్రామాలన్నిటికీ కావలసిన కార్యాలను ఇక్కడనుంచే జరపడం అసాధ్యమైన విషయం; జరుగదు. ప్రభుత్వం చేస్తున్నపనుల్లో తాముకూడా భాగస్వాములమనీ, ఈగ్రామం మనది, మనగ్రామానికి కావలసిన పనులను మనచేతులమీద మనం చేస్తున్నాము

అనేభావం గ్రామాలలో ముఖ్యంగా రావాలి. అది రావాలంటే ఈవిధంగానే కావాలి కాని వేరేమార్గం లేదు. పంచాయితీ సమితులను ఏర్పాటుచేసి, ప్రభుత్వం అనుకొన్నప్రకారం రు 10-15 లక్షలు వారికిచ్చి మీ, మీగ్రామాలలో మీకు కావలసినపనులు మీరే చేసుకోండి, మాకు ఎట్టిఆక్షేపణ లేదు; యింతదూరం హైద్రాబాదుకుగాని, మంత్రులవద్దకుకాని రానవసరంలేదని చెప్పి, వారికి ఆ అభిప్రాయం కలిగించడం అవసరం. ఈ అభిప్రాయాన్ని వారిలో ఎంతత్వరగా కలిగిస్తే అంతమంచిదని వారికి మనవిచేస్తున్నాను. ఈ పంచాయితీ సమితులన్నీ Blocks ఉన్నచోటనే ఏర్పడుతున్నాయని చెప్పారు. అన్నిచోట్ల Blocks ఏర్పడటానికి ఇంకా 4-5 సంవత్సరాలు పడతాయని ప్రభుత్వం చెప్పినవాటినిబట్టి అర్థమౌతోంది. Blocks ఉన్న ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడం, అప్రక్కనే Block లేని ప్రాంతంలో జరక్కపోవడంచేత అక్కడి ప్రజలలో నిరుత్సాహం, ఆందోళన కలుగుతోంది. Blocks వచ్చినాసరే, రాకపోయినాసరే, Blocks లేని చోట్లకూడా, అంత విశేషంగా కాకపోయినా, కొద్దో, గొప్పో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నం చేయాలని నాయొక్కమనవి. ఈపంచాయితీ సమితులు ఏర్పడి 40-50 మంది సభ్యులతో ఒక Block Committee వచ్చి, దాని ద్వారా పనిచేయకపోయినా, Blocks లేనిచోట్ల ఉన్నఅధికార్లను—తహశీల్దార్లనో, డిప్యూటీ తహశీల్దార్లనో—ఉపయోగించి, అక్కడఉండే ప్రజలకు కొంచెం ప్రాతినిధ్యంఇచ్చి, చిన్నచిన్న కమిటీలను ఏర్పాటుచేసి, వాటి స్వాధీనంలో కొంతడబ్బు పెట్టి Block Committees వచ్చేవరకూ అప్రాంతంలో కూడ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవలసిందిగా ఏర్పాటుచేస్తే బాగుంటుంది. అక్కడ పనులు జరుగుతున్నాయి, మాకు లేవనే అభిప్రాయం గ్రామాలలో చాలా తీవ్రంగా కనిపిస్తోంది. వారిలో ఈఅభిప్రాయం ఉండటం సహజం. దేశంమొత్తంమీద కార్యక్రమాలుచేస్తేనే అందరకూ తృప్తిగా ఉంటుందికాని, లేకపోతే ఇంకో10—15 సంవత్సరాలలో మీ turn వస్తుంది, అప్పటివరకు ఆగండంటే. అప్పటివరకు వేచిఉండేస్థితిలో ప్రజలులేరు. ఈరెండు విషయాలను ముఖ్యంగా గమనించి ప్రభుత్వం శ్రద్ధతీసుకొని పనిచేస్తే మనరాష్ట్రంలోని 20 జిల్లాలలో బ్లాకులుఉన్నా లేకపోయినా తమగ్రామాలలోకూడ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయనే అభిప్రాయం వారిలో కలిగి ఒకవిధమైన సంతృప్తి కలుగుతుందని నా అభిప్రాయం.

ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు తగినంతడబ్బు కేటాయింపబడిందా? లేదా? అనేదిప్రశ్న. 20 జిల్లాలకు రు 69 లక్షలు ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఎట్లా సరిపోతుందో నాకు తెలియకుండా ఉంది. బ్లాకు

ఒక్కొక్కింటికి రు 12 లక్షలు చొప్పున ఇచ్చినా ఈ మొత్తం సమూర్తిం సరిపోదు.

ఆర్థికమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి). బడ్జెట్‌లో ఉన్నదానికి, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధం ఏమీలేదు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజు . దానికీ, దీనికి సంబంధంలేదంటున్నారు. చాలామంచిది. కాబట్టి దానిని గమనించవలసిందిగా వారిని (మంత్రిగారిని) ప్రార్థిస్తున్నాను. Blocks లో జరుగుతున్న పనులన్నీ contractors కు ఇవ్వకపోయినా. contract పద్ధతిలోనే జరుగుతున్నాయి. ఇప్పుడు పని పూర్తిచేసిన తరువాత దానికి ఖర్చయినదానిలో సగంఇస్తామని ప్రభుత్వంవారు చెబుతున్నారు. కంట్రాక్టరుఅయితే లాభాన్ని అభిలషించి పనిచేసేవాడు గనుక తాను స్వంతంగా డబ్బు అప్పోసప్పోచేసి తీసుకొనివచ్చి, ఖర్చుచేసి వచ్చే లాభాలను అనుభవిస్తాడు. ఈ విధంగా కాకుండా ఈనాడు జరుగుతున్న పద్ధతిప్రకారం ఒక గ్రామంలో వెయ్యిరూపాయిలపనిఉంటే ఆ గ్రామంలోని పెద్దమనిషిచేతికి సగంసొమ్ముఇచ్చి కార్యక్రమాలు సాగించమంటే బాగుంటుంది. ఆ ఇచ్చిన సొమ్ము సక్రమంగా వినియోగం అవుతున్నదా ? లేదా ? అని ప్రభుత్వ ఉద్యోగులద్వారా పరిశీలన చేయించుకోవచ్చు. ఈవిధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

స్థానికపరిపాలనను ఎవరిద్వారా సాగించాలో ప్రభుత్వంకూడా ఒక నిర్ణయానికివచ్చింది కాబట్టి ఆచట్టాన్ని త్వరగా తీసుకొనివచ్చి అమలులో పెడితే మనకు బాధ తొలగిపోతుందని నేను ఆశిస్తున్నాను. అప్రకారం ప్లానింగ్ విషయంలో చట్టాన్ని త్వరగా అమలుకు తీసుకొనిరావాలని ప్రభుత్వంవారిని కోరుతూ నేను ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ జె. బి. ముత్యాలరావు (గజ్వేల్ - రిజర్వుడు) : అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ప్రవేశపెట్టిన స్థానిక స్వపరిపాలనా డిమాండును, నేను బలపరుస్తున్నాను. మంత్రిగారు మాట్లాడుతూ సికింద్రాబాదు, హైద్రాబాద్ కార్పొరేషన్లను కలిపే విషయంలో ఒకసూచనచేశారు.

*(Srimathi T. Laxmikanthamma in the Chair.)*

వెనుకటి హైద్రాబాద్ ప్రభుత్వంకూడా ఈ రెండు Corporations ను merge చేయాలనితీవ్రంగాప్రయత్నంచేసింది. అప్పుడుకూడా నేనుశాసనసభ్యుణ్ణే. ఈ విషయంలో అప్పుడు జరిగిన చర్చలలో నేను participate చేసే భాగ్యం నాకు కలిగింది. అప్పుడు నేను సికింద్రాబాద్ నుంచి ఎన్నుకోబడిన సభ్యుణ్ణిగా ఉంటిని, అసెంబ్లీలో చాలామంది సభ్యులు ఈ merger ను వ్యతిరేకించారు.

ప్రజాభిప్రాయం తెలుసుకొనుటకు వేసిన Select Committee లో నేను కూడా సభ్యుడుగా ఉండి ప్రజాభిప్రాయాన్ని సేకరించాను ప్రజాభిప్రాయాన్ని గమనించి, అప్పుడు ముఖ్యమంత్రిగానున్న బూర్గుల రామకృష్ణారావుగారు, అప్పుడు merge చేస్తే సమంజసంగా ఉండదుగనుక, దానికొరకు చట్టంలో ఒక చిన్న సవరణను తీసుకొని వచ్చినారు. House యొక్క information కొరకు ఆ సవరణను మీ ఎదుట పెట్టదలచాను. దానిలో ఈ విధంగా ఉంది

"హైద్రాబాద్, సికింద్రాబాద్ కార్పొరేషన్లు రెండూ కలిసి 3/4 మెజారిటీతో అంగీకరిస్తే ఈ రెంటినీ కలిపివేయాలి."

ఇప్పుడు అదే చట్టంలో ఏదో సవరణను తీసుకొనివచ్చి ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా చేయడం మంచిదికాదు. సికింద్రాబాద్ ప్రజలు దీనిని మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. హైద్రాబాద్ ప్రజల విషయం నేను చెప్పలేను సికింద్రాబాద్ కార్పొరేషన్ శానిటేషన్, హెల్తు, రోడ్సు మొదలైన విషయాలలో చాలా సక్రమంగా పనిచేస్తోంది. మంచి కార్పొరేషన్‌గా ఉండి దానిని హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలిపి కలకత్తాలాగ చేస్తామనడం న్యాయం కాదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి . మంత్రిగారు తమ ఉపన్యాసంలో సికింద్రాబాద్‌లో రోడ్లు బాగాలేవు కాబట్టి హైద్రాబాద్‌లో కలుపుతున్నామని ఎక్కడా చెప్పలేదే ‘

శ్రీ జె. వి. ముత్యాలరావు : చెప్పలేదు కానీ నేను చెప్పుకొంటున్నాను సికింద్రాబాద్ ప్రజలంగరు విశాలాంధ్రను బలపరచినవారే. S.R.C Report లో ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా వెళ్ళరాదనే విషయం ఉన్నదనుకొంటాను. ఆ report లో "Larger states and smaller local bodies should be formed" అని ఉంది. దానిలో ఆ విధంగా ఉండగా ప్రభుత్వానికి ఇంత తొందరగా merge చేయవలసిన అవసరం ఏమి వచ్చిందో నాకు అర్థం కావడంలేదు. బయటిదేశాలనుంచి వచ్చినవారుకూడా సికింద్రాబాదు పరిశుభ్రముగా ఉంటుందని పొగడుతున్నారు. ఇంత చక్కగా పనిచేసే దానిని, ప్రజలు వ్యతిరేకిస్తున్న ఈ merger ను వారి నెత్తిమీదైన రుద్దడానికి ప్రయత్నించడం మంచిదికాదు, కాబట్టి ఈ merger కొరకు ఎట్టి చర్యలు తీసుకోవద్దని మనవి చేస్తున్నాను

*శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) : అధ్యక్షా ముఖ్యంగా పంచాయతీలకు భూమిశిస్తు నుంచి కొంత ఆదాయాన్ని సమకూర్చే విషయంలో ప్రభుత్వం సుముఖంగా ఉన్నందుకు నేను అభినందిస్తున్నాను. అతిత్వరలోనే ఈ నిర్ణయం

చేయాలని ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. పంచాయితీలకు, మునిసిపాలిటీలకు సంబంధించి సహకారపద్ధతిమీద ఒక Financing Bank ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా ఆలోచిస్తున్నట్లు పత్రికలలో వార్తలు వచ్చాయి. సహకారపద్ధతిపై "Financial Bank"ను నిర్మాణంచేయడానికి అభ్యంతరా లున్నట్లయితే, Indian Companies Act ప్రకారంకాని, లేక ప్రత్యేక చట్టప్రకారం కాని అలాంటి బ్యాంకు నిర్మాణం చేయడానికి ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందో బోధపడటంలేదు. ఈ వేళ పంచాయితీలకు మున్సిపాలిటీలకు రు 10 లు అప్పు కావలిస్తే పూర్తిగా ప్రభుత్వంమీద ఆధారపడవలసివస్తుంది. ఈలాంటి Financing Bank నిర్మాణం చేస్తే వారికి ఈనాడు ఇతర investments గా ఉన్న దాదాపు రు 90 లక్షలను ఈ Bank వాటా ధనంగా ఉన్నట్లయితే, వారికి కావలసిన ధనాన్ని సమకూర్చుకోవడానికి అవకాశాలు ఏర్పడతాయి. కాబట్టి ఈ Bank ను సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

ఇంతకుముందు మన పెద్దలు ధర్మయ్యగారు చెప్పిన రెండు విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని రాదలచాను. గ్రామాలలోని చెరువులను పంచాయితీలకు కౌలుకు ఇవ్వాలని వ్యవసాయమంత్రి తిమ్మారెడ్డిగారు పట్టు పడుతున్నారు. ఇది న్యాయం కాదు వాటిని పంచాయితీల స్వాధీనంచేస్తే వారు గ్రామంలోనివారికి రు. 4 లకు ఇస్తే వాళ్ళు వ్యాపారం చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. Social welfare పేరున పేదవారందరికీ ఏదయినా సదుపాయం కలిగించాలనేది ప్రభుత్వ దృక్పథమైనట్లయితే ఈ రోజు గ్రామాలలో ఉండే చేపలు పట్టేవారికి సరాసరి చెఱువులను కౌలుకు ఇచ్చేవిధానం అమలులో ఉండవలసిన అవసరం ఉన్నది.

స్థానిక స్వపరిపాలనా శాఖవారు రజకులకు ప్రత్యేకంగా ఒక చెరువును ఏర్పాటు చేయవలసి ఉన్నది. అది గ్రామానికి సంబంధించిన విషయం కాబట్టి, స్థానిక స్వపరిపాలనా శాఖవారు ఒక జి. ఓ ను జారీచేసినాకూడా స్థానికంగా ఉండే పంచాయితీలు వాటిని అమలు జరపడంలేదు. కాబట్టి ప్రభుత్వం వీటిని గురించి శ్రద్ధ తీసుకోవాలని చెబుతున్నాను.

పంచాయితీలకు సంబంధించిన అచ్చుపనులను Hoe & Co లేక హైద్రాబాద్‌లో ఉండే ఏ పెద్ద కంపెనీకో ఇవ్వడం జరుగుతోంది. ప్రతి జిల్లాలోనూ 2-3 వందల పంచాయితీలు ఉంటున్నాయి. గుంటూరుజిల్లాలోనే 8-9 వందల పంచాయతీలు ఉన్నాయి. ప్రతి పంచాయితీచేత రు. 1-2 వందలు వాటాగా వేయిస్తే ప్రతిజిల్లాలోను ఒక Co-operative Press ను ఏర్పాటు

చేయడానికి అవకాశం ఉంది. దీనినిగురించి ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచించాలని కోరుతున్నాను.

పంచాయితీబోర్డులలో పనిచేసే స్వీపర్సు, స్కావెంజర్సు, లైటర్సు మొదలైన తక్కువ జీతగాళ్ళకు రు 10, 15 లు అప్పు కావాలంటే గ్రామాలలో దొరకటం కష్టంగాఉంది. కాబట్టి ఒక ఫిర్కానో, తాలూకానో, ఒక unit గా తీసుకొని పంచాయితీలలో పనిచేస్తున్న యావత్ సిబ్బందికి ఉపయోగపడునట్లు Co-operative Credit Societies ను ఏర్పాటు చేయాలి. వారి జీతాలను ఆధారం చేసుకొని Co-operative Central Bank కాని State Co-operative Bank కాని అప్పులు ఇచ్చి, తిరిగి వారిజీతాలలో నెలకు రు 4, 5 లు చొప్పున బాకీలు చెల్లుబాటు పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ పరపతి సౌకర్యం తప్పకుండా వారికి కలుగచేయాలని కోరుతున్నాను.

పంచాయితీలు, మున్సిపాలిటీలు చేసే road and minor irrigation works; execute చేయుటకు labour co-operative societies ను ప్రోత్సహించాలని పైనుంచి ఎంతచెబుతున్నప్పటికీ ఆలాంటివి ఎమీ జరగడంలేదు. కాంట్రాక్టర్లకే యివన్నీ ఇవ్వబడుతున్నాయి. ఆ విధంగా కాకుండా ప్రతి పంచాయితీలోను ఒక labour co-operative society ఏర్పడునట్లు చేసి, దానికే పంచాయితీపనులన్ని అప్పగిస్తే, ఆ కార్మికుల అభివృద్ధికి ఎంతో సహాయం చేసినవారం అవుతాము. పంచాయితీలు తమకు కావలసిన వస్త్రాలను కొనవలసి వచ్చినపుడు చేనేతబట్టలనే కొనవలసిందిగా జి. ఓ. ఉన్నది. కానీ దానిని ఎవరూ ఖచ్చితంగా అమలు జరపడంలేదు.

వారు ఇప్పటికి కూడ, ఏ బకింగు హామ్ మిల్లుతాలూకు గుడ్డలనో, లేక, ఏ పెద్దకంట్రాక్టరు యిచ్చిన గుడ్డలనో కొనడం జరుగుతున్నది తప్ప స్థానికంగా వీవర్సు కోపరేటివ్స్ తయారుచేసిన బట్టకు పోవుటలేదు. అలాగే ఒక మేజాబల్లగాని, లేక ఒక కుర్చీగాని, కావలసివస్తే కార్పెంటర్సు కోపరేటివ్ సొసైటీల దగ్గరతీసుకొనుట జరుగుటలేదు. ఎక్కడైతే కోపరేటివ్స్ ఉంటాయో, అక్కడ తమకు కావలసిన వస్తువులు ఆ కోపరేటివ్స్ నుండి తీసుకొనేటట్లు మునిసిపాలిటీలకు పంచాయితీలకు గట్టిగా చెప్పాలి. ఈ పంచాయితీ బోర్డులలో బ్లాకులు అనేటటువంటివి ప్రవేశపెట్టుట జరిగినది. అది ప్రభుత్వం కావలసి ప్రవేశ పెట్టినదని నేను అనుటలేదు. దీనివల్ల అక్కడ వున్నటువంటి, పెట్టుబడిదారీ వర్గానికి, డబ్బుఉన్న వర్గానికి పెత్తనం ఉన్నవారికే ఉపయోగపడుతున్నది. అక్కడ ఉన్నటువంటి మైనారిటీ వర్గానికి ఏ విధమైన రక్షణా లేకుండా పోతున్నది. వార్డుకు ఒక సభ్యుడు అనే పద్ధతిని తీసివేసి, రెండు వార్డులనుకలిపి ఒక బ్లాకుగా తయారుచేసి, ఆ బ్లాకులో ఇద్దరు సభ్యులు ఎన్నుకోబడాలని

చెప్పినప్పుడు ఆ రెండు సభ్యత్వాలు, మెజారిటీ వర్గాలకిపోయే విధముగా, అక్కడ మైనారిటీలను crush చేసే విధానాన్ని అవలంబిస్తున్నారు. మైనారిటీలకు ఈ రోజున పంచాయితీలలో రక్షణఅనేది లేదు. ఈ రోజున డిప్యూటీ పంచాయితి ఆఫీసర్ల, జిల్లాపంచాయితి ఆఫీసర్ల మన స్తత్వంలో మార్పు తీసుకొనిరావాలని I. G. గారిని కోరుతున్నాను. మన I. G. of Local Administration చాలా సమర్థులు. వారికి గ్రామాలలో ఉండే సాధకబాధకాలు బాగా తెలుసు. మైనారిటీ వర్గాలు మెజారిటీవర్గాలవల్ల ఏ విధంగా crush చేయబడుతున్నారో వారికి తెలుసు. అందుచేత ఈ బ్లాకుల విధానానికి స్వస్తిచెప్పి, తిరిగి వార్డుల విధానాన్ని ప్రవేశపెట్టి, ఈ మైనారిటీలనందర్ని 3, 4 వార్డులలో ఉంచేదానికంటే, ఒకే వార్డులోనికి తీసుకొనివచ్చి, వారికి సభ్యత్వం కలుగజేసినట్లయితే బాగుంటుంది. కాబట్టి, దానిని దృష్టిలో ఉంచుకొని, ఆ విధంగా వార్డుల పునర్నిర్మాణము చేయవలసిన అవశ్యకత కూడ ఉన్నదని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ప్రతి గ్రామానికి ఒక పంచాయితి పెట్టినపుడు, ఆ పంచాయితికి ఒక చిన్న గ్రంథాలయము కావలసి ఉంటుంది. చదువుకోడానికి దినపత్రిక, చిన్న చిన్న పుస్తకాలతో ఒక గ్రంథాలయిం ఉండుట అవసరం. కుగ్రామాలకుకూడ పంచాయితీలు ఇస్తున్నప్పుడు ఈ గ్రంథాలయాలు తప్పనిసరిగా ఏర్పాటుచేయుట అవసరం. కనీసం దినపత్రికలు పెట్టి encourage చేయవలసినదిగా మనవిచేస్తున్నాను.

అందుచేత తప్పనిసరిగా బ్లాకుల పద్ధతిని తొలగించడం, చెరువులను Fisherman Coperative Societies కు యివ్వడం, ప్రతిగ్రామంలో రజకులకు ప్రత్యేకంగా ఒక చెరువును కేటాయించడం, కోపరేటివ్ ప్రింటింగు ప్రెస్సు మొదలైన విషయాలను శ్రద్ధగా పరిశీలించమని కోరుతూ, సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ కె. యస్. నారాయణ (సికింద్రాబాద్): అధ్యక్షా, స్థానికస్వపరిపాలన శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన, డిమాండును బలపరుస్తూ, హైదరాబాద్ సికింద్రాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్లను కలిపివేయాలని మంత్రిగారి ఉపన్యాసములో చేసిన సూచనకు, అసమ్మతి తెలుపుతూ, కొలదిసేపు మాత్రమే మాట్లాడదలచినాను. ప్రభుత్వం ఈ సమయంలో, ఈ ఆలోచన తలపెట్టుట సబబుగా లేదని సవినయముగా మనవిచేసుకొంటున్నాను. వెనుకటి హైదరాబాదు ప్రభుత్వంలో ఈనాడు కార్పొరేషన్లను కలిపి greater Hyderabad నిర్మాణం చేయాలనే తలంపు ఒకటి వచ్చింది. అప్పుడు ఆ శాఖకు గోపాలరావు ఎక్బోటే గారు మంత్రిగా ఉండేవారు. వారు ఆ విషయంలో చాల తీవ్రమైన కృషిసలిపి పనిచేశారు. కాని అసెంబ్లీలో, అప్పటి సికింద్రాబాదు ప్రతినిధులు అయిన

శ్రీ వి ఓ. రాజుగారు, జె. బి ముత్యాలరావుగారు, ప్రజలు ఈ కలయికకు అయిష్టంగా ఉన్నారని, తమ అసమ్మతి తెలియపరచుటచేత. ప్రజాభిప్రాయాన్ని సేకరించుటకు, ఒక కమిటి వేశారు. అందులో ముత్యాలరావుగారు కూడ సభ్యులు. ఆ కమిటివారు ప్రజలయొక్క, కౌన్సిలర్సు యొక్క, మేయర్సు యొక్క అభిప్రాయాలను తీసుకొని, ఇప్పట్లో కలుపుట మంచిది కాదని తమ రిపోర్టులో వ్రాసిరి అప్పుడు ప్రభుత్వం ప్రస్తుతం merge చేయుట మంచిది కాదని, ప్రజాభిప్రాయం అనుకూలముగా లేదు కాబట్టి దీనిని drop చేయుట మంచిదని, హైదరాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్ Act లో ఒక ప్రొవిజను ఏర్పాటు చేశారు రెండు కార్పొరేషన్లలో ఉన్న సభ్యులు 3/4 మెజారిటితో కలయికకు అనుకూలంగా తీర్మానం చేసినట్లయితే, అప్పుడు ప్రభుత్వం ఆ విషయమై పరిశీలిస్తుందని, ఆ చట్టంలో వ్రాయుట జరిగినది. ఇది ప్రజాస్వామిక సాంప్రదాయాలకు అనుగుణముగా అప్పటి ప్రభుత్వము చేసిన తీర్మానము. ఇప్పుడు ఆ తీర్మానమును ఎందుకు మార్చవలసి వస్తున్నదో చెప్పుటలేదు. ప్రజలు కోరినపుడే ఆ విధంగా రెండు కార్పొరేషన్లను కలుపవలెనని ఉన్నది. ఆ విధంగా కలుపకూడదని ఎవరు అనడంలేదు. ప్రజలుకోరినప్పుడు 3/4 మెజారిటీతో తీర్మానము చేసినప్పుడుమాత్రం, అందుకు ప్రభుత్వం పూనుకోవలసి ఉంటుంది. అటువంటప్పుడు, ఆ ప్రొవిజనును మార్చుటకై చేసే నిర్ణయం ఏమాత్రం సమంజసమైనది కాదని మనవిచేస్తున్నాను. ప్రజాస్వామిక సూత్రాల్ని ఒప్పుకున్నప్పుడు ఈ తీర్మానాన్ని మన్నించాలని కోరుతున్నాను మిత్రులు ముత్యాలరావు మాట్లాడుతుకూడ చెప్పినారు. "మీరంతా విశాలాంధ్రవాదులు అందుచేత ఈ రెండు కార్పొరేషన్లను కలుపుటకు ఎందుకు ఒప్పుకోరయ్యా?" అని అడుగుతున్నారు కొంతమంది. ఈప్రశ్నకు S R.C. రిపోర్టులోనే సమాధానం ఉన్నది. ఒకేభాష మాట్లాడేవారందరూ ఒకేరాష్ట్రంలో ఏర్పడుటవలన దేశమునకు మంచిదని వారువ్రాశారు. ఆసిద్ధాంతం ప్రకారం తెలుగుభాష మాట్లాడేవారందరూ ఒకేరాష్ట్రంలో ఉండాలని మేము కోరాము. ఆరిపోర్టులోనే లోకల్ యూనిట్లు ఎంత చిన్నవిగాఉంటే అంత efficient administration కు అవకాశం ఉంటుందనికూడ వారు చెప్పారు. అలా ఉండడంవల్ల welfare activity బాగా జరుగుతుందని వ్రాశారు. ఆ మూలసూత్రం ప్రకారంగానే ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఆసూత్రాన్ని విస్మరించి మాట్లాడుట అంతమంచిది కాదు. రేపు మనం పంచాయితీ ఎన్నికలు, జిల్లాలోని ఎన్నికలను జరపదలచుకొన్నాము. అటువంటి పరిస్థితులలో సికింద్రాబాదును ప్రత్యేకయూనిట్‌గా ఉంచినట్లయితే ప్రభుత్వానికివచ్చే ఆపదఏమిటో నాకుఅర్థంకావడంలేదు. ఎన్నో మ్యునిసిపాలిటీలను ఏర్పాటు చేసుకొంటూ, స్థానిక స్వపరిపాలన, కావాలని అనుకొంటూ, ఒక Institution ను రద్దుచేసి, హైదరాబాదుతో కలపాలని అనుకొనుట అంత

సమంజసంగాలేదు. Secunderabad city has its own importance. it is a small but a beautiful city. చిన్నదిగా ఉన్నప్పటికీ, compactగా హోమొజినస్‌గా ఉన్నపట్టణం దానికి అస్తిత్వంఉన్నది. ఆ అస్తిత్వాన్ని పోగొట్టుకోకూడదని ప్రజలు దృఢ మనస్కులై ఉన్నారు. ఈరెండింటి విలీనీకరణ జరుగకూడదని ఎన్నోసార్లు తీర్మానాలు చేయుట జరిగినది. సికింద్రాబాదులోఉన్న అన్ని రాజకీయపార్టీలు, కాంగ్రెస్, కమ్యూనిస్టు, సోషలిస్టులు అంతా ఈకలియకకు వ్యతిరేకంగా ఉన్నారు. శికింద్రాబాదు ప్రత్యేకంగా ఉంటేనే అక్కడిప్రజలకు సౌకర్యాలు ఏర్పడతాయని. ప్రజలు, రాజకీయ పార్టీలు అభిప్రాయ పడుతున్నారు బ్రిటిష్ పరిపాలనకాలంలోకూడ శికింద్రాబాదు పట్టణానికి ఒక ప్రత్యేకప్రాముఖ్యం ఉండేది. అప్పటినుంచికూడ శికింద్రాబాదులో నాయకత్వం యువకుల చేతులలోనేఉండి చక్కగా నిర్వహించబడుతున్నది. ఇంతవరకు సికింద్రాబాదుకు ఎన్నుకొన్న 8, 9 మంది మేయర్లలో, ఒకరిద్దరుతప్ప మిగతా వారందరూ, యువకులు, చక్కగాచదువుకొన్నవారు. గ్రేడ్యుయేట్లు అయిఉన్నారు. దీనినిబట్టి అక్కడ ప్రజలలో ఉత్సాహము ఎంతఉన్నదో గ్రహించుకోవచ్చు. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో, మనకు ప్రజాసహకారం ఎంతో అవసరమై వున్నది. ప్రజలలో ఉత్సాహాన్ని మనం పెంపొందించాలి. అందుకొరకు యువకులు ముందుకు రావాలి. ఆఉత్సాహం, ఆయువక నాయకత్వం, మన శికింద్రాబాదులో చూడవచ్చును. సికింద్రాబాదులో సమర్థమైన పరిపాలన సాగుతున్నది. All India Local body reports లో, శికింద్రాబాదు గురించి వ్రాస్తూ 'One of the efficient and best-run Corporations in the country అన్నారు. ఆరిపోర్టులు అన్నీ నాదగ్గరఉన్నాయి. సమయం వచ్చినప్పుడు present చేస్తాను. హైదరాబాదుకంటె ఎక్కువపన్నులు వేసుకుంటూ, ఆపన్నులను సమర్థంగా వసూలుచేసుకొంటూ, రోడ్లు, లైట్లు, శానిటేషన్‌కై ఖర్చుపెట్టుకొంటూ, ప్రజలకు సేవచేస్తున్న కార్పొరేషన్. అటువంటి సికింద్రాబాదు కార్పొరేషన్‌ను చంపివేయడం నిజంగా, ప్రజలను agitation వైపుకు తీసుకొనివెళ్ళుతే అవుతుంది. ప్రజలు, తమయొక్క అస్తిత్వం పోతున్నదని తెలుసుకొనుటతోనే వారిలో ఒకవిధమైన ఆందోళనకు ఆస్కారం ఏర్పడుతుంది. ఆ ఆందోళనలో అన్ని రాజకీయపార్టీలు పాల్గొనవచ్చు. అది మంచిదికాదు కాబట్టి అట్టి ఆందోళనకు ఆస్కారంలేకుండా, ప్రభుత్వం మంత్రిగారు, ఈవిషయమై తిరిగి ఒకసారి ఆలోచించెదరని మనవిచేస్తున్నాను.

గ్రేటర్ హైదరాబాదు చేయవలెననే ప్రపోజల్‌ను మేము వ్యతిరేకించడంలేదు. సికింద్రాబాదును వదలిపెట్టి ఇతర ప్రాంతములను తీసుకొని

గ్రేటర్ హైదరాబాదు చేయవచ్చు. మల్కాజిగిర్, మీరాలగూడాలను కలిపే ప్రపోజల్ స్టాండింగ్ కమిటీవారి ఆలోచనలో ఉన్నది. సికింద్రాబాద్‌కు ప్రాముఖ్యత ఇవ్వాలంటే బెంగుళూర్ వంటి అందమైన నగరంగా చేయాలంటే సికిందరాబాదును హైదరాబాదులో కలుపనక్కరలేదు. ఈనాడు హైదరాబాదులో సమ్మర్దం ఎక్కువగా ఉంది. హైదరాబాదు జిల్లాకు సంబంధించిన ఆఫీసులను సికిందరాబాదులో పెట్టినట్లయితే సికిందరాబాదు ప్రాముఖ్యత ఎక్కువవుతుంది. సికిందరాబాదు కంటోన్‌మెంట్ సికిందరాబాదు ప్రక్కనే ఉన్నది. ఇది చాలా ప్రాముఖ్యమైన చోటు. సికిందరాబాద్ కంటోన్‌మెంటును హైదరాబాదులో కలపడానికి డిఫెన్సు డిపార్ట్‌మెంట్ ఒప్పుకుంటుందని నేను అనుకోను. వారు మొదటినుంచీ అభ్యంతరం పెడుతున్నారు. ప్రతి ప్రభుత్వమూ ప్రయత్నము చేస్తూనేఉన్నది. కాని మిలిటరీ వ్యూపాయింట్‌తో, మిలిటరీ కంటోన్‌మెంట్ అక్కడ ఉన్నది. కాబట్టి మేము హేండోవరు చేయమని సపరేట్ కంటోన్‌మెంట్ ఎడ్మినిస్ట్రేషన్ పెట్టుకుంటామని డిఫెన్సు డిపార్టుమెంటువారు చెబుతూనే ఉన్నారు. కంటోన్‌మెంట్ ఏరియాను వదలిపెట్టి సికందరాబాదు కలుపుకోవడంవల్ల ఫలితం శూన్యం. సికిందరాబాదు, హైదరాబాదులను కలిపినంతమాత్రంచేత ఏదో సేవింగ్ ఉంటుందని భావించడం పొరపాటు. ఒక కమీషనర్ పోవచ్చు, ఒక ఇంజనీర్ పోవచ్చు, ఒక హెల్త్ ఆఫీసర్ పోవచ్చు. తక్కిన స్టాఫ్ అంతాకూడా ఉంటారు. సికిందరాబాద్ మునిసిపల్ ఆఫీసు హైదరాబాదు మునిసిపల్ ఆఫీసుకు ఒక బ్రాంచి మాత్రమే అవుతుంది. స్టాఫ్ అంతా ఉంటుంది. ఇంజనీరింగ్ సెక్షన్స్, హెల్త్ సెక్షన్సు ఉంటాయి. ఇద్దరు, ముగ్గురు ఆఫీసర్లు పోయినంతమాత్రాన పెద్ద సేవింగ్ ఉంటుందని నేను అనుకోవడంలేదు. ఎన్నో పంచాయితీలు, ఎన్నో టౌన్ కమిటీలు పెడుతున్నపుడు, దేశం మొత్తంమీద స్వపరిపాలనాధికారం ప్రజలకిస్తున్నపుడు యీ విధముగా ఆలోచించడం బాగుండలేదని మనవిచేస్తున్నాను. ప్రజలయొక్క సెంటిమెంట్స్, వారి ఫీలింగ్స్ గుర్తుంచుకొని సికిందరాబాదు వేరే మునిసిపల్ కార్పొరేషన్‌గా ఉండుటకు సహాయం చేయవలెనని కోరుతున్నాను. శ్రీ రామకృష్ణరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు వారు సహాయమునకు వచ్చారు. వారు ప్రజాభిప్రాయమును కనుగొని, ప్రజలు కోరినవాడే యీ రెండు కార్పొరేషన్‌లను కలుపవలెనని శాసనంలో ఒక ప్రొవిజన్ పెట్టారు. ఈనాడున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, వారి మంత్రివర్గంలోనివారు ప్రజాస్వామిక సిద్ధాంతములలో విశ్వాసమున్నవారు. They are fine democrats. వారుకూడా డెమోక్రాటిక్ సెంటిమెంట్సును గమనించి సికిందరాబాదు ప్రజలకు సహాయము చేయవలెనని కోరుతున్నాను. నాకీఅవకాశమిచ్చినందులకు తమకు నా ధన్యవాదములు చెబుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి (దోర్నకల్). అధ్యక్షా, స్థానిక స్వపరిపాలనా శాఖామాత్యులు ప్రతిపాదించిన డిమాండును నేను బలపరుస్తూ కొన్ని విషయాలను మనవి చేయదలచుకొన్నాను ఈ శాఖకు సంబంధించిన మంత్రిగారు యువకులు, ఉత్సాహవంతులు. పరిపాలనా యంత్రాంగంలో ఏవిధముగా మార్పులు తీసుకొని రావాలో, గ్రామ ప్రాతిపదికపై ఎన్నికలు జరపాలని గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానిక స్వపరిపాలనవారే చేసుకోవాలనే దృష్టితో పంచాయితీ సమితుల, జిల్లా పరిషత్తులబిల్లు తీసుకొని వచ్చారు. అది సెలక్టుకమిటీ స్టేజ్‌లో ఉన్నది చాలా జాగ్రత్తగా ఆ బిల్లు తీసుకొనివచ్చారు. గ్రామపరిపాలన ఏవిధంగా జరగాలి, ఎవిధమైన మార్పులు చేయాలి, ఏయే సహకారాలు ఇవ్వాలి, గ్రామముల ఆర్థికస్తోమత ఏవిధంగా పెంపొందించాలి అనే విషయాలను గురించి సమగ్రమైన బిల్లు తీసుకొనివచ్చారు. మనమందరం తొందరలోనే ఆ బిల్లును చర్చించబోతున్నాము. ఈ పంచాయితీలను గురించి కొన్ని విషయాలు మనవి చేయదలచుకొన్నాను. మిత్రులు వొడ్డా నరసయ్యగారు మాట్లాడుతూ డీలిమిటేషన్, తదితర విషయములలో ఒకే పొలిటికల్ పార్టీని సంప్రదించి మార్పులు తీసుకొనివచ్చారని చాలా పొరపాటుగా చెప్పారు. ఏ పార్టీనికూడా కన్‌సల్ట్ చేసి యీ డీలిమిటేషన్ చేయలేదు. పరిపాలనా సౌలభ్యాన్ని బట్టి యీ మార్పులు జరిగాయి. కాంగ్రెస్ పార్టీని ఏ విధముగాను కన్‌సల్ట్ చేయలేదు. కాంగ్రెస్ పార్టీకి కూడా కొన్ని గ్రీవెన్సెస్ ఉన్నాయని వారికి మనవిచేస్తున్నాను. ఈ డీలిమిటేషన్‌ను 1951 వ సంవత్సరం సెన్‌సెస్‌ను దృష్టిలో పెట్టుకొని చేశారు. 1951 లో కాన్‌సెంట్రేషన్ కాంప్స్‌ను ఏర్పాటు చేశారు. ఇపుడు ఆ కాంప్స్ అక్కడలేవు. ప్రజలు అక్కడలేరు. తమ తమ స్వస్థలాలకు వెళ్ళిపోయారు. గిరిజనులు లేని చోట్లకూడా గిరిజనులకు సీట్సు రిజర్వు చేశారు. ఇది సరైన పద్ధతికాదని మంత్రిగారితో మనవిచేస్తున్నాను. ద్విసభ్య నియోజకవర్గంలో ఎంతమంది ఓటర్లు ఉంటారో, ఏకసభ్య నియోజక వర్గంలో కూడా అంతమందే ఓటర్లు ఉండేటట్లు ఏర్పాట్లు చేశారు. ఇది సరైన పద్ధతి కాదని పదేపదే చెబుతున్నాము. ఇటువంటి పరిస్థితులలో ఒక్క కాంగ్రెస్ పార్టీ వారినే కన్‌సల్ట్ చేసి డీలిమిటేషన్ చేశారని చెప్పడం పొరపాటు. ఆవిధంగా చేయలేదు. ఏ పార్టీనికూడా సంప్రదించలేదని మనవి చేస్తున్నాను.

ఇక వరంగల్ మునిసిపాలిటీగురించి ఒక చిన్న మనవి చేయదలచు కొన్నాను. వరంగల్ మిత్రులు, లోగడ మునిసిపల్ అధ్యక్షులుగా ఉన్నవారు కూడా వరంగల్ మునిసిపాలిటీ విషయం మాట్లాడుతూ దానిలో ప్రత్యేకంగా నా పేరు సూచించి నాకు రిఫరెన్సు ఇచ్చి మాట్లాడినందువల్లనే నేను యీ డిమాం

డుపై మాట్లాడడానికి ఉద్యమించినాను కాని లేకుంటే యీడిమాండుపై ప్రత్యేకంగా మాట్లాడాలని నేను అనుకోలేదు. వరంగల్ మునిసిపాలిటీ వ్యవహారం చాలా చిత్రంగా ఉన్నదనీ, దానిని సూపర్‌సీడ్ చేయడానిక నేను ప్రయత్నం చేస్తున్నానని వారు సెలవిచ్చారు. అది యథార్థంకాదు దానిలో ఏమాత్రం సత్యంలేదు. లోగడ మాట్లాడిన మిత్రులు యీ మునిసిపాలిటీకి అధ్యక్షులుగా 4 సంవత్సరాలుఉండి ఏతీరుగా ఎన్ని అవకతవకలు చేశారో, వరంగల్ పట్టణములో ఏతీరుగా నియంతృత్వం చెలాయించారో ఒకసారి జ్ఞాపకం తెచ్చుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు కాకముందు ఆ మిత్రులు అధ్యక్షులుగాఉండి ఎన్ని అవకతవకలు చేశారో గుర్తుంచుకోవాలి. ఈ మిత్రులకు ఓవర్ ఆల్ పవర్సు ఉన్నట్లు ఇష్టంవచ్చినట్లు రామకృష్ణరావుగారి ప్రభుత్వంలో ఎన్ని అవకతవకలు చేశారో ఒకసారి దృష్టికి తెచ్చుకుంటే బాగుంటుంది. వైస్ ప్రెసిడెంటుకు పవర్సును డెలిగేట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. అది వాస్తవంకాదు. ఒకవేళ చేసినప్పటికి ఆ గౌరవసభ్యులకు ఏమిసంబంధం? కాంగ్రెస్ పార్టీవారు అధ్యక్షులుగా ఉన్నారు. వైస్ ప్రెసిడెంటుకూడా కాంగ్రెసు పార్టీవారే. మెజారిటీ పార్టీవారుకూడా కాంగ్రెసు పార్టీవారే మా కాంగ్రెస్ పార్టీలు మేము చర్చించుకొని మాకు కావలసిన తీర్మానాలు మేము చేసుకుంటాము. కాంగ్రెస్‌నుంచి బయటకు పోయినవారికి ఏరీతిగా సంబంధం ఉంటుందో వారే ఆలోచించుకోవాలి గత 4 సంవత్సరములు ఏతీరుగా అధికారం చెలాయించారో జ్ఞాపకం తెచ్చుకొని మాట్లాడితే బాగుంటుందని వారితో సవినయంగా మనవిచేస్తున్నాను. శ్రీ ఎగ్బోటేగారు ఒక సూచనచేశారు. ఆంధ్రప్రాంతంలో ఎన్నికలు పార్టీప్రాతిపదికపై జరుపడంలేదని ఆవిధముగాచేస్తే బాగుంటుందని చెప్పారు. చాలా సంతోషం. నేను వారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. అన్ని రాజకీయ పక్షములవారు పార్టీబేసిస్‌మీద కంటెస్ట్ చేయకుండాఉంటే బాగుంటుంది. కాని కొన్ని పొలిటికల్ పార్టీస్ పార్టీబేసిస్‌మీద ఎన్నికలకు నిలబడుతూంటే మిగతా పార్టీలు ఆవిధముగానే చేయక తప్పనిపరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల ఎగ్బోటేగారి సూచనను అన్ని రాజకీయపక్షములు అనుసరిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఈఎన్నికల సందర్భంలో గ్రామాలలో తగాదాలు వస్తున్నాయని ప్రతిపక్షంవారు చెబుతున్నారు. ప్రచారం నిమిత్తం జైత్రయాత్రలను బయలుదీసేవారు యీవిధముగా చెప్పడం శోచనీయం. ముఖ్యంగా నల్లగొండ జిల్లాలో జరుగుతున్న కార్యక్రమం గమనిస్తే ఎన్నికలముందు ఎటువంటి వాతావరణం కలుగజేయదలచారో బోధపడుతుంది. ఎటువంటి అవకతవకలు

లేకుండా ఎన్నికలు సక్రమంగా శాంతియుతంగా జరిగేటట్లు ఏర్పాడవలెనని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. కొన్ని తాలూకాలలో ఈ విధంగా చేస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీవైపున ఉన్న మిత్రులు నరసింహారావుగారికి తదితర మిత్రులకు బాగా తెలుసు. ఎవరితో అవసరమయితే వారితో compromise చేసుకుంటూ వ్యవహరిస్తున్నారు. ఆ ప్రయత్నాలు మంచివి కావు. డెమాక్రసీకి విలువ ఉండదు, ఎవరి ప్రాతిపదికమీద వారు కొట్లాడితే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ డా. ఎ. బి. నాగేశ్వరరావు (రాజమండ్రి) : అధ్యక్షా! ఈ లోకల్ అడ్మినిస్ట్రేషన్ డిమాండ్‌ను సక్రమంగా prepare చేయలేదని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. 34 వ డిమాండు, Miscellaneous 35 రెండు కలిపి కొన్ని items యిచ్చి, నాలుగు అయిటెమ్సులో రెండు items definite గాను, రెండు items కలగాపులగంగాను చేసి దీనిలో విడదీసుకోమన్నారు. మొదటి అయిటెమ్—కంట్రిబ్యూషన్సులో రు 16,52,000ల నుంచి రు 10,39,300 ఒక item. మూడవ item లో Miscellaneous and unforeseen charges—Local. Government services and T. P. Schemes అనే దానిలో రు. 76,65,000 ల నుంచి రు. 11,29,000 తీసుకోండి, Charges in connection with Village Panchayats రు 5,22,000, grants in aid to Local Bodies to meet extra cost an account of the revision of pay scales and allowances to their employees రు 43,02,700,—4 items చూపించారు. Contributions చూస్తే రు 10,39,300 లలో Local Bodies and Municipal Bodies in aid of general plans రు 5 లక్షలు అన్నారు. Conservancy charges to Secunderabad and suburbs రు 46,300 అన్నారు. Electricity Charges of Secunderabad Street Lights రు 18 వేలు అన్నారు. Grants to Local Bodies and Town Committees రు. 4,75,000 అన్నారు. రెండవ item రు. 5,22,000 నూటికి 15 వంతున తెలంగాణా ప్రాంతంలో పంచాయితీలకు యివ్వడానికిమాత్రమే దీనిలో ఏర్పాటు ఉన్నది. Miscellaneons and unforeseen charges చూస్తే plan charges లో రు. 9,31,000 ఏర్పాటు కాబడింది. అసలు మొత్తము రు. 11,29,000 అయితే రు. 9,31,000 లు second plan క్రింద చూపించినదానిలో ఉంటే యికపోతే ఒకలక్షతొంభై ఎనిమిదివేలు detailed estimates లోకి వెళ్ళితే Village Guides Training Centre క్రింద రు. 1,50,000

చూపించారు. తక్కిన రు. 9,54,000 యితరంగా చూపించారు అవి— హైదరాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్ రు. 4,93,000 లు, శానిటరీ ఇన్స్పెక్టర్సు రు. 77 వేలు, child welfare centres రు. 13000 చిల్లర, ప్రింటింగ్ ఫారమ్స్ రు. 20 వేలు, సికిందరాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్ రు. 1,13,000 లు, Chief Engineer's Office రు. 37 వేలు, డివిజనల్ ఇంజనీరు ఆఫీసు, వరంగల్ రు. 30 వేలు, డివిజనల్ ఇంజనీరు ఆఫీసు, హైద్రాబాదు రు 1,32,000, Local Administration Municipal Engineers రు. 56,300, తరువాత రు. 43 లక్షలు grant in aid అన్నారు. రు. 8 లక్షలు towards ad hoc increase in D. A., city allowance for Secunderabad, Hyderabad రు. 8 లక్షలు. తక్కిన రు. 35 లక్షలు towards revision of scales of pay and allowances అన్నారు. ఈ రు. 35 లక్షలు ఆంధ్రప్రదేశ్ మొత్తమునకా, తెలంగాణావరకేనా—అనే వివరాలు దీనిలో లేవు. ఇది లోకల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క బడ్జెటా, యింకేదైనానా, అనేది మాకు అర్థంకావడంలేదు.

క్రిందటి సంవత్సరం లోకల్ అడ్మినిస్ట్రేషన్ డిమాండ్ వచ్చినపుడు సుందరయ్యగారు, అనేకమంది గౌ. సభ్యులు—యిప్పుడే ఎక్బోటేగారుకూడ చెప్పారు. ఈ డిమాండును తయారుచేయుట సక్రమముగా లేదని, సవ్యముగా చేయమని అప్పుడు కోరారు. తిరిగి ఇప్పుడు కోరారు. మంత్రులు చాలమంది మాట్లాడుతూ గౌ. సభ్యులను సూచనలు చేయమని అన్నారు. సంవత్సరం క్రిందట చేసిన సూచనలు యింతవరకు అమలు జరుపలేదు. ఆంధ్రరాష్ట్రంలో ఉన్నటువంటి మ్యునిసిపాలిటీలను గురించి గాని, జిల్లాబోర్డ్సు గురించి గాని, పంచాయితీలను గురించి గాని, ఒక్క దమ్మిడీ దీనిలో కనబడదు. ఇక్కడ Inspector General of Local Administration Office ఉన్నది. Regional Inspectors Offices ఉన్నవి. District Panchayat Offices, Dy. Panchayat Offices ఉన్నవి. ఈ డబ్బు అంతా Local Administration Demand క్రింద రాకుండ ఏ డిమాండుక్రింద వస్తుందో మాకు అర్థము కావడంలేదు. ఈ red-tapism లో ఒక అంతస్తు పెంచారు. ఇదివరకు ఒక్కొక్క జిల్లాకు ఇద్దరో, ముగ్గురో పనినిబట్టి District Panchayat Officers ఉండేవారు. ఈమధ్య మళ్ళీ Divisonal Panchayat Officers అని పెంచారు. డిప్యూటీ పంచాయితీ ఆఫీసరునుంచి డివిజనల్ పంచాయితీ ఆఫీసరు, డిస్ట్రిక్టు పంచాయితీ ఆఫీసరు, రీజియనల్ ఇన్స్పెక్టర్, తరువాత I.G., ప్రభుత్వం. ఆఫీసర్లు ఇంతమంది ఉన్నప్పుడు ఒక కాగితం రావాలంటే చాలా ఆలస్యం అవుతోంది. ఒకప్రక్క red-tapism ను తగ్గించాలని ఆలోచిస్తూ యింకొకప్రక్క పెంచి

వేస్తున్నారు 1958-59 సం లో సెంట్రల్ గవర్నమెంటు గ్రాంటు స్టేటు గవర్నమెంటుకు (నాకు వివరాలు తెలియవు) రు. 6 లక్షలు strengthening of Panchayats కొఱకు ఇస్తే ఇదంతా establishment క్రింద furniture క్రింద చూపించారు. ఈ సంగతి ప్రశ్నోత్తరాల సమయములో సంజీవయ్యగారు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గ్రామాలలో ఒక రోడ్డుకు గాని, ఏ పనికీ ఖర్చు పెట్టిన పాపానపోలేదు—ఈ ప్రభుత్వం మ్యునిసిపాలిటీలకు, జిల్లాబోర్డ్సుకు, పంచాయతీలకుకూడ కొన్ని గ్రాంట్సు యిస్తారు. రోడ్సుకు, మార్కెట్సుక, బిల్డింగ్సుకు యిస్తారు ఈడబ్బు ఎక్కడా కనపడదు. ఇది ఏహెడ్ క్రింద చూపిస్తున్నారో మాకు అర్థము కావడంలేదు Water supply, drainage క్రింద ఇందులో ఒక్క దమ్మిడీ కనపడుటలేదు.

Supersession of the Panchayats and Municipalities ను గురించి చెబుతాను. ముఖ్యంగా తెనాలి మునిసిపాలిటీని సూపర్‌సీడ్ చేసినారు. ఏదైనా మ్యునిసిపాలిటీ సరిగా నడవకపోతే సూపర్‌సీడ్ చేయవచ్చును. అటువంటి వారికి warning యిచ్చి, వ్యవధియిచ్చి ఆ వ్యవధిలో తప్పులు దిద్దుకొనకపోతే సూపర్‌సీడ్ చేస్తే న్యాయంగాను, సక్రమంగాను ఉంటుంది. తెనాలి విషయం హైకోర్టులో ఉన్నదన్నారు, ఆ వివరాలలోనికిపోను. విశాఖపట్టణము మ్యునిసిపాలిటీ ఛైర్‌మన్ మీద no-confidence motion వచ్చింది. అది ఎల్లాగో తప్పిపోయింది. అది తప్పిపోయినకొద్దిరోజులలో సూపర్‌సీడ్ కాబడింది. సూపర్‌సీడ్ తనే చేయించావని ఛైర్‌మన్ చెప్పుకొన్నారు. వారే చేయించినట్లయితే ప్రభుత్వము వారి చెప్పుచేతలలో ఉన్నదని అభిప్రాయమా? నేను ఒక ప్రశ్న వేస్తున్నాను. No confidence motion వచ్చిన తరువాత I. G. గారు దానిని సూపర్‌సీడ్ చేయాలని పంపించారా? No-confidence motion కు పూర్వమే ఆ మ్యునిసిపాలిటీ సూపర్‌సీడ్ చేయాలని I. G. గారు రిపోర్టు పంపించారా? అని నేను అడుగుతున్నాను. వారమురోజు లయినది—తిరుపతి మ్యునిసిపాలిటీని రద్దుచేశారు. సక్రమంగా నడవనప్పుడు, సక్రమంగా నడిపించే విధానము ఉన్నది. సరిగా లేకపోతే ఆ ఛైర్‌మన్‌ను మార్చాలి. మార్చిన తరువాత కొత్త ఛైర్‌మన్‌కు వ్యవధియివ్వాలి. అటువంటిది ఏమీ లేకుండ సూపర్‌సీడ్ చేస్తున్నారు. మూడు, నాలుగు నెలలలో ఎన్నికలు వస్తున్నాయి. ప్రభుత్వంవారు, ఎన్నికలు పెడతారో లేదో తెలియదు. పెడితే ఈ మూడు, నాలుగు నెలలలో మ్యునిసిపాలిటీని ఎందుకు సూపర్‌సీడ్ చేయాలో నాకు అర్థం కావడంలేదు, Transfer of Commissioner ను గురించి I. G. of Local Administration కు పావకాశం

యివ్వడములేదని నా మనవి వారు Planning Department లో నాకు తెలిసినంతవరకు కట్టుదిట్టముగా ...

విద్యామంత్రి (శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు) : ఇప్పటి రోజులలో అలా జరుగుటలేదు. ఆ ప్రకారం పూర్వం జరిగియుండవచ్చు.

*శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు : ఈ రోజులలోనే జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. దానికి వివరాలు చెబుతాను. శ్రీ పట్టాభిరామారావుగారికి కావలిస్తే facts and figures తో prove చేస్తానని తమద్వారా మనవి చేస్తున్నాను. మా జిల్లాలో ఒక సెలెక్షన్ గ్రేడ్ మ్యునిసిపాలిటీ ఉన్నది. రెండు నెలలు కమీషనర్ లేక ఖాళీగా ఉన్నది. వారికి కావలసినవారిని పోస్టుచేయలేదు. ఇంకొకరిని కమీషనరుగా పోస్ట్‌చేశారు. రెండు నెలలు అయిన తరువాత వారికి ఎవరు కావాలనుకున్నారో వారిని పోస్టు చేయాలనే అభిప్రాయం వచ్చింది. నాకు తెలిసినంతవరకు I. G. గారు దానికి ఒప్పుకొనలేదు. ఆ particular Commissioner ను అక్కడ Post చేస్తేగాని వీలులేదని ముగ్గురు మంత్రులు బలవంతాన పోస్టు చేయించినట్లు నాకు తెలుసు. అది నేను ఋజువు చేయగలనుకూడ. అందుచేత, దయచేసి challenge చేయవద్దని పట్టాభిరామారావుగారిని మీ ద్వారా వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

భీముని పట్టణంలో, రెండు నెలలు కాలేదు, ఇద్దరు కమీషనర్లు ట్రాన్స్ఫర్ అయినారు. ప్రభుత్వం ఈ విధంగా ఎందుకు జోక్యం చేసుకుంటోంది ? I. G. అనుభవం కలిగినవారు. వారిని సక్రమంగా నడపనీయండి. వారు కలెక్టరు చేశారు. Planning Department లో సమర్థవంతంగా పనిచేశారు. వారిని సక్రమంగా నడపనిస్తే local administration బాగుపడుతుంది తప్ప ప్రతిష్టేజిలోను జోక్యం చేసుకువేట్లయితే, ఈ స్థానిక స్వపరిపాలనాశాఖను ఎత్తివేసి ప్రభుత్వంలో కలుపుకుంటే మంచిదని నా అభిప్రాయము.

రాజమండ్రి మునిసిపాలిటీకి సంబంధించి ఒక ఇంజనీరుగారిపై, low income group housing సందర్భంలో, వారు corrupt అని అనేక పిటిషన్స్ వస్తే దానిమీద enquiry జరిగి charges వగైరా వ్యవహారం నడుస్తుంటే, వారిని ఏ చీఫ్ ఇంజనీరయితే విచారణచేస్తున్నారో, ఆ చీఫ్ ఇంజనీరుగారి ఆఫీసులోనే అసిస్టెంటు ఇంజనీరుగా పోస్టు చేశారు. ఇది న్యాయమా అని అడుగుతున్నాను. ఏదో సామెత చెప్పినట్లు "తన్నితే వెళ్ళి బూరెలగంపలో పడినట్లు" అయింది. ఒక పర్టిక్యులర్ వ్యక్తి ఫస్ట్‌గ్రేడ్ కమీషనరుగా ఉన్నారు. ఆయనను ఒక ఫస్ట్‌గ్రేడ్ మునిసిపాలిటీకి ట్రాన్స్ఫర్ చేయాలి. కాని అక్కడ ఉన్న మునిసిపాలిటీ సెకండ్ గ్రేడ్ మునిసిపాలిటీ, కాని ఆ వ్యక్తికోసం (ఆయన

ఆ జిల్లాకు సంబంధించినవాడు కాబట్టి, ఆ పట్టణానికి సంబంధించినవా' కాబట్టి, ఆయనకోసం) ఆ మునిసిపాలిటీని సెకండ్ గ్రేడ్‌నుండి ఫస్ట్ గ్రేడ్‌కు మార్చారు. ఇది గ్రూప్ మెంటాలిటీతో అనండి, లేదా ప్రభుత్వంయొక్క అనుయాయుల యొక్క ప్రోత్సాహంతో అనండి, ఈ విధంగా చేయటం జరిగింది ప్రభుత్వం ఇటువంటి వాటిల్లో జోక్యం కలిగించుకోవద్దని మీద్వారా వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

రాజమండ్రి ప్రక్కనే గోదావరినది ఉన్నది. ఆ పట్టణానికి 24 గంటలూ నీరు రావటానికి అవకాశం ఉంది. కాని ఆ పట్టణంలో వాటర్ సప్లయి సరిగా లేదు. 24 గంటలూ మంచినీళ్ళు రావు. కొన్ని గంటలు అసలు మంచినీళ్ళే రావు. అక్కడ ఉన్న ఫిల్టర్ బెడ్స్ చాలవు. అక్కడ ఉన్న రిజర్వాయర్ టాంక్స్ చాలవు. ఈ విషయంలో అక్కడి మునిసిపల్ కౌన్సిల్‌వారు కొన్ని తీర్మానాలు చేసి ప్రభుత్వానికి, దానికి సంబంధించిన చీఫ్ ఇంజనీర్‌గారికి పంపించారు. అవి ప్రభుత్వందగ్గర ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం వెంటనే ఆ విషయంలో చర్యలు తీసుకొని, రాజమండ్రిలో వాటర్ సప్లయి ఇంప్రూవ్ చేయటానికి గట్టిగా ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను.

రాజమండ్రిలో డ్రయినేజ్‌కు సంబంధించి ఇన్‌వెస్టిగేషన్స్ కంప్లీట్ అయినట్లు తెలుస్తున్నది. ఆ డ్రయినేజ్ స్కీమును ప్రభుత్వం వెంటనే శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను. రాజమండ్రి పురాతన పట్టణము. డ్రయినేజ్‌కు సంబంధించి, అది చాలా అధోగతిలో ఉంది. కనుక ప్రభుత్వం వెంటనే అక్కడ డ్రయినేజ్ స్కీమును శాంక్షన్ చేయాలని కోరుతూఉన్నాను.

కొన్ని నెలల క్రిందట ఒక ప్రశ్నకు సమాధానము చెబుతూ, ఇన్‌స్పెక్టర్ జనరల్‌గారు చేయుపని ఎక్కువ ఉన్నందువల్ల, కొత్తగా, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ లోకల్ ఎడ్మినిస్ట్రేషన్ పోస్టును క్రియేట్ చేశామని మంత్రి సంజీవయ్యగారు అన్నారు. వారు ఆవిధంగా చెప్పి, మూడు నాలుగు మాసాలైనది. ఆ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌పోస్టును ఇంతవరకు ఫిలప్ చేయలేదు. ఆ పోస్టులో ఎవరిని వేయాలో, వారిలోవారికి కుదరక, ఆ పోస్టును ఫిలప్ చేయలేదని తెలుస్తున్నది. సీనియారిటీ, మెరిట్‌చూచి, ఎవరికివ్వాలో వారికి ఇవ్వాలిగాని "వెంకయ్యకివ్వాలా, పుల్లయ్యకివ్వాలా" అనేదాంట్లో తగాదా పెట్టుకొని ఆ పోస్టును ఫిలప్ చేయకపోవటం సరైనదికాదు. ఏ ఉద్దేశంతో ఆ పోస్టును క్రియేట్ చేశామో, ఆ ఉద్దేశం వ్యర్థం అవుతోందని మనవి చేస్తున్నాను.

ఇంటిగ్రేటెడ్ మునిసిపల్ యాక్ట్స్, ఇంటిగ్రేటెడ్ పంచాయితీయాక్ట్సు చేస్తామన్నారు. వాటిని త్వరలో చేయవలసిందిగా కోరుతున్నాను, మునిసిపల్

ఇంజనీర్స్ యొక్క సర్వీస్ రెగ్యులేషన్స్ అండ్ రూల్సు మూడు సంవత్సరాల నుండి పెండింగులో ఉన్నవి. దీనివల్ల చాలామంది మునిసిపల్ ఇంజనీర్లు బాధ పడుతున్నారు. వారికి ప్రమోషన్స్ లేవు. ఈ స్కేల్స్ ఇంక్రీజ్ చేయటంలో, వాళ్ళకు వచ్చే డి. ఎ. లలో కొంత తేడాలు వస్తున్నాయని అంటున్నారు వారి సర్వీసు రెగ్యులేషన్స్ రూల్సు వీలైనంతవరకు త్వరలో పూర్తిచేసేదానికి ప్రయత్నించాలని కోరుతున్నాను

ఫిషింగ్ రైట్స్, టాంక్ బెడ్స్, పోరంబోకులు విషయంలో పంచాయి తీలలో చాలాకాలంగా తగాదాలు ఉన్నాయి. వాటి విషయంలో రెవిన్యూ డిపార్టుమెంటుకు, లోకల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటుకు తగాదాలు జరుగు తున్నాయి. వీటి విషయంలో ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన పాలసీని ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను.

కొంతకాలం క్రిందట మన మునిసిపాలిటీలలో, ప్రాపర్టీస్ టాక్సెస్ మీద కేపిటల్ ఖర్చు ఫర్ వాటర్ సప్లయి అండు డ్రయినేజ్ స్కీమ్సుకోసం సర్చార్జి వేశాము. అది ఎంత వసూలు అయినదో, యీ బడ్జెటులో ఎక్కడా కను పించటంలేదు

మంత్రిగారి ఉపన్యాసంలో యీ మునిసిపల్ ఎలక్షన్సు గురించి ఏమీ చెప్పలేదు. వాటికి ఎన్నికలు జరిగి మూడు సంవత్సరాలు కావస్తున్నది. పంచా యితీ ఎలక్షన్సు పెడతామని చెప్పారు. జులై లోపల మామూలుగా కొత్త మునిసిపల్ కౌన్సిల్ రావాలి. జులై లోపల మునిసిపల్ ఎలక్షన్సు పెడుతు న్నారా లేదా అనే సంగతి చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ కె. కోటిరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) : అధ్యక్షా, మన దేశములో పూర్వ కాలమునుండి పంచాయితీబోర్డుల పరిపాలన సొష్టవముగా జరిగినదని, స్థానిక స్వపరిపాలనలో పంచాయితీల పరిపాలన చాలా ప్రాముఖ్యమైనదని అందరికీ తెలిసిన విషయమే. అందువలననే, మన కాన్స్టిట్యూషనులోకూడ పంచాయి తీలకు కావలసినంత ప్రాముఖ్యత ఇచ్చినారు. దేశపరిపాలన అంతాకూడ, ఆఖరుకు పంచాయితీలపైన ఆధారపడి ఉన్నది. రాబోవు పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్‌లు యీ పంచాయితీలపైన ఆధారపడి ఉంటవి. ఈ ప్రకారం అయినటు వంటి పంచాయితీలు ఏవిధంగా కాన్స్టిట్యూట్ కావలసింది మాస్తే, గ్రామా లలో ఎవరైతే పంచాయితీ పరిపాలన సక్రమంగా జరుపుతారో, అట్టివారితో పంచాయితీలు కాన్స్టిట్యూట్ చేయడం చాలా అవసరము, చాలా ముఖ్యము. ఇప్పుడు అనేక గ్రామ పంచాయితీలలో పక్ష కక్షలు ఉన్నవి. అక్కడి కక్షలు

పెరిగిపోతున్నవి. అందువలన పంచాయితీలు అవసరములేదని చెప్పేవారిలో నేను ఒకరిని కాదు. పరిపాలనలో పైన జరిగే కొన్ని పరిస్థితులుచూస్తే, పంచాయితీ పరిపాలన అంతకంటే చెడిపోదనే భావము నాకు ఉన్నది. పంచాయితీ బోర్డులను మంచి పరిస్థితులకు తీసికొనివచ్చుటకు ఏమి సాధనములు ఉన్నవో విచారించవలసి ఉన్నది. నేను కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. నేను ఇదివరకు ఇట్టి సూచనలు చేసి ఉన్నప్పటికీ, మద్రాసు రాష్ట్రములోగాని, తరువాత ఇక్కడ ఆంధ్రదేశములోగాని, ఇంతవరకు ఆ సూచనలు ఆచరణలోకి రాలేదు.

మొట్టమొదట—హైదరాబాదు యాక్టుబట్టి చూసినా, మద్రాసు యాక్టుబట్టి చూసినా. పంచాయితీ గ్రామము ఒక యూనిట్‌గాలేదు. మద్రాసు యాక్టునుబట్టి 500 జనసంఖ్య కలిగినటువంటి ప్రతి గ్రామమునుకూడ ఒక పంచాయితీబోర్డుగా ఏర్పాటు చేయవచ్చును. హైదరాబాదు యాక్టులో మాత్రము వెయ్యిమంది జనసంఖ్య ఉండవలెనని ఉన్నది. దానికి ఆక్షేపణ లేదుగాని, ఒకటి చాల ఆక్షేపణకరమైన విషయము ఉన్నది అని నా నమ్మకము. 500 జనసంఖ్యగల గ్రామములో వీధికి ఒకటి రెండు వార్డులు చేస్తేగాని నాలుగైదు వార్డులుకావు. ఏ రిజర్వేషన్ సీట్సు కొరకో ప్లూరల్ కాన్‌స్టిట్యుయన్సీలున్నవిగాని, తక్కిన అన్ని పనులకు సింగిల్ కాన్‌స్టిట్యుయన్సీలను ఏర్పాటు చేసినారు. 500 జనసంఖ్యగాని, 3 లేక 4 వేల జనసంఖ్యగాని ఆ గ్రామ పంచాయితీబోర్డు ఏరియాలో ఉంటే ఆ ప్రజలయొక్క మన్నన పడనటువంటి (పొందనటువంటి) ఎవరుకాని, ఆ పంచాయితీబోర్డు మెంబర్సుకు అర్హులు కారు. ఒక వీధిలో వందమంది ఉంటారు. ఆ వందమందికి ఒక మెంబరు ఉంటారు. ఆ వందమందికి సమాధానం ఆ మెంబరే కావచ్చు. కాని 4000 మందికి కూడ సమాధానమైనటువంటి పంచాయితీబోర్డుకు మెంబరుగా ఉండటం శ్రేష్ఠమా ? లేక 500 మందికి, 100 మందికి ఒకరు సమాధానం పడేటటువంటివారు (మన్నన పొందేవారు) ఉండటం శ్రేష్ఠమా ? అనేదానిని దీర్ఘంగా ఆలోచించాలి. ఇందువల్ల చాలా విషపరిణామాలు ఏర్పడుతాయి. ప్రతి మెంబరు కూడ తన వార్డుకు అవసరము ఉన్నా లేకపోయినా కొన్ని పనులు చేయించుకొంటాడు. లైట్స్ పెట్టించుకొంటాడు. ప్రతి మెంబరుకూడ తన వార్డుకు అవసరం ఉన్నా, లేకపోయినా, కొన్ని ప్రయోజనాలు చేస్తేగాని, తనకు ఓట్స్ రావనే భయంతో కొన్ని పనులు చేస్తాడు.

Municipality యొక్క సౌఖ్యాన్ని చూసి వాటియొక్క ప్రయోజనాలను చూసి ఎవరుకూడ సామాన్యంగా అనుకోరు. Municipality లలో 10 వేలు, 20 వేల జనసంఖ్య ఉంటుంది. అంతకుపైన ఉండదు. పంచా

యితీ బోర్డులు మాత్రం చాల చిన్నవి. కాబట్టి పంచాయితీ బోర్డుకు whole area కు సంబంధించిన మెంబర్లే రావాలని నా అభిప్రాయం. అది అసాధ్యమైనదికాదు గ్రామాల విస్తీర్ణం చాల తక్కువ. జనసంఖ్యకూడ చాల తక్కువే 3, 4 వేల జనసంఖ్య కలిగినటువంటి ఊళ్ళు అనేకచోట్ల ఉన్నాయి. కొన్ని ప్రదేశాలలో హైదరాబాద్‌లో కొంత, రాయలసీమలో కొంత రేగడి ప్రదేశాలలో గాక తక్కిన ఎఱ్ఱప్రదేశాలలో చిన్న చిన్న hamlets ఉంటాయి. రేగడి ప్రదేశాలలో చాలమటుకు పెద్దపెద్ద గ్రామాలే ఒక్కొక్క గ్రామంలో 3 వేలు, 4 వేలు జనసంఖ్య కలిగిన గ్రామాలు అనేకం ఉన్నాయి వాటిని ఒక్కొక్కటిని ఒక్కొక్క పంచాయితీ బోర్డుగా చేయవచ్చు. ఎఱ్ఱప్రదేశాలలో 4, 5 పల్లెలను కలిపి ఒక పంచాయితీ బోర్డుగా చేయవచ్చు. 1000 జనసంఖ్య కలిగినటువంటివి అయినా ఒక పంచాయితీ బోర్డుగా చేస్తే బాగా ఉంటుంది. 500 జనసంఖ్య కలిగిన్న చిన్న గ్రామాన్ని పంచాయితీబోర్డుగా చేసినా కూడ wardలు అనేవి లేకుండాపోతే అంత ఆక్షేపణకరంగా ఉండదు. Hyderabadలో నెలలోపలనే elections జరుగుతాయి. పూర్వం ఏర్పాటు చేసిన constituency లో మాత్రం reserved seats ఉన్నాయి తప్ప తక్కినవన్ని single member కాన్‌స్టిట్యుయన్సీసే చేశారు. అది చాల ఆక్షేపణకరంగా తోస్తున్నది.

అన్నింటికంటె ప్రధానమైనది ఓట్లు ఏవిధంగా తీసుకోవాలి అనేది. Open voting గ్రామాలలో కక్షలకుకూడ కొంతవరకు కారణం అవుతోంది. Madras లో ఈ open voting వల్ల చాల అనర్థాలు జరుగుతున్నాయి నాకు తెలుసు. ఒకప్పుడు నేను District Board member గా నిలబడినప్పుడు ఒక గ్రామంలో 150 మంది ఓటర్లు రాత్రికి రాత్రి ఎవరికి చెప్పకుండా బైలుదేరి పోయినారు. ఒకటి, రెండు దినాలు ఎక్కడనో ఉండి తిరిగి వచ్చారు. కారణం ఏమిటంటే—అప్పటి పరిస్థితులలో చదువురానివాళ్ళు చెయ్యి ఎత్తి open voting చేయవలసి వస్తుంది. దానివల్ల గ్రామాలలో కక్షలు పెరగడానికి చాల అవకాశం ఉన్నది Secrecy voting చేయవలసిందని నేను చాలదినాలుగా సూచిస్తున్నాను. సులభమైన పని. అంత కష్టంకూడ కాదని అనుకుంటాను. Whole Village ని ఒక constituency గా పెట్టుకొని, I.C.S competetive examination లో మనకు కావలసినంత మందిని ఒక list నుంచి ఏ విధంగా ఏరుకుంటామో, అదేవిధంగా 10 మందో, 5 మందో, ఎంతమంది మెంబర్లు కావలెనో అంత మందిని ఎరుకుంటే కక్షలు చాలవరకు తగ్గిపోతాయి. Secrecy voting ను ఏర్పాటు చేయవచ్చు. Ballot paper లోనే రంగులో, బొమ్మలో ఏవో చిహ్నాలు వేసి ఆ విధంగా ఓటు చేయమని చదువురాని వాళ్ళకుకూడ చెప్పవచ్చు. అంతేకాకుండా whole village ని ఒక constituency గా ఏర్పాటు చేస్తున్నప్పుడు ఎంతమంది మెంబర్లు కావలెనో అంతమందికి ఒకేసారి election

పెట్టవలసి ఉన్నది అందరూ ఓటు వేయవలసిందే ఒక ఓటో, రెండు ఓట్లో ఏవిధంగా వచ్చినా అది అంత ప్రమాదమైన విషయం కాదు ఎవరికైతే హెచ్చు ఓట్లు వచ్చినాయో అతను President ఎవరైతే next వచ్చాడో అతను Vice-President తక్కినవాళ్ళను మనకు ఎంతమంది member లు కావలెనో ఒక list ఏర్పాటు చేసుకున్నామంటే గ్రామాలలో కక్షలు చాల వరకు తగ్గిపోతాయి అది నా అనుభవం నేను గ్రామాలలో చాలమందిని విచారించాను కూడ. ఈ విధమైనటువంటి ఏర్పాటు చేసుకుంటే కక్షలు తగ్గిపోతాయి. ఒకటిమాత్రం ప్రశంసనీయమైన విషయం మన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీకూడ చేసినారు

శ్రీ బి శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం-జనరల్) వారు చెప్పిన పద్ధతి ప్రకారం ప్రతిపక్షం ఉండదు. అది proportional రిప్రజెంటేషనా? లేక ...

శ్రీ కె కోటిరెడ్డి : సమాధానం చెప్పడానికి నాకు time లేదు. ప్రత్యేక wards లు, ప్రత్యేక మెంబర్లు, మళ్ళీ దానికి President, Vice- President, Election యివికూడ చాలవరకు కక్షలకు కారణం అవుతున్నాయి ఈప్రకారం చేసినట్లయితే కక్షలు తగ్గిపోతాయి. Whole village లో ఎవరికైతే హెచ్చు ఓట్లు వస్తాయో అతనిని ఎన్నుకోడానికి ప్రజలంతా సమ్మతిపడినారని అనుకోవచ్చు. అతనిని President గా చేసి, తరువాత వానిని Vice- President గా చేసి అదేవిధంగా అందరిని ఎన్నుకుంటే కక్షలు తగ్గిపోతాయి ఈవిషయం గురించి ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచించి ఏదైన మార్పు కావలసిఉంటే త్వరలో చట్టంలో సవరణలు చేసినట్లయితే దేశం బాగుపడుతుందని నానమ్మకం. అట్లా లేకపోయినట్లయితే ఇప్పుడు ఉండేకక్షలు యింకా పెరిగిపోతాయి. ప్రతి గ్రామము పంచాయితిబోర్డు అవుతుంది. కాబట్టి ఆయొక్క ప్రమాదాన్ని తప్పిస్తారనే దృఢనమ్మకంతో విరమిస్తున్నాను.

*శ్రీ కె. వెంకటరత్నం (ఉయ్యూరు) : అధ్యక్షమహాశయా ! నేను ఈనాడు స్థానికస్వపరిపాలనా demand ను గూర్చి మాట్లాడుతున్నాను. ఈనాడు ఉన్నటువంటి స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు యువకులు, పండితులు అని కూడ అనుకుంటాను. అందులో యీనాడు విద్యామంత్రిగారు కూడా దగ్గరలోనే ఉన్నారు. వీరిద్దరికి సంబంధించిన వ్యవహారం Education గాని, స్థానిక స్వపరిపాలనకు సంబంధించినదిగాని అయివున్నది. అసలు administration జరుగుతున్నదా ? లేదా? అనేవిషయం వారు చూడనవసరం లేదు. చూడవలసిన బాధ్యతకూడ వారికున్నట్లు లేదు. General గా స్థానిక స్వపరిపాలన administration లో ఏమైన లోటుపాట్లుఉంటే, ఎక్కడైన తప్పులుంటే వాటిని సరిదిద్దవలసిన బాధ్యత వారిపైఉండగా అదేమీ పట్టించుకో

కుండా "కొబ్బరిచెట్టు ఎందుకు ఎక్కావు అంటే గేదె దూడ గడ్డికోసం" అన్న సామెతగా వారు వ్యవహారం చేస్తున్నారు. తెనాలి మునిసిపాలిటీని supersede చేశారు. దానికి కారణాలు ఏమిటో తెలవివ్వలేదు. తెనాలి మునిసిపాలిటీలో majority గా ఉన్న వారు పరిపాలన నడుపుతూ ఉంటే minorityలో ఉన్న వారికి అనుకూలంగా లేదనే కారణంచేత supersede చేశారు.

విశాఖపట్టణం మునిసిపాలిటీ ఉన్నది. స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులైన సంజీవయ్యగారు ఒప్పుకుంటారో లేదో గాని దానికి Chairman గా ఉన్నటువంటి భానోజీరావుగారే (అసెంబ్లీ మెంబరు) కావాలని supersede చేయించాదని చెప్పుకుంటున్నారు అదేవిధంగా తిరుపతి Municipality. ఈ విధంగా Municipality లను supersede చేస్తూ ఉంటే, ఇది ఏమైనా supersede రాజ్యమా ? లేక ఏదైన పరిపాలన జరుగుతున్నదా? అనే అనుమానం వస్తుంది. ప్రజలచే ఎన్నుకోబడినటువంటి ప్రజాప్రతినిధులే ఎవరో ఒకరు పరిపాలనలోకి వస్తారు. నిజంగా వారేదైన తప్పుచేస్తుంటే సరిదిద్దవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. చేతిలో కలం ఉన్నది కదా అని ఒక్కపోటుతో supersede చేసి పారేశారు. అదేవిధంగా పంచాయితీబోర్డులు ఉన్నాయి. పెడన, మాచెర్ల మేజర్ పంచాయితీ బోర్డులు కూడ చేశారు. general గా చాల ఉన్నాయి. 2, 3 ఉదాహరణలే చెబుతున్నాను. విశాఖపట్టణం, తెనాలి, తిరుపతి మునిసిపాలిటీలు supersede చేయడానికి కారణాలు సహేతుకంగా లేవు ఇక బెజవాడ మునిసిపాలిటీ ఉన్నది. ఆ కమిషనరు ఎవరు చెప్పినా వినడు. కౌన్సిల్ members చెప్పినా, Chairman చెప్పినా Vice-chairman చెప్పినా ఎవరిమాట కూడ పాటించాల్సిన అవసరం ఆయనకు లేదు. Direct గా Hyderabad కే ఉన్నది వారి సంబంధం. ప్రత్యేకంగా బెజవాడ మునిసిపాలిటీ యొక్క telephone నేరుగా హైదరాబాదుకే ఉన్నదని ప్రజలు కూడ చెప్పుకుంటూ ఉంటారు— ఈ కమిషనర్ కు ఎవరిని care చేయవలసిన అవసరంలేదు. ఎన్నడూ కూడ ఎవరిని లెక్కబడినటువంటి ప్రజలమాట వినకపోతే వినకపోవచ్చు. ప్రజలచేత ఎన్నుకో చేయడు, అని. Councillors చెప్పినది, ఆ Chairman చెప్పినదికూడ ఆయన వినేస్థితిలో లేరు. ఇంతవరకు పరిపాలన నివేదిక పంపలేదు ఇంతవరకు budget మునిసిపల్ కౌన్సిల్ కు పంపలేదు. దీనికి జవాబుదారీ ఎవరు ? Municipal చైర్మనా ? కమీషనరా ? ఆ Municipality లో కార్యనిర్వహణ చేయవలసినటువంటి బాధ్యత ఆ కమిషనర్ గారికి ఉన్నది. కాని ఆయన వీటినేమీ లెక్క చేయవలసిన అవసరం కనబడుట లేదు.

చైర్మన్ గారుకూడా చెప్పినప్పటికి ఆ కమిషనర్ గారు ఏమీ పట్టించుకోరు. ఎక్కడనుండి వచ్చారో ఆ రెడ్డిగారు; ఆయనకు యీ రాజ్యంలో ఎవరిచ్చారో

అధికారం! నాకు అర్థం కావడంలేదు. బెజవాడ మునిసిపాలిటీ దురదృష్టవంతమైనదిగా తయారైంది. ప్రభుత్వానికి అనుకూలమైన మనుష్యులు పరిపాలనలోకి రావడంలేదు. ఎన్నిసార్లు supersede చేసినా ప్రభుత్వాన్ని నడుపుతారనుకునే మనుష్యులుమాత్రంరారని మనవిచేస్తున్నాను. ఇంతకుపూర్వం స్థానిక పరిపాలనా శాఖామంత్రిగానున్న శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి కూడా తెలుసు యీ విషయాలన్నీ. ఇప్పటిమంత్రి శ్రీ సంజీవయ్యగారికి కూడా తెలుసు. ఎందుకు ఆ మునిసిపాలిటీ ఆవిధముగా నున్నది? ఏ పెద్దమనిషి ఆ బజారులోకి వెళ్ళడానికి ఆస్కారంలేదు. వెళ్ళితే మనుష్యులను రాసుకొని పోతుంటాయి పందులు. మునిసిపాలిటీ గురించి చరిత్రగా చెప్పుకుంటారు అక్కడివారు. బెజవాడ మునిసిపాలిటీని పాలిస్తున్నవారిలో ఎవరూ ప్రభుత్వానికి అనుకూలమైనవారు రాకపోవడంవలన ఎప్పుడూ ఏదోవిధముగా supersede అయ్యే పరిస్థితులు వస్తుంటాయి. ఇప్పుడూ అదేపరిస్థితి దాపురించింది. ఈ కమిషనర్ గారి పుణ్యమా అంటూ—యింతవరకు ఏ రిపోర్టు పంపించలేదు. 1959-60 బడ్జెటు తయారు చేసి యింతవరకు ప్రభుత్వమునకు పంపించలేదు. ఆవిధంగా పంపించవలసిన బాధ్యత ఆయనమీద వున్నదో, లేదోకూడా తెలియకుండా వుంది. ఇంత నిరంకుశముగా, యిష్టం వచ్చినట్లుగా పరిపాలన సాగుతున్నది. స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రిగారి అనుమతి, యిష్టం లేకుండానే ఆయన యిట్లా చేస్తున్నాడా? అని అడుగుతున్నాను. మునిసిపల్ కౌన్సిలర్ ఏమి చేయగలడు? దానికి జవాబుదారీ ఎవరు? అజమాయిషీ చూడవలసిన బాధ్యత స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రిగారిపై వుందా, లేదా? అని అడుగుతున్నాను. ఆయన స్పష్టంగా చెబుతున్నాడు - మీరెవరు చెప్పినా నేను వినను అని. అంత స్పష్టంగా చెప్పే మనిషిని ఏమి చేయగలరో మీరే ఆలోచించండి. ఇంక తెనాలి, విశాఖపట్నం, తిరుపతి మునిసిపాలిటీలగతే దీనికి పట్టబోతున్నది. ఏమిటి యీ కర్మ? అక్కడి ప్రజలు దోమలతోను, మురుగనీటిపారుదల సౌకర్యాలు లేకను ఎన్నో యిబ్బందులకు గురి అవుతున్నారు.

ఈ సందర్భంలో కృష్ణాజిల్లాకు సంబంధించి ఒక విషయం మనవిజేస్తాను. విద్యాశాఖా మంత్రిగారు కూడా యిప్పుడువుంటే బాగుండేది. వారిడిమాండు వచ్చినపుడు చెబుతాను. 1958 జూన్ 30వ తేదీన కృష్ణాజిల్లా బోర్డు పరిపాలనకు ప్రజలచే ఎన్నుకోనబడిన ప్రతినిధి తరువాత దానిని Special Officer చేతికి అప్పగించారు. Special Officer కు అప్పగించిన తరువాత స్థానిక స్వపరిపాలనాశాఖా మంత్రిగారి బాధ్యత పూర్తిఅయిపోయినట్లేనా? "నాకేమీ బాధ్యతలేదు" అని ఆయనను యీ సభాముఖమున చెప్పమనండి. 1958వ సంవత్సరము తరువాత యీనాటివరకు విద్యారంగములో పరిణామమును

తిలకిస్తే ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్‌లలో complete గా ⅓ భాగం strength తగ్గిపోయింది అభివృద్ధి కావలసిన విద్యావ్యాప్తి యీ విధముగా తగ్గిపోతూవుంటే మంత్రిగారు ఏమిచేస్తున్నారని అడుగుతున్నాను ఏమిచర్య తీసుకున్నారని అడుగుతున్నాను.

తరువాత జిల్లాబోర్డు రోడ్లకొరకు కొంతడబ్బు విడిగా కేటాయించినది. ఆడబ్బును పూర్తిగా ఉపయోగించుతున్నట్లు కనబడదు. 18 మైళ్ళు పొడవు రోడ్డువుంటే అందులో ఒకమైలు, అరమైలు దిగపడిపోయి వుంటుంది. ఆమైలు అరమైలు ఒకచోటకారు నాలుగుచోట్ల వుంటుంది. ఉదాహరణకు రెండు విషయాలు చెబుతాను. సూజీవీడు నుండి వేలుపుచెర్ల పన్నెండు మైళ్ళువుంది. దీనిలో ఒకటి, రెండు మైళ్ళు వేయవలసివుంది. దానిని పూర్తిచేయలేదు అట్లనే నందిగామనుండి జొన్నలగడ్డ మధ్య పదిమైళ్ళ రోడ్డువుంది. అందులో నాలుగు ఫర్లాంగులు మాత్రమే వేయవలసివుంది అది కూడ అట్లనే విడిచిపెట్టబడింది నందిగామ నుండి చందర్లపాలెంకు మధ్య రెండు, మూడుమైళ్ళు అక్కడక్కడ తుంపులు తుంపులుగా వేయవలసివుంది. దానిని పూర్తిచేయలేదు. అదే విధంగా గన్నవరం నుండి వుంగటూరు పుట్టగుంటల మధ్య రెండు, మూడుమైళ్ళు వేయవలసివుంది. దానిని యిప్పటివరకు పూర్తిచేయలేదు

ఇక హైస్కూళ్ళ విషయం చూడండి. మొన్ననే జగ్గయ్యపేట వద్ద ఒక ప్రముఖునికి వెండిగద యివ్వడానికి మనస్థానిక స్వపరిపాలనా శాఖామంత్రిగారు వెళ్లినారు. అక్కడకు వెళ్లినప్పుడు అక్కడి పరిస్థితులేమిటో చూశారో, లేదో తెలియదు ఒక హైస్కూలు భవనమును గోడల దాకా కట్టి ఆపివేశారు. దానికి ప్రత్యేకంగా ప్రభుత్వమేమీ డబ్బు యివ్వవలసిన అవసరంలేదు. ఒక ధర్మాత్ముడు యిచ్చాడు. జిల్లాబోర్డులో వుంది. ఆ డబ్బు తీసుకొని భవనమును పూర్తిచేయవచ్చును. కాని అది అట్లానే ఆరు సంవత్సరములనుండి పడివున్నది. అక్కడి విద్యార్థులు వర్షంలో కురిసే గడ్డిపాకలలో వుంటుంటారు. ప్రముఖునికి వెండిగద యివ్వడానికి వెళ్లిన శ్రీ సంజీవయ్యగారు అప్పుడైనా కళ్లారా యీ పరిస్థితులను గమనించారో, లేదో తెలియదు. ఎవరికో గదలుయిచ్చి దేశాన్ని ఉద్ధరించ ప్రయత్నం చేసేకంటే- యిటువంటివాటిని అభివృద్ధిచేయవలసిన అవసరముందా, లేదా ? అని ప్రశ్నిస్తున్నాను.

అదేవిధంగా వంతెనలు కూడా వున్నాయి. లోకల్ బోర్డు పరిపాలన అంటే ఊరికే కూర్చోవడమేనా ? ఏమైనా చేయడముందా ? లేదా ? అని అడుగుతున్నాను. గత 8 సంవత్సరముల నుండి ప్రభుత్వమేమైనా జిల్లాబోర్డుకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలను చేసిందా ?

ఆయా జిల్లాబోర్డులలో జరుగుతున్న కార్యక్రమా లేమిటో మంత్రిగారు ఒక్క వావుగంటసేపు అయినా ఆలోచించారా? ఒక్క నిముషంసేపు కూడా ఆలోచించలేదని చెప్పకతప్పదు. "ఏదో వస్తున్నాం, పోతున్నాం, పరిపాలన చేస్తున్నాం" అని చెబుతున్నారు. ఎందుకు యీ విధముగా జరుగుతున్నది? లేకపోతే యీ డిపార్టుమెంటునే ఎత్తివేయండి. ఉండాలంటూరా? మంత్రిగారు అక్కడ వుండే P. A. తో అజమాయిషీ చేస్తూండవలెను. తానే స్వయంగా వచ్చి చూడవలసిన కార్యక్రమా లనేకమున్నాయి. ఈమధ్య జగ్గయ్యపేట బోర్డు హైస్కూలును గూర్చి I. G. గారికి అక్కడి ప్రజలు చెప్పుకున్నారు. ఆ విషయం పేపర్లో వచ్చింది. మంత్రిగారు గ్రామాలకు సంచారము నిమిత్తం వెళుతున్నప్పుడు అక్కడి పరిస్థితులన్నీ పరిశీలించవలసియున్నది. ఆవిధముగా చూడకుండడము న్యాయముకాదని మనవిజేస్తున్నాను. 'చూస్తున్నాము' అని మంత్రిగారు ధైర్యంగా యిక్కడ చెప్పలేరని మనవిజేస్తున్నాను. చెప్పవలసిన ముఖ్య విషయాలు యింకను వున్నప్పటికి సమయములేదు గనుక నేను యింతటితో సెలవుతీసుకుంటున్నాను.

*శ్రీ డి. రామబ్రహ్మం (కుప్పం) : అధ్యక్షా, సుమారు 70 లక్షల రూపాయిలకు సంబంధించిన యీ స్థానిక స్వపరిపాలన పద్దును నేను పూర్తిగా ఆమోదిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను

జిల్లాబోర్డుల పరిపాలన Special Officers అధీనములోకి వచ్చినతరువాత స్థానిక స్వపరిపాలనా కార్యక్రమములు చాలావరకు కుంటుపడినవని చెప్పుటకు నేను సంకోచించుటలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం యిప్పటికైనా గుర్తించి పంచాయితీ ఎన్నికలు గ్రామస్థాయిలో గాకుండా బ్లాకుస్థాయిలో నూతనంగా జరుగునట్లు ఏర్పాటుచేసినందుకు, జిల్లా పరిషత్తులు నెలకొల్పుటకు పూనుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. పంచాయితీ ఎన్నికలకు సంబంధించి మిత్రులు కోటిరెడ్డిగారు, యితరులు కొన్ని విషయాలు తెలియజేశారు. ప్రత్యక్ష ఎన్నికలు జరుపుతుండడమువలన గ్రామాలలో కొట్లాటలు, కక్షలు పెరిగి దేశాభివృద్ధికి లోటుకలుగుతున్నది. ఇదివరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసువారు ఒక సూచన చేసివున్నారు. ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను నిలబెట్టకుండా వుండుట మంచిదని వారు వుద్దేశించినారు.

పార్టీ కక్షలను గ్రామస్థాయిలో లేవదీయకుండా గ్రామ సౌభాగ్యాన్ని చేకూర్చడానికి అన్ని పార్టీలు కృషిచేయాలి. గ్రామాలు పార్టీలకు అతీతంగా ఉండేటట్లు చేయాలని యీసభద్వారా నేను మనవిచేస్తున్నాను. అట్లా చేసినట్లయితే మనగ్రామాల అభ్యున్నతి బాగా పెంపొందుతుందని ఆశిస్తున్నాను. ఇది ప్రజాప్రభుత్వం కనుక మైనర్ పంచాయతీలలోకూడ సభ్యులుగా చాల

నుంది వస్తున్నారు. చదువురానివారుకూడ పంచాయతీ అధ్యక్షులుగా ఉండే అవకాశం ఉన్నది. ప్రభుత్వంవారు 'పంచాయతీ అధ్యక్షులుగా ఉండేవారికి చదువను, వ్రాయను తెలిసిఉండా'లని ఒక ప్రత్యేకమైన G. O. issue చేయించాలని నేను సూచిస్తున్నాను. Land revenue నుంచి కొంతభాగాన్ని స్థానిక స్వపరిపాలనశాఖకు ఇస్తామని సూచించినందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఆంధ్రప్రాంతంలో land revenue నుంచి 12½% పంచాయతీలకు ఇవ్వాలని చట్టంఉన్నప్పటికి అది అమలులోలేదు. ఇకనైనా దానిని అమలులోకి పెట్టాలని ఉత్తరువులు జారీచేయిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. Land Revenue Collection కూడ పంచాయతీలకు అప్పచెప్పితే ప్రభుత్వానికి కూడా కొంతఖర్చులు తగ్గుతాయి. 12½% గాని 20% గాని వాటికి ప్రత్యేకించినట్లయితే, పంచాయతీలు అభివృద్ధిలోకి వస్తాయని అభిప్రాయపడుతున్నాను.

మైనర్ పంచాయతీలలో ఎన్నికలకు నిలబడడానికి స్త్రీకి సాహసం వుండదు కనుక గ్రామస్థాయిలో ఒకస్త్రీని nominate చేసుకోడానికి ఒక ప్రత్యేకమైన provision ఏర్పాటుచేశారు. అట్లాగే, జిల్లాపరిషత్తులలోకూడ కొన్ని సంవత్సరాలవరకు ప్రత్యేకంగా ఇద్దరుస్త్రీలను nominate చేసుకొనేందుకు అవకాశం కల్పించాలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

మైనర్ పంచాయతీలు, మేజర్ పంచాయతీలు వరుసగా 100 రూపాయలు, 500 రూపాయలవరకు పైవారి ఉత్తరువులులేకుండానే ఖర్చుపెట్టి ఒక్క చిన్నపనులు చేసుకోడానికి ప్రత్యేకమైన అవకాశం ఇచ్చినట్లయితే, ప్రతి చిన్నపనికి కాగితాలు పైనుంచి క్రిందికి, క్రిందినుంచిపైకి వెళ్ళే స్థాయి పోయి, పనులు తొందరగా జరుగుతాయి కాబట్టి అటువంటి ప్రత్యేకాధికారాలు ఇవ్వవలసినదిగా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. మనం జిల్లా పరిషత్తులను ఏర్పాటు చేసుకోబోతున్నాము. ఈ బిల్లు యిప్పుడు సెలక్టుకమిటీ స్థాయిలో ఉన్నది. దాంట్లో కొన్ని లోపాలు లేకపోలేదు. అందులోని లోపాలను సవరించి non-official President ను ఏర్పాటు చేసుకొంటే, అక్కడ ఉన్న 7 standing committee లను కూడ, వాటిలోని సభ్యులనుంచి chairman ను ఎన్నుకొంటే బాగుంటుంది. జిల్లాలలోఉన్న అన్ని శాఖలనుకూడ ఆ standing committee లకు అప్పజెప్పి, రాష్ట్ర స్థాయిలో cabinet ఉన్నవిధంగానే జిల్లా స్థాయిలో వాటినికూడ భావించాలని కోరుతున్నాను. Cabinet లోని మంత్రులకు రాష్ట్రస్థాయిలో ఉన్న అధికారాలను, వసతులను కల్పించినట్లుగానే జిల్లాస్థాయిలో ఆ కమిటీల చైర్మన్‌కు ప్రత్యేకమైన వసతులు కల్పించడానికి ప్రభుత్వం అంగీకరించి,-ఆ జిల్లాపరిషత్తును మన అసెంబ్లీ

స్థాయిలో నడిపించే ఏర్పాటు చేయించాలని సూచిస్తూ, యీ అవకాశం ఇచ్చిన మీకు వందనాలు తెలుపుతూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) అధ్యక్షా, మంత్రిగారు యీ డిమాండును ప్రతిపాదిస్తూ "3 కోట్ల రూపాయలే చాల తేలికగా ఉంది" అని చాల తేలికగా మాట్లాడారు. స్థానిక స్వపరిపాలన అనేది జాతీయోద్యమానికి యీ ప్రజాస్వామ్యానికి ప్రధానంగా ఉన్నటువంటి సమస్య. అదృష్టమో, దురదృష్టమో తెలియదు కాని, ఇండియా రిపబ్లిక్‌గా అవతరించిన రెండు సంవత్సరాలకు ఆంధ్రప్రాంతంలో ఈ స్థానికసంస్థల మనుగడకి స్వస్తిచెప్పబడింది. రాజగోపాలచారిగారి ధర్మమా అని యిది ప్రారంభమయింది. వారు 6 నెలల పాటు ప్రాణం పోస్తున్నాం అన్నారు. ఈనాడు సంజీవయ్యగారు యీ శాఖకు మంత్రిగా ఉన్నారు కనుక జిల్లాబోర్డులు చచ్చిపోవడానికి కావలసినంత సంజీవం పోసినారు. ఇవి మళ్ళా తిరిగి రాకుండా ఉండేపద్ధతిలో చేశారు సంజీవం పోస్తే ఎవరైనా బ్రతుకుతారని మా ఆశ. కాని, ఇప్పుడు మళ్ళా రానీయకుండా చచ్చిపోయేందుకు సంజీవం పోశారు. ఇక చచ్చిపోయిన శవాన్ని గురించి ఏమి ఆలోచిస్తారు? జిల్లా బోర్డులను గురించి ఆలోచించడానికి ఏమి ఉంది ? అంటే జిల్లాబోర్డులు పోయాయి, వాటికిబదులు ఏవో తెస్తున్నాము అంటున్నారు. అది యింతవరకు తేలలేదు. ఆంధ్రరాష్ట్రంలో ఉన్నటువంటి జిల్లాబోర్డుల పరిపాలనలో చెప్పుకోడానికి అధికారం ఉన్నవ్యక్తి ఎవ్వరూ లేరు. ఇది వికేంద్రీకరణమో, కేంద్రీకరణమో ఎవ్వరికీ బోధపడదు. కేంద్రీకరణ అందామా అంటే సరాసరి వెళ్ళి మంత్రులతో చెప్పుకోడానికి సాధ్యంకాదు. వికేంద్రీకరణ అందామా అంటే వినడానికి క్రింద మనుష్యులులేరు. Special Officers కు delegation of powers అంటూ ఎక్కువ అధికారాలిచ్చారు. ఆపైన కలెక్టరును పెట్టారు. వారిని ఏమైనా అడిగితే, ఏమి కాగితం పంపించారో నాకు తెలియదు అంటారు. పోనీ, policy అయినా తెలుసా అంటే policy కి వ్యతిరేకమైన జవాబు వచ్చినప్పుడు ముఖాముఖిన "ఇట్లా ఎందుకు వచ్చింది?" అని special officer ను అడిగితే P. A పంపించి ఉంటాడేమో అంటారు. మరి ఆయనకు వ్యతిరేకంగా చేయడానికా P.A. ను నియమించినది? ఇక ఆ P.A. ఎందుకో అర్థంకావడంలేదు. P.A అంటే ఆయన పేరే P.A. P.A. అంటే ఒక పెద్ద ఆఫీసరు అని చాలమంది అనుకొంటారు. "మా నాన్న P.A "అని చిన్నపిల్లలు చెబుతూంటారు. "ఎవరికి P. A." అంటే జిల్లాబోర్డుకే P. A అంటారు. నిజంగా, P. A. అనేవారు కలెక్టరుకు Personal Assistant. ఇప్పుడు Personal Assistant అనేది పోయి personal authority అయిపోయారు P .A. అనే పదవి Personal authority క్రింద వ్యవహరిస్తున్నది. ఇంతకూ

ప్రభుత్వంవారు జిల్లాబోర్డుల పరిపాలనను అంతమొందించదలచుకొన్నారా, ఉంచదలచుకొన్నారా? అంతమొందించదలచుకుంటే ఇక చెప్పేదేమీలేదు. ఏదో మార్పు చేస్తామంటున్నారు. మార్పు చేసేలోగా దీనిపరిణామం ఏమి కావాలి?

*(Mr. Speaker in the Chair)*

School buildings కు కావలసిన డబ్బును కొంత తగ్గించమని జవహర్‌లాల్ నెహ్రూగారు చెబుతుంటే మాజిల్లాబోర్డు Special Officer గారు అంటే P.A "మీరు బాగా డబ్బుయిచ్చినట్లయితే, recurring expenditure కూడ మీరే యిచ్చినట్లయితే school పెడతా"మని మాకు ఉత్తరం వ్రాశారు. 3 సంవత్సరాల వరకు recurring expenditure ఎవరైనా ఇచ్చి నెకండరి స్కూలు నడిపించే అధికారంనాకు ఇస్తే యిక ఎన్నిసంవత్సరాలైనా నడపగలను establish అయిన school కు జిల్లాబోర్డు ఎందుకు? Building కు recurring expenditure కు కూడ ప్రజలే డబ్బు ఇస్తే ఇక జిల్లాబోర్డు ఎందుకు? డబ్బు ఇచ్చినా వారు నడుపుకోలేరా? మరి, యీ పద్ధతి ఏమిటో అర్థం కావడంలేదు.

ఇక రోడ్లు విషయంలో నిర్ణయాలు జిల్లాబోర్డులో జరగడంలేదు. Cabinet level లోనే నిర్ణయాలు జరుగుతున్నాయి. కేంద్రీకరణ హైదరాబాదులోనే జరుగుతున్నది. పంచాయితీబోర్డుల ఎలక్షనులనుంచి, జిల్లాబోర్డుల వ్యవహారాలనుంచి, ఒక school తీసేయడం వరకు అన్ని విషయాలుకూడ ప్రభుత్వానికి రావాలి ఈ విధానాన్ని మన ప్రభుత్వం మార్చుకోకపోతే లాభంలేదు. ఇక మునిసిపాలిటీలున్నాయి. గుంటూరు మునిసిపాలిటీవారు drainage system కోసం మొత్తుకుంటున్నారు కాని, యింతవరకు దానికి ఒకదారి ఏర్పడలేదు. గుంటూరు టౌను పెరిగిపోతున్నది. మునిసిపాలిటీకి drainage system అమలుచేసే అవకాశం ఇవ్వకపోతే మలేరియా మున్నగు వ్యాధులతో ప్రజలు బాధలు పడవలసి వుంటుంది. Latest research వల్ల మలేరియాకూడ వస్తుందని తెలిసినందువల్ల ఆ అనుమానంతో, భయంతో ప్రజలు బాధపడుతున్నారు.

ఈ మలేరియా వ్యాధి పేరు చెబితేనే ప్రజలందరికీ గుండె పగులుతూ ఉంటుంది. దీనికికారణము ఏప్రదేశము అయినా మలేరియా tract గా ఎక్కువగఉంటే అక్కడ యీవ్యాధి తప్పకవస్తుందని అంటున్నారు. కాబట్టి ఈవ్యాధి అందరికీ చుట్టుకొని, విజృంభించకుండా తగినచర్య తీసుకోవాలంటే ముందు drainage system ఏర్పాటు చేసుకోవాలి. ప్రభుత్వము దీనినిగురించి త్వరలో ఏర్పాటు చేయాలని అంటున్నాను.

తరువాత గ్రామపంచాయతీల విషయము ఒకటి ఉన్నది. పంచాయతీ పరిపాలన విషయములో ప్రభుత్వము ఎంతవరకు అధికారము యిస్తుందో, ఇస్తున్నదో ఇంకా తేలవలసియున్నది. అధికారాలు ఇస్తాము, ఇస్తామని అంటున్నారు గాని, అది ఎంతవరకో చెప్పాలి. అధికారాలువస్తాయని పంచాయతీ బోర్డు వారికి ఆశగాఉన్నది. ఇదివరకు చంద్రమౌళిగారి యాజమాన్యమున ఒకబిల్లు తెచ్చారు. దానిప్రకారము delegation of powers కలెక్టరుకు వచ్చినట్లైతే బాగాఉండేది. ఈ powers ఎంతవరకు అనేది ఖచ్చితముగ చెప్పటానికి చిక్కు వస్తున్నది. Decentralization ను గురించి కూడ ఒక Bill ఉన్నది. దాని యొక్క రూపమెట్టిదో తేలేవరకు పంచాయతీలకు breathing time దొరుకుతున్నది. దానిరూపము ఏమిటో, చెప్పుమని అడిగితే. అది తెస్తున్నాముగదా! వస్తుందిగదా! ఇంతలోకి తొందరఎందుకు? అని అంటున్నారు. ఆబిల్లుకోసము పంచాయతిబోర్డులు ఎదురు చూస్తున్నవి. ప్రస్తుత పంచాయతీ పరిపాలనా విధానము ఏమాత్రముకూడ తృప్తికరముగ లేదని చెబుతున్నాను. కాని నేను ఒక్కవిషయము మాత్రము ప్రభుత్వము దృష్టికి తెదలచుకున్నాను. అధికారాలు పంచాయితీ బోర్డులకు ఇచ్చేటప్పుడు, వారు ఇష్టము వచ్చినట్లుగా పన్నువేసే అధికారము మాత్రము ఇవ్వకూడదని అంటున్నాను. పంచాయతీలకు పన్నుల విషయములో ఎక్కువగ పెత్తనము ఇవ్వకూడదని నా అభిప్రాయము. ఏమైనప్పటికినీ, పంచాయతీ పరిపాలననుగురించి మార్పులు అవసరమని చెబుతున్నాను.

తరువాత ఆంధ్ర యూనివర్సిటీని గురించి ఒక్క విషయము మనవిచేసి ముగించదలచాను. ఆంధ్ర యూనివర్సిటీ కాంపస్ ఏరియా అంతాకూడ విశాఖ పట్టణము మునిసిపాలిటీక్రింద ఉన్నది. ఆ ఏరియాలో జరిగే scavenging work అంతా మునిసిపాలిటీవారిద్వారానే జరుగుతున్నది. అంతపెద్ద Compass area కు ఇద్దరు scavengers ను మాత్రమే ఇచ్చి పనిజరిపిస్తున్నారు. రోడ్లు వేయడము, street lighting, lavatories వగైరాలు అన్నికూడ మునిసిపాలిటీవారే చూస్తున్నారు Water supply కోసము దాదాపు 75 వేల రూపాయలు మునిసిపాలిటీవారికి యిస్తున్నారు. నీటిసప్లయి సరిగా జరగడము లేదని తెలుస్తున్నది. పరీక్షలుజరిగేది రెండునెలలు. ఆ రెండు నెలలలోను విద్యార్థులు experiment చేయటానికి నీటిసప్లయి చాలా అవసరముగ ఉంటుంది. ఆ రెండు నెలలలోను నీటిసప్లయి సరిగాచేయకుండా అట్లాగే సర్దుకోండి అని చెప్పడం, ఏదోవిధముగ కాలయాపన చేయడము జరుగుతున్నది. ఈయూనివర్సిటీ కాంపస్ ఏరియా చాలాపెద్దది. విశాలమైనది. అందులో చాలా buildings ఉన్నవి. యూనివర్సిటీకి చాలా ఆదాయము వస్తున్నది. Water

supply మునిసిపాలిటీవారికి entrust చేయడమువల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నవి. ప్రభుత్వమువారు Oil Refineries కు water supply control అంతా తనచేతిలో పెట్టుకొని గోస్తనీనదినుంచి నీరును సప్లయి చేస్తున్నారు. అలాగే మునిసిపాలిటీవారికి సప్లయి చేస్తున్నారు. అదేమాదిరి యూనివర్సిటీ కాంపస్‌కు మునిసిపాలిటీవారిద్వారా సప్లయి చేసేబదులు ప్రభుత్వమే చేయడము మంచిది. ఆంధ్ర యూనివర్సిటీ autonomous body అని చెబుతున్నప్పుడు, ఈ water supply కు మునిసిపాలిటీవారిమీద ఎందువల్ల ఆధారపడి ఉండాలి? అందువల్ల ఈ water supply మునిసిపాలిటీ చేతిలోనుంచి తప్పించి, ప్రభుత్వమే సప్లయి చేయమని కోరుతున్నాను ఈ విధముగ చేస్తే, యూనివర్సిటీవారు మునిసిపాలిటీకి యిచ్చే డబ్బుకూడ తగ్గిపోతుంది. యూనివర్సిటీయొక్క autonomy ని నిలబెట్టినట్లవుతుంది. దీనికి మునిసిపాలిటీయొక్క సంబంధము ఎత్తివేయమని పాలసీగా ఏర్పాటు చేయ వలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ చిన్నప్ప (మహబూబ్‌నగర్): అధ్యక్షా, స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన స్థానిక స్వపరిపాలనా demand ను బలపరుస్తూ నా అనుభవమురీత్యా కొన్ని సూచనలను ప్రభుత్వానికి చేయదలచుకున్నాను మంత్రిగారు ప్రసంగిస్తూ స్థానిక స్వపరిపాలనా శాఖకు ఆదాయము హెచ్చుగా వచ్చేటట్లు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లుకూడ చెప్పారు. దానికి నేను వారిని అభినందిస్తున్నాను. అంతేకాకుండా ఇప్పుడు మనమిత్రులు శ్రీ బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ చదువు రానివారు పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లుగా ఎన్నిక కాకూడదనే చట్టము రావాలని చెప్పినారు. నేను వారిసూచనను ఆమోదించ లేకపోతూ వున్నాను. ప్రజాసేవ ఎవరు చేస్తారో వారే ప్రజాపరిపాలనకు అర్హులు. మరియు చదువు వచ్చాక వారే ఎక్కువ శ్రమచేసి ప్రజల స్థితిగతులను చక్కపరుస్తున్నారు. అందుచేత చదువు రానివారు ప్రెసిడెంట్లు కాకూడదని వారుచెప్పడము నాకు చాలా కష్టముగా కనుపిస్తున్నది. ఇప్పుడు మన పరిపాలనావ్యవస్థ పూర్వము బ్రిటిష్‌వారి కాలములో ఏవిధముగా నడిచిందో అదేవిధముగా నడుస్తున్నది. అంతా కాకపోయినా ఇంకా చాలావరకు ఆఫీసర్లు తమ పూర్వ దృక్పథాన్ని విడిచిపెట్టలేదు. మన ముఖ్యమంత్రిగారు సమభావంతో ఏ విధముగా ప్రజాసేవ చేస్తున్నారో అదేవిధముగా క్రింది ఉద్యోగులుకూడ తమ దృక్పథాన్ని మార్చుకొని ప్రజాసేవకు పూనుకోవాలి. కేవలము సూట్లు బూట్లు వేసుకొని వచ్చినవారినే ఆదరించి మాట్లాడడము తక్కినవారిని పలుక రించక పోవడము యీ మన స్తత్వము గల ఆఫీసర్లు యింకా వున్నారు. గ్రామాలలో వుండే గ్రామాధికారులకు రైతులకు పట్టాపెండబుల్లు యిచ్చే

విషయములో చాలా చిక్కులు పెట్టుచున్నారు. అందుచేత వాగు-ాడ తమ దృక్పథమును మార్చుకొనేటట్లుగా ప్రభుత్వము తగుకృషి చేయాలని కోరుతూ యీ సమయాన్ని నాకిచ్చినందుకు మీకు నా కృతజ్ఞతాభివందనములు తెలియ జేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ యమ్. నాగిరెడ్డి (మాచర్ల) : అధ్యక్షా, ఇప్పుడు స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ డిమాండును Excise demand తోకూడ కలిపి ప్రవేశపెట్టవలసినదిగా గత సంవత్సరమే కోరివుంటిమి. కాని యిందులో మార్పేమీ రాలేదు. మరొక విశేషమేమంటే యీ Local Boards కు సంబం ధించినటువంటి Civil Works వగైరా వేరొక డిమాండులో చూపడము, యితర డిమాండులలో చూపవలసిన వివరములు యీ డిమాండులో చూపడను జరిగినవి. కేవలము Local Boards విషయములో శ్రద్ధవహిస్తున్నట్లు, ఆదా యము పెరిగినట్లు చెప్పారు. Civil works, Grants to Village Pan chayats, Water Supply, Drainage schemes మొదలగు అభివృద్ధి కార్య క్రమాలు Local Boards అధీనములో వున్నవి. గతసంవత్సరము యీ కార్య క్రమాలకు 55లక్షల 33వేల రూపాయలను కేటాయించగా, యీసంవత్సరము 43 లక్షల 17 వేల 9 వందల రూపాయలు మాత్రమే కేటాయించారు. గత సంవ త్సరము కంటె యీ సంవత్సరము ఎక్కువ అభివృద్ధిచేయాలని ఒకప్రక్క అంటూనే మరొకప్రక్క గతసంవత్సరము కంటె సుమారు 12లక్షల 25 వేల రూపాయిలు తక్కువచేసి కేటాయించినారు. ఈ Local Boards వద్దను చూస్తే పంచాయితీ లకు ఆంధ్రపంచాయితీ ఆక్టులోని 111 వ సెక్షను ప్రకారము యివ్వవలసిన 12½ % గ్రాంటును రద్దుచేసారు. అదేవిధముగా తెలంగాణా ప్రాంతానికి సంబంధించి నంతవరకు తెలంగాణా పంచాయితీ ఆక్టు ప్రకారము 15% ప్రభుత్వము యివ్వ వలసివున్నది. పంచాయితీలు ఇతోధికముగా తెలంగాణా ప్రాంతములో నెల కొల్పుతున్నారు. కాని యీ విషయములో పంచాయితీలకు మొత్తముగా 9 లక్షల 61 వేల 6 వందల రూపాయలు యివ్వవలసినదని కేటాయించగా, యీ సంవత్సరము 5 లక్షల 22 వేల 6 వందల రూపాయలు మాత్రమే కేటాయించి నారు. ఒక ప్రక్క పంచాయితీల సంఖ్య పెరుగుతున్నది. రెండవ ప్రక్క ప్రభుత్వము యివ్వవలసిన గ్రాంట్లు తగ్గిపోతూవున్నవి. ఏవిధముగా స్థానిక పరి పాలనాశాఖవారు పంచాయితీలకు ఆర్థికస్థోమత కలిగించనున్నారో తెలియదు. అంతేకాదు. హైదరాబాద్ కార్పొరేషన్‌కు ప్రభుత్వము గతసంవత్సరము 10 లక్షల 28 వేల రూపాయలు మంజూరుచేసి, యీ సంవత్సరము అసలు ఏమీ యివ్వలేదు. అదే సికింద్రాబాద్ మునిసిపాలిటీవారికి conservancy నిమిత్తము 33 వేల 5 వందల రూపాయలు గతసంవత్సరము కేటాయించి, యీసంవత్సరం

46 వేల 3 వందల రూపాయలు మాత్రమే కేటాయించినారు. మొత్తముపైని గతసంవత్సరము స్థానిక స్వపరిపాలనాశాఖకు కేటాయించిన మొత్తము యీ సంవత్సరము అధికము కావలసివుండగా, తక్కువ మొత్తము కేటాయించినట్లు స్పష్టముగా కనబడుతూవుంది. హైదరాబాద్ కార్పొరేషనువారు చెప్పుతున్న విషయాలను బట్టి చూస్తే ప్రభుత్వము, విద్యుచ్ఛక్తి, నీటిసప్లయి వగైరాల క్రింద యివ్వతేలిన బాకీ యింతవరకు యివ్వలేదని, వారు పదేపదే ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి యింతవరకు ఆ బాకీ తీర్చలేదని తెలుస్తున్నది. 'Contributions' heading క్రింద పంచాయితీలకు 1953-59 వ సంవత్సరములో 28లక్షల 12వేల 6 వందల రూపాయలు కేటాయించి, 1959-60 వ సంవత్సరానికి 16 లక్షల 52 వేల రూపాయలు మాత్రమే కేటాయించినట్లు స్పష్టముగా కనుపడుతోంది. అందుచేత యీ శాఖపై ప్రభుత్వము శ్రద్ధవహించకుండా దినదినానికి దిగజార్చు తున్నదని ప్రభుత్వానికి తెలియజేయదలచుకున్నాను. ఇక జిల్లాబోర్డుల విషయములో ప్రభుత్వము ఎప్పటికప్పుడే ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పతూ కాలయాపన చేస్తున్నది మంత్రులందరు యీ విషయముపై చాలా ఉదారమైన ప్రకటనలు చేస్తున్నారే గాని అవి ఆచరణలో మాత్రము నిష్ప్రయోజనమై పోతున్నవి. ప్రభుత్వ ప్లానింగుమంత్రిగారు జిల్లాపరిషత్తులు, పంచాయితీ సమితులు చేస్తున్నామని ఒక బిల్లును రూపొందించి సెలక్టుకమిటీ స్థాయిలో దానిని పరిశీలించుతున్న సమయములో ఆ మంత్రిగారు పదవిని విడిచిపెట్టడము సెలక్టు కమిటీ రద్దుపడము మొదలగునవి జరిగినవి. ఇకముందు సెలక్టుకమిటీ నొకదానిని నియమించి యీ కార్యక్రమమంతా జరిపించవలసివుంది. ఇదంతా జరిగేటప్పటికి ఎన్నిసంవత్సరాలు పడుతుందో తెలియదు. కనీసము మంత్రిగారు తమ వాగ్దానాన్ని నిలబెట్టుకొనడానికైనా యీ జిల్లాపరిషత్తుల బిల్లు తొందరగా శాసనసభలో తుది నిర్ణయానికై ప్రవేశపెట్టుతారని ఆశిస్తున్నాను. ప్రస్తుతము జిల్లాబోర్డులు రద్దయి స్పెషల్ ఆఫీసర్లు పరిపాలనా కార్యక్రమము నిర్వహించుతూ వుండటముచేత యేచిన్న కార్యక్రమము అమలు జరుపవలెనన్నా వారికి వీలుకాకుండా ప్రభుత్వ ఆమోదము పొందవలసి వస్తున్నది. ఉదాహరణకు మా పల్నాడు తాలూకా దాచపల్లి గ్రామంలో ఒక L. A. dispensary స్థాపించాలని 1942 వ సం॥లో పని ప్రారంభించినారు. అది యింత వరకు పూర్తికాలేదు. ఇటువంటి ఉదాహరణలనేకము వున్నాయి. రాష్ట్రములో అనేక మునిసిపాలిటీలలో slum clearance కార్యక్రమము చాలా వెనుకబడి వున్నది మాగుంటూరు పట్టణంలో కూడ slum areas చాలా వున్నాయి. అంతే కాకుండా యీ slum areas లో నివసించే పేద ప్రజానీకానికి నీటి సరఫరా లేనందువల్ల చాలా బాధలు పడుచున్నారు. slum areas ను ఆనుకొనివున్న ప్రాంతాలకు పైపులుద్వారా నీరు సరఫరా

చేయబడుతున్నది. గాని slum area లో వున్నవారు వేసవికాలములో నీరు దొరకక చాలా అవస్థలు పడుతున్నారు. ధనవంతులు నీరు కొనుక్కునే శక్తి కలిగి వున్నప్పటికి అట్టివారికి వుచితముగా నీరు సరఫరా చేస్తున్నారు అందు చేత slum areas కూడ taps మంజూరు చేయవలసి వుంటుందని యీ విషయములో ప్రభుత్వము తగు శ్రద్ధ వహించలేదని చెప్పదలచుకున్నాను.

నాకుముందు కాకాని వెంకటరత్నముగారు విజయవాడ మునిసిపాలిటీ గురించి మాట్లాడారు. అక్కడి కమిషనరుకి, కౌన్సిలర్లకు సరిపడదు. చైర్మన్ చెప్పినమాట కమిషనరు వినడు. ఒక Deprtment కి ఇంకొక deprtment కి Co-ordination లేదు. I.G. of Local Administration చెప్పినప్పటికి ఇంతవరకు బడ్జెట్టు ప్రవేశ పెట్టలేదు. పైగా I. G. ఎవ్వరు? నాకు చెప్పడానికి అనే స్థితిలో వున్నాడు. ఆ కమీషనరుకు ఎక్కడ నుంచి సహాయము వస్తోందో అర్థము కావడములేదు. మునిసిపాలిటీలకు, పంచాయితీలకు ఎక్కువ అధికారాలు, హక్కులు ఇస్తున్నాము అంటున్నారు. కౌన్సిలర్లుచెప్పిన ఏవిషయాన్ని ఆయన చేయడములేదు. అంటే అధికారమంతా కమిషనరుల చేతుల్లో వుందా లేక ప్రభుత్వము చేయించుచున్నదా అని అనుమానము కలుగక మానదు. అటు వంటి సందర్భములలో చైర్మన్ వున్న ఉపయోగమేమి ? రిజా లైసెన్సులు ఎక్కువ మొత్తములో వుండడము మూలాన ఆ పన్నులన్నీ రిజాలులాగే వారిమీదనే పడుతున్నవనే విషయము విదితము. నల్గొండజిల్లాలో సంవత్స రానికి రు. 10, 12 లు రిజా లైసెన్సుక్రింద చెల్లించాలట. ఈ licence fees ను రద్దు చేయవలసిన అవసరము ఎంతైనా వుంది అని మనవిచేస్తున్నాను. ఇక పంచాయితీల విషయము, ఎన్నికల విషయములో ప్రభుత్వదృష్టికి పదేపదే తీసుకొని వస్తున్నాము. Secret ballot పెట్టమని పదేపదే చెపుతున్నాము. హరిజన కులమునుంచి వచ్చిన సంజీవయ్యగారికి తెలుసు. హరిజనులను రాకుండా ఏవిధముగా భూస్వాములు దౌర్జన్యము చేస్తున్నదీ వారికి తెలుసు. రహస్య బాలట్ పెట్టమంటే దానికి ఎక్కువ ఖర్చులు భరించవలసి వుంటుందని ససేమిరా కాదు అంటున్నారు. కాని తెలంగాణా ప్రాంతములో రహస్య బాలటుపద్ధతి వున్నది. కాని ఆంధ్రప్రాంతములో లేదు. అక్కడ open ballot పద్ధతి వుంది. సమన్వయము చేస్తామని చెపుతున్నారు. ఏమి సమన్వయము చేయడమో అర్థము చేసుకొనలేని పరిస్థితి ఏర్పడింది. దీనిమూలముగా ప్రజల హక్కులను దిగజారుస్తున్నారనేది స్పష్టపడుతుంది. ఇక ఆర్థిక విషయాలు చూద్దాము. Income tax, Sales tax, Entertainment tax మొదలైనవి ఉన్నవి. అన్నిటిని కూడ ప్రభుత్వమే తీసుకొంటున్నది. Land revenue వుంది. ఇవన్నీ ప్రభుత్వమే తీసుకొంటూ పంచాయితీలకు, మునిసిపాలిటీలకు స్వపరిపాల

సాధికారము యిస్తున్నామంటే అధికారములేని పరిపాలన ఇవ్వడము అని బోధ పడుతుంది. అందుచేత వారు ఏ పని చేయాలన్నా చేయలేకపోతున్నారు Entertainment tax లో ఇదివరకు 5% తీసుకొంటూ వుండేది కాని ఇప్పుడు 10% కు పెంచడము జరిగింది. ఈ Entertainment tax అంతా మునిసిపాలిటీల వారే తీసుకొను పర్పాటు చేయడానికి ప్రభుత్వమునకు అభ్యంతరమేమి అని అడుగుతున్నాను ? Land Revenue లో కొంత భాగము వారికి ఇస్తామని అంటున్నారు కాని వున్నవి రద్దుచేస్తున్నారు. బ్లాక్ సమితులగురించి Select Committee లో చర్చించేటప్పుడు చెప్పాము మద్రాసు రాష్ట్రము ఈ విధముగా ఇచ్చింది. కేరళ రాష్ట్రము ఈ విధముగా land revenue లో భాగము ఇచ్చింది అని చెప్పాము. కాని మన ప్రభుత్వము land revenue లో ఇంత భాగము ఇస్తామని definite గా చెప్పడము లేదు. పంచాయితీలకు 600 section, 4 ప్రకారము పంచాయితీలకు పోరంబోకులమీద కంట్రోలు వుంద న్నారు. 60 section 5 ప్రకారము Planting trees మీద అధికారము వుందని అంటారు. 138 section ప్రకారం registration చేయడానికి అధి కారము వుందని అంటారు. చేపల వేలముమీద, డొంకలమీద అధికారము వుంది అంటారు. 1952 లో నేను మా పంచాయితీబోర్డుకు ప్రెసిడెంటుగా వున్నాను. అప్పుడు కొన్ని బంజరులు sanction చేయమని అడిగాము. ఈ నాటికి అది జరుగలేదు. ఇప్పటికి 6 సంవత్సరములు అయిపోయినది. కొత్త ఎన్నికలు రాబోతున్నాయి. ఇంతవరకు ఏమీ చేయలేదు. చిట్టచివరికి రోడ్డు వేయాలంటే అవన్నీ అడ్డము. చెరువులు repair పంచాయతీలవారు చేయాలట. దానిమీద ఆదాయము తీసుకొనుటకు కలెక్టరు పర్మిషను కావాలట. చేపల మీద వచ్చే డబ్బు పంచాయితీలకు యిస్తారట. అది వేలము వేసే అధికారము వారికి లేదు. ఏ విధమైన అధికారాలు యివ్వదలచారో అర్థము కావడములేదు. ఇక Executive Officers విషయము వుంది. Executive Officersను Secretaryలుగా చేయండి అని అనేక మారులు జిల్లా మహాసభలలో చెప్పాము. కాని ప్రభుత్వము దానిమీద చర్య తీసుకొనడములేదు. Engineering dept. ను ఒకదానిని వేశారు. దానిమీద అజమాయిషి D.P.O. కు ఇచ్చారు. పంచాయితీలవారికి ఈ Engineering dept. తోటే ఏవేవో వుంటాయి ఇంకా దానిమీద D. P. O. కి అధికారము యిస్తే చాల ఇబ్బందిగా వుంటుంది. G. O. 879 dated 2-4-58 ప్రకారము మూడు సంవత్సరములలో పనిచేయించుకొన్నా చేయించుకొనక పోయినా పంచాయితీయొక్క ఆధాయములో 4% ఈ ఇంజనీరింగువారికి యివ్వాలని పెట్టారు. Subject to correction అనుకోండి. చేసినా, చేయక పోయినా 4% యివ్వాలని పెట్టారు. 5%, 10% పంచాయితీలే భరించాలంటే చాల కష్టమైన విషయము. ఆఫీసర్లు వస్తూ వుంటారు. వారి ఖర్చులు భరించ

వలసి వుంటుంది. ఇవన్నీ సరిస్తే ఇక పంచాయితీల ఆదాయము ఎక్కడ ఆదాయము పెంచేది లేదు కాని ఖర్చులుమాత్రము రోజు రోజుకు పెంచుతున్నారు. ఇక Executive Officer ల recruitment విషయము పంచాయితీలలో School Final, Intermediate pass అయినవారు పనిచేస్తూన్నప్పటికి గాని Executive Officer లను direct గా recruit చేసుకొంటున్నారు. వారికి పంచాయితీ ఎన్ని వంకరలు వున్నవో తెలియదు. చాల సంవత్సరాలనుంచి పంచాయితీలలో గుమాస్తాగా పనిచేసి అనుభవము గడించిన వారిని promote చేయడం లేదు. అందుచేత వారికి ఉత్సాహము వుండడం లేదు. Third grade Executive officer గానైనా పాతవారిని తీసుకోవాలని కోరుచున్నాను. తెలంగాణా act లో ఎంతెంతదొడ్డిమీద పన్నుకి అధికారము వుంది ఆంధ్రలో లేదు. ఇల్లు కట్టుకోవాలంటు తెలంగాణా act లో పంచాయితీలకు ఇచ్చే అధికారము వుంది. ఆంధ్రలో లేదు. Court విషయము వచ్చేటప్పటికి ఆంధ్రలో రు. 100 ల వరకువుంది. ఇక్కడ రు. 500 ల వరకు విచారించడానికి అధికారమువుంది ఈ రెండింటిని సమన్వయముచేస్తామని చెప్పడము తప్పితే ఇంత వరకు ఏమీచర్యలు తీసుకొనలేదు. ఈ మధ్య ఒక G. O వచ్చింది. D P O. లు బిల్లుకలెక్టర్లను జిల్లాలోని ఏ ప్రాంతానికైనా transfer చేయవచ్చునని G. O. వచ్చింది. వారికి ఇచ్చుజీతాలు రు. 25+19=44 లు. ఇంత చిన్న ఉద్యోగస్థులను జిల్లా లోని అన్ని ప్రాంతాలకు transfer చేసిన చాల కష్టముగా వుంటుంది. వున్న వూళ్ళో అయితే ఇళ్లు వుంటాయి కూరగాయలు అడిగి తెచ్చుకుంటారు అనేక విధాల సదుపాయముగా వుంటుంది. అటువంటి వారిని ఎక్కడో వేస్తే ఉద్యోగము చేయమనా లేక అతనిని ఉద్యోగము మానివేయమనా అని అడుగుతున్నాను ఇక Local boards లో పనిచేసే ఉద్యోగస్థుల demands వున్నవి. Pay Committee ని ఏర్పాటు చేశాము. Local boards, Municipality లలో పనిచేయు workers కు సంబంధించిన report రెండవ report గా వస్తుందని అంటున్నారు. ఒక report వచ్చింది ఎంత ఆందోళనగావున్నదీ అందరికీ తెలిసినదే. రెండవ report ఫలానా తేదీలోపునయిస్తామని. చెప్పవలసిన అవసరమువుంది. Local boards లో వున్న sweepers యొక్క జీతాలు రు. 34 లకు మించిలేవు. ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. అటువంటి పరిస్థితులలో వారు తమ జీవనమును గడుపుకొనుట ఎటులగా ఆలోచించ వలసివున్నది. N. G. O ల జీతాల విషయము వచ్చినపుడు Kerala లో ఏదో చేశారని మీరు చెపుతారు. వచ్చేరాకా వారికి increments లేవు మేమే బాగా చేశామని చెపుతున్నారు.

కేరళలో ఏమిచేశారో తరువాత ఆలోచించినప్పటికీ ఈవేళ కేరళ ప్రభుత్వం మున్సిపల్ వర్కర్సుకు, లోకల్ బోర్డు ఎంప్లాయీస్‌కు, ఉపాధ్యాయు

లకు రు. 30 లు డేసిక్ సేలరీ, రు. 37 లు కరువుభత్యం మొత్తం రు. 67 లకు తగ్గకుండా Class IV employees తో సహా అందరికీ ఇస్తున్నప్పటికీ; ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రు. 34 లకు మించి Local board employees కు ఇవ్వడం లేదనేమాట వాస్తవమౌనా? కాదా? కేరళప్రభుత్వం ఎక్కడో ఉన్నది; దాని విషయం మనకు వద్దు: వదలివేద్దాము.

ప్రభుత్వం వేసిన హనుమంతరావుకమిటీవారు ప్రభుత్వ ఉద్యోగులకు కాని, సెమీగవర్నమెంటు ఎంప్లాయీస్‌కు కాని నెలకు మొత్తం జీతం రు. 58 లకు తగ్గకుండా ఇవ్వాలని సిఫార్సు చేశారు. ప్రభుత్వం వేసిన కమిటీ చేసిన సిఫార్సులనే ఈనాడు అమలుజరపడం లేదనే విషయం మనకందరికీ తెలిసిందే. విజయవాడలో రోడ్ ఎవిన్యూట్రీస్ కూలీలకు రు. 6 లు adhoc allowance ఇవ్వడానికి మున్సిపాలిటీవారు ఒప్పుకొని ప్రభుత్వానికి వ్రాస్తే, వారు కంటెంజెన్సీ ఉద్యోగస్తులు, ఇవ్వడానికి వీలులేదని ప్రభుత్వం అంటోంది. రాజమండ్రీ, ఏలూరు మొదలైనచోట్ల ఆ కేటగరీక్రిందకు వచ్చేవారికే రు. 6 లు ఇవ్వడానికి అంగీకరించి, విజయవాడ కూలీల విషయంలో అంగీకరించక పోవడం పక్షపాతవైఖరి ప్రదర్శించడమౌనా? కాదా? ఈ విషయమై Labour and Local Self Govt. Minister అయిన శ్రీ సంజీవయ్యగారికి represent చేయడం జరిగింది. కర్నూలులో ఉండే Road avenue trees employees గురించికూడా సంజీవయ్యగారికి represent చేయడం జరిగింది. వీటి విషయం చూస్తామని చెప్పారేకాని; negative orders రావడం తప్ప వేరే ఏమీ జరగడం లేదనేది మనకు స్పష్టంగా కనిపిస్తున్నది. 15-20 సంవత్సరాల సర్వీసు చేసి రిటైరు అయినప్పుడు వీరికి గ్రాట్యుటీకాని, ప్రావిడెంట్ ఫండ్ మొదలైన సదుపాయాలేమీ లేవు. Service లో ఉండగా వారికి dress supply చేయడంకాని; దూరంలో ఉన్నవారికి conveyance సౌకర్యం కాని ఏమీలేవు. కార్మికులందరికీ కూడా ఈవేళ జీతాలు చాలా అధ్వాన్నమైన పరిస్థితులలో ఉన్నాయి. పేకమిటీకి ఆంధ్రప్రదేశ్ లోకల్‌బోర్డ్సు ఎంప్లాయీస్ యూనియన్ తరఫున ఒక మెమోరాండమ్ సమర్పించబడింది. తమ సమస్యలను చర్చించబోయేముందు తమ సలహాలను, తీసుకోవలసిందని చెబితే; సరేనని కాని, ఆలోచిస్తామని కాని చెప్పలేదు. మార్చి 20 తేదీ లోపల Pay Committee report రాకపోతే తాము ఒక రోజు సమ్మె చేయడానికి నిర్ణయించుకొన్నామని చెప్పేవారు అయత్తమౌతుంటే; కనీసం ఆ తేదీన కాదు ఈ, తేదీకి చేస్తామని చెప్పడానికి కూడా ప్రభుత్వం పూనుకోవడం లేదంటే కార్మికుల హక్కుల ఎడల ప్రభుత్వం ఏలాంటి నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నదో మనకందరికీ తెలిసిందే. బెజవాడ సమ్మె area clearance కాక

ఉన్న పరిస్థితులలో, రేపు మార్చి 20 వ తేదీన ప్రభుత్వం దురదృష్టకరం పరిస్థితిని తెచ్చిపెట్టినట్లయితే బెజవాడకు ఎవ్వరూకూడా వెళ్ళలేని పరిస్థితి వస్తుంది. కలరా, స్మాల్‌పాక్సు మొదలైన ఎపిడెమిక్సు వస్తాయంటే అందులో అతిశయోక్తి ఏమీలేదు. కాబట్టి వారిని పిలిపించి, వారితో సంప్రదింపులకు పూనుకోవాలని ముఖ్యమంత్రిగారికి, స్థానిక స్వపరిపాలనా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

నిత్య పరిపాలనలో ప్రభుత్వజోక్యం ఏమీ లేదని పదేపదే చెబుతున్నారు. ఊరికే చెబితే బాగుండదని వెయ్యి సంతకాలతో నాలుగు గ్రామాలనుంచి పిటీషన్లు తమద్వారా మంత్రిగారికి ఇస్తున్నాను. Wards విభజన విషయంలో Revenue Inspector, Inspector General of Local Boards, reports లేకుండానే ప్రభుత్వం నేరుగా G. O. లు pass చేసింది. ఒంగోలుతాలూకా పమిడిపర్రు పంచాయితీ, పోతవరం పంచాయితీ, రేపల్లె తాలూకా గూడవల్లి పంచాయితీలలో అక్కడి ప్రజలనుకాని, పంచాయితీలనుకాని సంప్రదించకుండానే వారికి show cause notice ఇచ్చి మీరు ఒప్పుకుంటే ఒప్పుకోండి లేకపోతే మేము చేసేది చేస్తామనే పరిస్థితులలో ఈవేళ ప్రభుత్వం పూనుకుంటోంది అంటే ప్రభుత్వజోక్యం ఉన్నదనాలా? లేదనాలా ? దీని విషయంలో ప్రభుత్వం ఏమి చెబుతుంది ? ప్రభుత్వం ఏవిధంగా నేరుగా G. Os. pass చేసి క్రిందకు ఒకేసారి ఎలా పంపిస్తోంది ? మా తాలూకాలో శంకరాపురం, గూడవల్లి పంచాయితీలలో తప్పుగా wards allotments (కోర్టులలో ఉండగా) జరిగాయి. మేము వీటిని గురించి నాగేశ్వరరావుగారికి represent చేస్తే వారు stay order ఇచ్చి సవరిస్తామంటే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక మంత్రి ఇచ్చిన stay orders ను మరొక మంత్రిగారు cancel చేసి, తప్పుపడితేపడింది ఆ ప్రకారమే ఎన్నికలు జరిపిస్తామన్నారు. ఇది అంతా అయి మూడు వళ్ళయింది. మళ్ళీ ఎన్నికలు వచ్చాయి. ఈవేళ అయినా వాటిని గురించి మార్పు చేయడానికి ఏమీ పూనుకోవడంలేదు. "బ్రహ్మానందరెడ్డిగారు మేము చెప్పిన మాటలు వింటారు; మా ఇష్టంవచ్చినట్లు చేస్తా"మని అక్కడి కాంగ్రెసు కార్యకర్తలు చెబుతున్నారు. ఇది వాస్తవం అవునా ? కాదా ? గూడవల్లికి తప్పుపడిందా ? లేదా ? శంకరాపురానికి తప్పుపడిందా? లేదా ? పమిడిపాడు, పోతవరం పంచాయితీల విషయంలో ప్రభుత్వం intentionalగా G. O. pass చేసి మార్చడానికి పూనుకొంటోందా ? లేదా ? ఈ విషయాలను గురించి answer ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఊరికే మేము అనాలని, రోజూ ఇదే కార్యక్రమం పెట్టుకొన్నామని కాదు. ఇవి స్పష్టంగా మనకు కనిపిస్తున్నాయి. ఖమ్మం మున్సిపాలిటీ విషయం ఏమిటి ? అక్కడ ఉన్న ఉద్యోగులను

nominate చేసి, వోటు చెయ్యాలని, చేయకపోతే transfer చేస్తామని బెదిరించి, బలవంతంగా ఓట్లు వేయించుకొనే పరిస్థితికి వచ్చారు. సామర్లకోట పంచాయితీ విషయంలో కమ్యూనిస్టులు గెలుస్తారని నెలలతరబడి, సంవత్సరాల తరబడి (రెండేండ్లు) దానిని Special Officer క్రిందే ఉంచారు. మంగళగిరి పంచాయితీ విషయంలో 8-10 సంవత్సరాలు ఎన్నికలు జరపకుండా మీరు (కాంగ్రెస్) గెలుస్తారేమోనని ఆలోచించారు. సామర్లకోట, మంగళగిరిలలో గెలవలేక పోయారు కర్నూలు తాలూకా ఖమ్మం పంచాయితీ ఎన్నికలై ఒక సంవత్సరం అయినా ప్రెసిడెంట్ ఎన్నికకు ఇంతవరకు orders ఎందుకు వెయలేదు? అక్కడ మీరు (కాంగ్రెస్) గెలువలేరు కాబట్టి orders వేయలేదు.

Local Boards యొక్క క్రింది ఉద్యోగులపై ఒత్తిడులు చాలా హెచ్చుగా ఉన్నాయి. Deputy Panchayat Officer శ్రీ నాగభూషణం చేసింది తప్పు అని అంగీకరిస్తూ వారికి ఒక సెన్సారు ఇచ్చామని చెప్పారు దీని అర్థం ఏమంటే ఒక ప్రమోషన్ అన్నమాట. ఈనాడు ఆ Deputy Panchayat Officer, Divisional Officer గా promote అయ్యాడు Sensor యొక్క అర్థమిదేనా? అప్పాపురం పంచాయితీ విషయంలో I G గారివద్ద 36 ఛార్జీలు pending లో ఉన్నాయి. 15-20 సంవత్సరాలుగా ఆయన ఆ జిల్లాలోనే ఉంటున్నాడు. ప్రతివిషయంలోనూ "ఇంటర్ ఫియర్" అవుతున్నాడు. బ్రహ్మానంద రెడ్డిగారి నియోజకవర్గమైన నర్సరావు పేట తాలూకా తూపాడు పంచాయితీలో మూడు సంవత్సరాల క్రితం జరిగిన రు. 5-6 వేల పనులకు check measurements ఇంతవరకూ జరుగలేదు. ఇప్పుడు మంత్రిగారు వెళ్ళి కాని, Wire ఇచ్చి కాని ఈ విషయం తెలుసుకోవచ్చు. వెంకటరాజుగారి ఊరు మంతెనవారి పాలెం పంచాయితీ ప్రెసిడెంటు ఎప్పుడూ ఇక్కడే ఉంటారు. ఆయన పనినంతా Deputy Panchayat Officer గారు వెళ్ళి చేస్తారు. రెండు సంవత్సరాల నుంచి meeting ఏమీ జరుగలేదు. ప్రతినెలా meeting జరగాలని ఉంది. రెండేళ్ళగా meeting జరగనందుకు ఆయనమీద ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేదు? పెదనందిపాడు, నూకలుపాడులను కలపాలని Dy. Panchayat Officer వ్రాశారు. కాని ఒక కాంగ్రెసువాది చెప్పినమీదట ఆ రెంటినీ కలప నవసరంలేదని report వ్రాశారు. మీ కాంగ్రెసు కార్యకర్తలు "మేము మంత్రులతో చెప్పి మా ఇష్టం వచ్చినట్లు చేయిస్తా"మని చెబుతుంటే మేము నమ్మాలా? వద్దా? ఈ విషయాలన్నిటినీ ప్రభుత్వం సహృదయంతో పరిశీలించాలని చెబుతున్నాను. మేము ఏదో వ్యతిరేకదృష్టితో ఈ విషయాలు చెబుతున్నామని భావిస్తే మేము చేయగలిగింది ఏమీ లేదు. ఇది చరిత్ర ఋజువు చేయవలసిన పరిస్థితి. వీటి వాస్తవావాస్తవాలు ఈవేళ కాకపోయినా రేపు అయినా బయట పడతాయని మనవిచేస్తున్నాను.

ఇవి ఏరీత్ర రూపు చేసుకలసినదే! ఈరోజున కాకపోతే రేపైన బయట పడుతుందని తమద్వారా మనవిచేస్తున్నాను గుంటూరు ప్రముస్సిపాలిటీవిషయంలో, water extension pipes విషయంలో. పంచాయతీలు అధికారాలు యిచ్చే విషయంలో సరియైన విధానం అవలంబించాలని కోరుతున్నాను. పంచాయితీ లకు జరుగబోయే ఎన్నికలలో ప్రభుత్వం సరియైన పద్ధతులు అవలంబిస్తుందని కోరుతున్నాను. బ్లాకు సమితులవిషయంలోకూడ అంతే! ఒకవైపునుంచి శ్రీ ఎక్కోబేటే పెద్దలైనవారంత ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతులలో జరి పించాలని ఈపంచాయతీలలో రాజకీయాలను చొప్పించకూడదని అంటున్నారు అది వాస్తవమే! కాని ఈరోజున గ్రామాల పరిస్థితి యేవిధముగా ఉన్నదీ గుండెలమీద చెయ్యి వేసుకొని చెప్పమని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను రాజకీయపోటీలు లేనటువంటిసమస్యే లేదు యీనాడు గ్రామాలలో! ఆఖరుకు జిల్లా పంచాయతీ అధ్యక్షులు మహాసభలోకూడ రాజకీయాలు ప్రవేశపెట్టినారు. లోక్ పార్టీ గ్రూపుకు యివ్వాలా ప్రాతినిధ్యం, లేక సంజీవరెడ్డి గ్రూపుకు యివ్వాలా అనే సమస్య ప్రతిచోట ఉత్పన్నము అవుతోంది. ఇటువంటి సమ స్యలు మనకళ్లకు కట్టినట్టుగా కనపడుతూవుంటే ఎలా కాదనగలము?

ఈ పంచాయతీలను రాజకీయ ప్రయోజనాలకొరకు వినియోగించు కొనుట జరుగుతున్నది. అలాగే రేపు ఏర్పాటుచేయబోయే సమితులలోగాని, జిల్లా పరిషత్తులలోగాని జరగదనేనమ్మకం ఎక్కడఉన్నది? ప్రజాస్వామిక పద్ధ తులలో అందరు పాల్గొనే అవకాశం నువ్వు యివ్వగలిగిననాడే......

మిస్టర్ స్పీకర్ : నీవు అనేమాట యిక్కడ ఉపయోగించకూడదు. అది మాచెర్లలో ఉపయోగించేమాట.

శ్రీ యం. నాగిరెడ్డి : నువ్వు అంటే ప్రభుత్వంఅని అర్థం. తమరిని కాదండి

మిస్టర్ స్పీకర్ : ఎవరిని అయిన 'నువ్వు' అనకూడదు. 'మీరు' అని అనాలి.

శ్రీ యం. నాగిరెడ్డి : అధ్యక్షా! ప్రభుత్వం ప్రజాస్వామిక సాంప్రదాయంలో యీఎన్నికలు జరిపిస్తామనే హామీయివ్వాలి. నామినేషన్సు social workers పేర్లను తీసుకొని వచ్చుటకు ప్రయత్నాలు సాగుతున్నాయి. అటువంటప్పుడు రాజకీయాలకు ప్రాధాన్యం వివక అవేమిలేకుండా సక్రమపద్ధతులతో జరిపించు టకు ప్రయత్నంచేయమని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఈరోజుకు ఈచర్చ ముగిసినది. రేపు మంత్రిగారు సమాధానం యిస్తారు. రేపుఉదయం 8-30 గంటలకు సమావేశంఅవుతాము.

***The House then adjourned till Half Past Eight of the clock on Tuesday, the 10th March 1959.***

*